VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం ** Regd No. H. 203

విశాలాంధ్ర

702215

సంపుటి 15, సంచిక 324] విజయవాడ 27—2—1966 ఆదివారం [8 పేజీలు 15 పై.

కావలెను

స్థిరపడి హోటలుకు లెఖ్ఖలు తెలిసియున్న అనుభవజ్ఞుడైన స్టాఫ్ సూపరువైజరు కావలెను.

వివరములకు

మొకర అప్పారావు,
"విశాలాంధ్ర విలేకరి" విజయనగరం-2

అనుభవజ్ఞులయిన పనివారలతో యింటిని మరపించే రుచి, శుచి గలిగిన మిలిటరీ భోజన హోటల్

హోటల్ నవయుగ

మిలిటరీ భోజన విశ్రాంతి భవనము

బస్ స్టాండు వద్ద ఏలూరురోడ్ విజయవాడ-2

స్పెషల్ క్లాస్ మా ప్రత్యేకత

ప్రొప్రయిటరు పి రామారావు

ప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాల ప్రతిఘటనకు ఐక్యప్రజాఉద్యమం

లక్షమంది హాజరైన ఆంధ్రప్రదేశ్ రైతుమహాసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతుల ఉద్బోధ

రైతునగర్ తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 25

"నేడు దేశంలో ఆహారసమస్య తదితర అనేక సమస్యలు అతి క్లిష్టంగా తయారైనాయనీ, అధికారంలో ఉన్నవారు అనుసరించుతున్న లోప భూయిష్టమైన విధానాలవలననే ఈ సమస్యలు రోజు రోజుకు గడ్డు రూపం దాల్చుతున్నాయనీ, అందుచే విభిన్న రాజకీయ దృక్పథాలకు చెందిన ప్రజలందరూ ఏకమై ఈలోప భూయిష్ట విధానాలను మార్పించాలని" నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ నాల్గవరైతుమహాసభ సందర్భంలో ఎనుమారు లక్షమంది ప్రజలు హాజరైన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఉద్బోధించారు

ప్రజలు అసంతృప్తిచెంది నంతమాత్రాన లాభంలేదనీ వారందరూ ఒకే వేదికమీద ఐక్యమై ఒకే కార్యవిధానంతో ముందుకు సాగినప్పుడే ప్రజాసామాన్యానికి న్యాయం చేకూర్చే పరిపాలన ఏర్పడగలదని ఆయన అన్నారు. ఈ సభకు ఇంతపెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవడం చూస్తే తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషిచేయాలనే భావం వారిలో ఏర్పడుతున్నట్లు స్పష్టమవుతూందనీ ఇదేవిధంగా ఇకముందు కూడా ప్రజా సమీకరణలు జరగాలని అన్నారు.

గత మూడురోజులుగా ఆంధ్రప్రదేశ్ నాల్గవ రైతుమహాసభ ఇక్కడ జరుగుతున్న సందర్భంలో నేటిరాత్రి రైతునగర్‌లో రాష్ట్రరైతు సంఘ నూతన అధ్యక్షులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి ఎం పి అధ్యక్షతన ఈసభ జరిగింది

ఆహ్వాన సంఘం తరపున శ్రీ సంకు అప్పారావుగారు సభికులకు ఆహ్వానితులకు స్వాగతం యిచ్చారు.

సభావేదికపై మహాసభ ప్రారంభకులు శ్రీ మనలి కందస్వామి, సర్వోదయ నాయకులు శ్రీ గడ్డం సన్యాసిరావు రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు, శాసనసభ ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావు సంయుక్త సోషలిస్టుపార్టి రాష్ట్ర కార్యదర్శి శ్రీ తుమ్మలచౌదరి తదితరులు ఆసీనులయ్యారు.

శ్రీ విశ్వనాథం తమప్రసంగంలో దేశంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితుల్లోంచి ఏ విధంగా బయటపడాలా? అన్నది అందరూ ఆలోచించాలనీ, రాజ్యపాలన చేసే వారిలో పక్షపాత వైఖరి ఉండటంవలననే దేశంలో గడ్డు పరిస్థితులు ఏర్పడతాయనీ, నేటి పరిస్థితులే అందుకు తార్కాణమనీ అన్నారు. ప్రజలు అసంతృప్తిచెంది బాధలు పడుతున్నంత మాత్రానలాభంలేదనీ ప్రజలలో ఐక్యత లేనంతవరకు ప్రజలకు యిష్టంలేని రాజ్యపాలన సాగుతూనే ఉంటుందని శ్రీ తెన్నేటి హెచ్చరించారు. ఈ విషయాన్ని అంతాగమనించి, ఒకే వేదికపై ఒకే కార్య ప్రణాళికతో సమస్యా పరిష్కారానికి ముందుకు సాగాలన్నారు. అప్పుడే సమతా భావం కల్గిన రాజ్యపాలన ఏర్పడగలదని అన్నారు. తమ ప్రస్తుత జీవిత పరిస్థితులతో అసంతృప్తిచెందినవారందరూ ఏకమైనప్పుడే ప్రజలకు న్యాయం చేకూర్చలేనివారిపై తిరగబడి పోతుందన్నారు అప్పుడే స్థిరమైన, న్యాయబద్ధమైన రాజ్యం ఏర్పడుకోగలమని అన్నారు.

త్వరలోనే అటువంటి అవకాశం రానున్నదనీ ప్రజలకుఅందుకుఅప్రమత్తులుగా ఉండిస్థితి పుండాలనీ, దీని భావాన్ని ప్రజలు గ్రహించుకోవాలనీ అన్నారు.



ప్రదేశ్ రైతు మహాసభ సందర్భంలో తాడేపల్లిగూడెంలో ఊరేగింపు

ఈరేగింపులో సుబేదార్ రాజు (ముందున్నపాప శ్రీమతి వి. విమలా దేవిగారి కుమార్తె)

సుబేదార్ రాజుకు సన్మానం

ఎడిసారంతంలో అమృతసర్ వీరుడు సుబేదార్ గారిరాజు రామచంద్రరాజుగారిని ప్రదేశ్ నూతన అధ్యక్షులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి ఎం పి ఆధ్వర్యంలో రైతుమహాసభ తరపున ఘనంగా సన్మానం చేశారు

శ్రీ రాజు సన్మానానికి సమాధానం చెబుతూ ఇంతపెద్ద సంఖ్యలో ప్రజలు ఇంతమంది పెద్దలు హాజరైన సభలో తనకు సన్మానం లభించడం ఇదే మొదటిసారియనీ, ఇందుకు తాను ఎంతో వినమ్రతతో కృతజ్ఞతలు తెల్పుకుంటున్నానని అన్నారు

ఈ గౌరవం తన సహచరులందరికీ, తన కోటి సైనికులందరికీ చెందుతుందని అన్నారు

శ్రీ వావిలాల ప్రసంగం

అటు పిమ్మట శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ దేశంలో నేడు ఒకవైపున కరవు, మరొకవైపున లంచగొండితనం, అధికార దుర్వినియోగం, దమననీతి

(మిగతా 2 వ పేజీలో)

కప్పారు ఈసందర్భంలో శ్రీఎల్లారెడ్డి మాట్లాడుతూఅమృతసర్‌లో శతృవిమానాలనుకూల్చడంలో శ్రీ రాజు చూపిన ధైర్యసాహసాలకు యావద్భారత ప్రజలు ఉప్పొంగిపోయారనీ తమ ప్రాణదాతగా అమృత్‌సర్ ప్రజలు ఎంచుకున్నారనీ, ఇటువంటి వీరుణ్ణి కన్నందుకు యావదాంధ్రజాతి గర్విస్తున్నదన్నారు

స్వాతంత్ర్యయోధుడు సావర్కార్ అస్తమయం

రాష్ట్రపతి, రక్షణ మంత్రి ప్రభృతుల జోహార్లు

బొంబాయి, ఫిబ్రవరి 26

భారత స్వాతంత్ర్య యోధుడు వీర సావర్కార్ నేటి మధ్యాహ్నం 11-30 గంటలకు సెంట్రల్ బొంబాయిలోని దాదర్‌లో ఆయన స్వగృహంలో కన్నుమూశారు.

ఆయన వయస్సు 83 సంవత్సరాలు ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

గత రెండేళ్లుగా అస్వస్థతగావున్న ఈ వృద్ధ విప్లవవీరుడు గత 22 రోజుల నుండి మంచినీరు మినహా ఇతర ఆహారమేదీ తీసుకోలేని స్థితికి వచ్చాడు. ఒక వారం క్రితం ఆయన ఎరిస్థితి విషమరూపం దరించింది

శ్రీ సావర్కార్ భౌతికకాయాన్ని యీరోజు సాయంత్రం 4-30 గంటలకు తన నివాసగృహంలో ప్రజలు చూడడాని కై వుంచుతారు

రేపు సాయంత్రం 3-30 గంటలకు సావర్కార్ అంత్యక్రియల నిమిత్తం పూరేగింపు జరుగుతుంది.

శ్రీ సావర్కార్ తనను దహన బొంబాయిలో సోనాపూర్ వద్దవున్న స్మశానవాటికవద్ద అంత్యక్రియలు జరుపవలసిందిగా చనిపోక ముందు కోరారు. అంత్యక్రియలు అక్కడే జరుగుతాయి

(సావర్కార్ జీవిత విశేషాలను రెండవ పేజీలో ఇచ్చాం—సం.)

రాష్ట్రపతి సంతాపం

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ సావర్కార్ అత్యంత ప్రముఖమైన కార్యకర్త. ఆయన జీవితం యువతులకు ఆరాధ్యయోగ్యమైంది అని భారత రాష్ట్రపతి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు

స్వాతంత్ర్యోద్యమ ప్రథమ దశలోని విప్లవవాదులలో శ్రీ సావర్కార్ ఒకరని ఆయన తప్పించుకొనడానికి చేసిన ప్రయత్నాలు అమోఘమైనవని రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ సంతాపం

బ్రిటిష్ పరిపాలకులకు నెదరించి, తన దేశం కోసం అనేక కష్టా లనుభవించిన స్వాతంత్రయోధుడు వీరసావర్కార్ మరణంతో భారత దేశం ఒక స్వాతంత్ర యోధుణ్ణి పోగొట్టుకొన్నదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ చవాన్ సంతాప తీర్మానంలో తెలిపారు.

శ్రీ శే. సావర్కార్ కుమారుడు శ్రీ బలసావర్కార్‌కు రక్షణమంత్రి తనసంతాప తీర్మానం పంపించారు.

తమిళనాడు ఎస్. ఎస్. పి. సంతాపం

తమిళనాడు ఎస్ ఎస్ పి ఇక్కడ తన సమావేశంలో సావర్కార్ మరణానికి సంతాప సూచకంగా రెండునిమిషాలు మౌనం పాటించింది

స్వాతంత్ర్య జ్యోతి

శ్రీ సావర్కార్ మరణంతో స్వాతంత్ర్య దీపచిహ్నం విరజిమ్మె స్వాతంత్ర్య జ్యోతిని మనం పోగొట్టుకున్నామని అఖిలభారత యస్ ఎస్ పి అధ్యక్షులు శ్రీ ఎస్ యం జోషి ఒక సందేశం ఇస్తూ అన్నారు

వీరస్వాతంత్ర యోధుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

వీర సావర్కార్ మరణంతో భారతదేశం ఒక స్వాతంత్రయోధుణ్ణి, విప్లవయోధుణ్ణి పోగొట్టుకున్నదని దళిత వర్గాలసంస్థ అధ్యక్షులు శ్రీ కబోల్కర్ నేడిక్కడన్నారు

శ్రీ శే. సావర్కార్ దేశానికి చేసిన తన త్యాగాలు సర్వవిదితమే అప్పృశ్యత నివారణకు ఆయన చేసిన త్యాగం నేడిక్కడ ప్రస్తావించక తప్పదని ఆయన అన్నారు,

హరిజనులు తమను వూరిగి బహిష్కరించే ఒక వ్యక్తిని పోగొట్టుకొన్నారు ఈ సంఘ సంస్కర్త మరణంతో దేశం చాలా నష్ట

ఇండొనేషియాలో అంతర్యుద్ధ పరిస్థితి

సింగపూర్, ఫిబ్రవరి 26

ఇండొనేషియాలో అంతర్యుద్ధం చెలరేగే సూచనలున్నట్లు ఇక్కడికు చేరుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

అధ్యక్షులు సుకర్నోచే బర్తరఫ్ చేయబడిన రక్షణ మంత్రి జనరల్ నసూతియన్‌ను బలపర్చుతున్న సైన్యాలు జకార్తాకు తరలి వెడుతున్నట్టు ధృవపడని వార్తలవల్ల తెలుస్తున్నది.

మితవాద సైనికాధికారుల ముఠాను బలపర్చుతున్న ముస్లిం మతతత్వ విద్యార్థి కార్యాచరణ సంఘాన్ని సుకర్నో నిన్న రద్దుచేశారు. విద్యార్థి ప్రదర్శనలను ఆయన నిషేధించాడు

ప్రభుత్వ వ్యతిరేక విద్యార్థి ప్రదర్శకులు నుంచి అధ్యక్షులు సుకర్నోను రక్షించడానికి అధ్యక్ష భవనం చుట్టూ సైనిక దళాలు టాంకులతో సహా సమీకృతమైనట్లు జకార్తా నుంచి వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

అధ్యక్షులు సుకర్నో ఉత్తర్వులను విద్యార్థులు ధిక్కరిస్తే, తీవ్రమైన చర్యలను సైతం కొనవలసి వస్తుందని జకార్తా రేడియో హెచ్చరించింది

విద్యార్థి కార్యాచరణ సంఘం చర్యలు మలేషియాను అణచడానికి ఇండొనేషియా సాగిస్తున్న పోరాటాన్ని దెబ్బతీసేవిగావున్నందున ఆ కార్యాచరణ సంఘాన్ని అధ్యక్షులు రద్దు చేసినట్టు జకార్తా రేడియో వివరించింది జకార్తాలో విద్యార్థులకు, సైనికులకు సంఘర్షణలు జరుగుతున్నాయి.

జకర్తాలో కర్ఫ్యూ విధింపు

సింగపూర్, ఫిబ్రవరి 26

జకార్తాలో నేటి రాత్రి 9 గంటల నుండి తెల్లవారేవరకూ కర్ఫ్యూ విధించుతూ ఇండొనేషియా ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసినట్లు జకార్తా రేడియో ప్రకటించింది

ఈ రేడియో ప్రసారాన్ని ఇక్కడ ఉటంకించారు. జకార్తా సైనికకమాండర్ బ్రిగేడియర్ జనరల్ అమీర్ మహమ్మద్ ఈఉత్తరువుపై సంతకం చేశారు.

అధ్యక్షుని ఉత్తరువును ధిక్కరించితే తీవ్ర చర్య తీసుకోబడుతుందని జకార్తా రేడియో హెచ్చరించింది

ఇది ఇలా ఉండగా సుకర్నోను కూలద్రోసినట్లు వలుచోట్లనుండి వచ్చిన వార్తలు ఊహాగానాలే అని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు

"కుట్ర ఉద్దేశం నాకులేదు"

సుకర్నో అంగరక్షకుడు ఉన్‌టాంగ్ ప్రకటన

జకార్తా, ఫిబ్రవరి 25

ప్రెసిడెంటు సుకర్నో అంగరక్షకదళానికి గతంలో కమాండర్‌గావున్న ఉన్‌టాంగ్‌పై ప్రస్తుతం జరుగుతున్న విచారణసందర్భంలో అయన తనపై చేయబడిన ఆరోపణలను నిరాకరించారు.

గత రాత్రి జరిగిన విచారణ సందర్భంలో గత అక్టోబరులో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర ఎన్నడని, సైనిక తిరుగుబాటుకు నాయకత్వం వహించాడని, ఆరుగురు ఆర్మీజనరల్స్ హత్యకు బాధ్యుడని, అక్టోబరు తిరుగుబాటుకు సన్నాహాలు చేయడానికి రహస్య సమావేశాలు జరిపాడని ఉన్‌టాంగ్‌పై నేరాలు ఆరోపించబడ్డాయి ఈ ఆరోపించబడిన నేరాలను ఆయన తిరస్కరించారని పరిశీలకులు తెలియజేశారు

తనపై చేయబడిన ఆరోపణలన్నీ వాస్తవ విరుద్ధమైనవని ఉన్‌టాంగ్ చెప్పారు

బెంగాల్ శాసనసభలోకి స్పీకర్ పై ప్రతిపక్షాల ప్రశ్నలు

ప్రభుత్వ అభినందన తీర్మానాన్ని ఏకపక్షంగా ఆమోదించినందుకు

కలకత్తా ఫిబ్రవరి, 26

వచ్చిన బెంగాల్ రాష్ట్ర శాసనసభలో గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ ప్రభుత్వపార్టీ ప్రతిపాదించిన అభినందన తీర్మానాన్ని స్పీకర్ నిన్న ఆమోదించడంపట్ల స్పీకర్‌కున్న అధికారంపై నేడు రాష్ట్ర శాసనసభలో అనేకమంది ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు

ఈ విషయంపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ 10 మందికి పైగా ప్రతిపక్ష సభ్యులు, వివిధ పక్షాలకు చెందిన నాయకులు ప్రసంగించారు మూడు పార్టీల కోరికలు లేనందున స్పీకర్ శ్రీ కేశవదాను చర్చను వాయిదా వేశారు

ఈరోజు జరగవలసిన బడ్జెట్‌పై చర్చ జరుగలేదు సభ్యులు నిశ్శబ్దంగా కూర్చున్నారు

శాసనసభ వద్దకు త్వరలో రైతు యాత్ర

రైతునగర్, ఫిబ్రవరి 26

ఆంధ్ర రైతాంగ కోర్కెలపై మహజరు సమర్పించడానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభవద్దకు పెద్ద రైతు యాత్రను త్వరలో నడుపనున్నామనీ, అందులో రాయలసీమ కరవు నివారణకు వెంటనేతీసుకోవలసిన చర్యలను గురించి ప్రధానంగా ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తామనీ, కరవు నిరోధక బోర్డును నియమించాలనికూడా కోరనున్నామని నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ రైతు ప్రతినిధుల సమావేశంలో ప్రధానకార్యదర్శి శ్రీ వై వి. కృష్ణారావు వెల్లడించారు.

వియత్నామ్ ప్రజలతో సంఘీభావ ప్రదర్శనలు

జరపవలసిందిగా తన శాఖలకు భారత కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25

ఉత్తర వియత్నామ్‌పై బాంబుల దాడి సాగించుతున్న అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా కార్యాచరణకు భారతదేశం చొరవ తీసుకోవాలని కోరుతూ సభలు ప్రదర్శనలు జరపాలని భారత కమ్యూనిస్టుపార్టీ నేడు తన శాఖలకు విజ్ఞప్తి చేసింది

వియత్నామ్‌లో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షురాలైన భారతదేశం, జెనీవా ఒడంబడికను ఉల్లంఘించిన అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలి అని కమ్యూనిస్టుపార్టీ ఈ ప్రకటనలో డిమాండ్ చేసింది రాష్ట్రపతికి ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు హోచిమిన్‌వ్రాసిన లేఖను అనుకూలమైన జవాబుకు ఆ దేశం ఎదురు చూస్తోందని ఈ ప్రకటన తెలియచేసింది.

గత సంవత్సరం ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబుదాడి చేసినపుడు, భారత దేశం ఆదాడి నాపుచేయవలసిందిగా కోరిందని కమ్యూనిస్టుపార్టి అమెరికా తిరిగి బాంబు దాడి ప్రారంభించినా మౌనం వహించిన భారతదేశం చర్యను కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రకటనలో ఖండించింది అమెరికాను ఖండించుటలో భారత దేశం వైఫల్యం చెందినదని అన్నది

అమెరికా ఒత్తిడికి, బెదరింపులూ వ్యతిరేకంగా, అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా భారతదేశం చొరవతీసుకోవాలని కోరుతూ, వియత్నామ్ ప్రజలతో సంఘీభావాన్ని ప్రదర్శించుతూ సభలు జరపాలని ప్రదర్శనలు చేయాలని పార్టీ శాఖలకు సభ్యులకు, సానుభూతి పరులకు కమ్యూ

భారత-పాక్ సేనల ఉపసంహరణ కార్యక్రమం పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

గత సెప్టెంబరు పోరాటంలో తాము ఆక్రమించిన ప్రాంతాల నుండి తమ సేనలను తమ తమ ప్రాంతాలకు ఉపసంహరించే కార్యక్రమాన్ని భారత్, పాకిస్తాన్‌లు నేడు పూర్తిచేశాయి

తాష్కెంటు ప్రకటన ఫలితంగా ఈ బంగాలం ఉపసంహరణ జరిగింది ఫిబ్రవరి 21 నాటికి ఈ సేనల ఉపసంహరణ కార్యక్రమం పూర్తి కావాలని తాష్కెంట్ ప్రకటనలో భారత పాకిస్తాన్ దేశాలు అంగీకరించాయి ఉభయదేశాల సేనాధిపతులు గతజనవరి 22వ తేదీన సమావేశమై సేనల ఉపసంహరణ పథకాన్ని రూపొందించారు వారు రూపొందించిన పథకం ప్రకారం జనవరి 25 వ తేదీనుండి ఉభయ దేశాలసేనల ఉపసంహరణ కార్యక్రమం ప్రారంభమయింది

భారతరక్షణ మంత్రిత్వశాఖ ఈ సందర్భంలో నేడొక ప్రకటన జేసింది తాష్కెంటు ఒప్పందం మేరకు తన సేనలను భారత దేశం గత సెప్టెంబరులో ఆక్రమించుకున్న ప్రాంతాలనుండి ఉపసంహరించటం నేటితో (ఫిబ్రవరి 25) పూర్తిజేసినట్టు తెలియజేసింది

1965 ఆగస్టు 5 వ తేదీకి ముందువున్న స్థావరాలకు ఈ సేనల ఉపసంహరణ జరిగింది

భారతప్రభుత్వం చేసిన ప్రకటనలో పాకిస్తాన్ సేనల ఉపసంహరణ విషయం గురించి పేర్కొనలేదు అయినా భారత దేశంలో తాము ఆక్రమించిన ప్రాంతాలనుండి పాకిస్తాన్‌కూడా తన సేనలను ఉపసంహరించటం పూర్తిజేసినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెల్సుకున్నది

పాకిస్తాన్ సేనలు కాశ్మీర్ (కాశ్మీర్) పీమేకరన్ (ఎంఎల్) ప్రాంతాలనుండి రాజస్థాన్‌లో ఆక్రమించుకున్న ప్రాంతాలనుండి ఉపసంహరించుకొన్నాయి భారత సేనలు కార్గిల్, అత్వార్, హాజీపీర్‌కనుమ ప్రాంతం సియాల్‌కోట, లాహోర్, గుర్దా (రాజస్థాన్ వద్ద) ప్రాంతాలనుండి వైదొలగాయి

అధ్యక్షులుగా శ్రీ ఎల్లారెడ్డి ఎన్నిక

రైతునగర్(తాడేపల్లిగూడెం), ఫిబ్రవరి 25

తాడేపల్లిగూడెంలో జరుగుతున్న రాష్ట్ర చతుర్థ రైతు మహాసభలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు, శ్రీ బద్దం యల్లారెడ్డి (ఎం పి) ఉపాధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, (యం యల్ ఎ) శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ సంకు అప్పారావు, ప్రధానకార్యదర్శి శ్రీ వై వి, కృష్ణారావు, సహాయ కార్యదర్శులు, శ్రీ కొల్లావెంకయ్య (యం పి.) శ్రీ కె. యల్. నరసింహారావు (ఎం యల్. ఎ తెలంగాణా కార్యవర్గ సభ్యులు) శ్రీ ఆముక్ల లక్ష్మీనరసింహారెడ్డి శ్రీ నంబూరి ప్రసాదరావు, శ్రీ బాబూమొదలి పరాంకుశం, ఎ శివప్రసాద్, శ్రీ కోడుగంటి గోవిందరావు (ఎం ఎల్. ఎ) శ్రీ అల్లూరి వెంకటరామరాజు, శ్రీ అన్నే వెంకటేశ్వరరావు, శ్రీ ఇందుకూరి సుబ్బరాజు, శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు, (ఎం ఎల్. ఎ.) శ్రీ చంద్ర రామలింగయ్య, శ్రీ మాదాల నారాయణస్వామి (యం. ఎ) శ్రీ వంగులూరి కోటేశ్వరరావు, (ఎం. ఎల్ ఎ) శ్రీ బస్వా రెడ్డి శంకరయ్య, శ్రీ ఎస్. కాశిరెడ్డి, శ్రీ రి శీతారామయ్య శ్రీ పి ముత్యాలు, శ్రీ బి సదాశివన్, ఎం.ఎల్ నిశ్రీలక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ నీలంరామచంద్రయ్య శ్రీ వై స్వామిరెడ్డి శ్రీ గొల్లానరసయ్య, శ్రీ కట్టూరి రామచంద్రారెడ్డి శ్రీ వానిరెడ్డి వెంకటఐతి, కోటి రాజారెడ్డి శ్రీ చొక్కారావు, శ్రీ కె వెంకట్రామిరెడ్డి శ్రీ బి నరసారెడ్డి, మెదక్ నుండి ఒకరినికోఆప్టు చేసుకొనడానికి, మొహబూబ్‌నగర్ ఆదిలాబాద్‌నుండి, శాశ్వత ఆహ్వానితులుగా యిద్దరిని తీసుకొనడానికి నిశ్చయించబడింది.

ఘనాలో ప్రభుత్వ అధికారుల కోసం గాలింపు

అక్రా, ఫిబ్రవరి 26

ఘనాలో నుక్రుమా పతనం సందర్భంగా ఉత్సవాలు జరుపుతున్నారు, అక్కడక్కడా తిరుగుబాటు కానవస్తున్నది

నుక్రుమాను బహిరించే, అధ్యక్ష భవన అంగరక్షకులకు సైనిక తిరుగుబాటు దాడులకు నోటీసులు జారీ చేస్తూ ఈ రోజు మధ్యాహ్నం లోపు లొంగిపడడంగాని, లేక పరిణామాను యెదుర్కోవడంగాని చెయ్యాలని తెలియచేశారు.

నుక్రుమా అధ్యక్షభవనాన్ని యీ అంగరక్షకదళాలు ప్రతిపక్షిస్తున్నాయి

తామిచ్చిన కాలంలోపల లొంగకపోతే తగినపద్ధతి తీసుకోగలని జాతీయ విముక్తి సమితి హెచ్చరించింది.

కూలద్రోయబడిన ప్రభుత్వ అధికారుల కోసం గాలింపు జరుగుతున్నది

విశాలాంధ్ర

ప్రభుత్వ హామీలకు విలువవుందా?

ఒక్క భారతదేశంలో తప్పితే ప్రపంచ చరిత్రలో మరే పార్లమెంటరీ ప్రజాస్వామిక దేశంలోనూ మూడేళ్ళ కాలం అత్యవసర పరిస్థితిని అమలు జరపడం కాని, వేలాది మందిని విచారణ లేకుండా జైళ్ళలో నిర్బంధించడం కాని జరిగిందిలేదు.

చైనా మన సరిహద్దులపై దాడి చేసినప్పుడు ప్రకటింపబడినఅత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని దేశరక్షణ నిబంధనలక్రింద తమకు తాము దళాలు పరచుకొన్న ప్రత్యేకాధికారాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు జరుపుతున్న తీరునుబట్టి దేశరక్షణకూ ఈ ప్రత్యేకాధికారాలకూ ఎలాంటి సంబంధంలేదనేది ఏనాడో రుజువైంది.

దేశ రక్షణ నిబంధనలు దుర్వినియోగంచేయబడుతున్నాయనిదేశంలోని అసంఖ్యాక ప్రజాతంత్ర వాదులు, శ్రీసెతల్‌వాడ్ వంటి న్యాయశాస్త్రజ్ఞులు, హైకోర్టులు తుదకు సుప్రీంకోర్టుసైతం భయాందోళనలు వెలిబుచ్చాయి.

శ్రీ సెతల్‌వాడ్ వ్యంగ్యంగా పేర్కొన్న ప్రస్తుత "రాజ్యాంగ నిరంకుశత్వం" ఎంతటి వికృతరూపం ధరించిందంటే నిన్నమొన్నటి వరకు కేంద్ర ప్రభుత్వంలో న్యాయమంత్రిగా వున్న శ్రీ ఎ. కె. సేన్ సైతం అత్యవసర పరిస్థితి రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

పార్టీకో, ఏవర్గానికో పరిమితంకాక, దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఈ ప్రజాభిప్రాయ ప్రభావంవల్లనో ఏమో నిన్న ప్రధాని ఇందిరాగాంధీ, రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త కాల్ అటెన్షన్ తీర్మాన సందర్భంలో వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, అత్యవసర పరిస్థితి కొనసాగింపుకు సంబంధించిన సమస్య నంతటినీ పరిశీలించగలనని ప్రకటించారు.

అంతకు ముందు శ్రీ నందాచేసిన ప్రకటనపై రాజ్యసభలో రేకెత్తిన అనేక అనుమానాల మూలంగా సభ్యులు పదేపదే గుచ్చి అడిగినప్పుడు ప్రధానిచెప్పినతీమాటలు హోంమంత్రి ప్రకటనలోవున్న హామీలను ధృవీకరిస్తున్నవి తప్ప అంతకు మించి వీటికి ప్రాముఖ్యమున్నదని అనుకోవడానికి వీలులేదు.

ఇక శ్రీ నందా ప్రకటనలోని ప్రధానాంశాలనుబట్టి ముఖ్యంగా ఈ ప్రకటనపై వచ్చిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చిన ధోరణినిబట్టి, అత్యవసరపరిస్థితిని రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్టు కనిపించదు.

దేశరక్షణ నిబంధనలు అమలు జరపడంలో, తమ ప్రత్యేకాధికారాలను వినియోగించడంలో ప్రభుత్వం యికముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోదలచినట్లుమాత్రమేఆయనవెల్లడించారు

ఆర్థిక సంబంధమైన నేరాలు అంటే బ్లాక్‌మార్కెట్, దొంగతనాలు వల్లపోయటం మొదలగువాటి విషయంలో యికముందు దేశరక్షణ నిబంధనల కింద ప్రభుత్వం చర్యలు తీసుకోదు. అదే విధంగా పారిశ్రామిక వివాదాలకు సంబంధించిన కార్యకలాపాల విషయంలో కూడ ఈ నిబంధనలను వినియోగించదట.

దేశరక్షణ నిబంధనలపై మొట్టమొదటిసారి పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు, దేశంలో బ్లాక్‌మార్కెట్‌దారులు, దొంగనిల్వదారులు మొదలగు సంఘ వ్యతిరేక శక్తులపై చర్యతీసుకోడానికి ఈ ప్రత్యేక అధికారాలు అవసరమని పాదించిన శ్రీ నందా నేడు అదే నోటితో ఈ విషయంలో ప్రత్యేకాధికారాలు అవసరం లేదంటున్నారంటే, ఆనాడు ఆయన ప్రవంచాన్ని మోసగించడానికే ఆ వాదన తెచ్చాడని స్పష్టమవుతున్నది.

అందువల్ల, తాష్కెంట్ ఒప్పందం దృష్ట్యా డిటెన్షన్లను పునస్సమీక్షిస్తామనీ" "అత్యవసర పరిస్థితిని కొనసాగింపు సమస్య నంతటినీ పరిశీలన చేస్తాము"నీ శ్రీ నందా ఈ రోజు చేస్తున్న ప్రకటనలో ఈ మోసబుద్ధి లేదని ఎలా నమ్మగలం?

జాతీయ భద్రతను రక్షించే పరిమిత ప్రయోజనం కోసమే దేశరక్షణ నిబంధనలను వినియోగించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం తమకు అవసరమని కోచినవారిని దేశ భద్రత పేరుతో జైళ్ళలో అట్టిపెట్టడానికి ఉద్దేశించబడలేదని అనుకోగలమా?

దేశ భద్రత పరిధిలో సైనిక కార్యకలాపాలే కాక, "పౌరరక్షణ" కూడ చేర్చబడింది కాబట్టి, ఎక్కడ ఎవ్వరిపై దేశరక్షణ నిబంధనలు అమలు జరిపినా, ఏ ప్రజాపోరాటాన్ని అణచడానికై ప్రభుత్వం ఈ నిబంధనల దండం ఝుళిపించినా పౌరరక్షణ పేరుతోనే అదంతా సాగించవచ్చుగదా?.

ఇక ప్రత్యేకాధికారాలు, ఉద్యోగులకు దళాలు పరచకుండా కేవలం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలే స్వయంగా అమలు జరుపుతాయనే హామికి కాంగ్రెస్ పరిపాలనలో ఏపాటి విలువ ఇవ్వాలో మనకు తెలుసు.

స్థానిక కాంగ్రెస్ నాయకులు ఒత్తిడిపై కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా కొంతమందిరాజకీయప్రత్యర్థులను డిటెన్షన్‌లోవుంచిన ఉదాహరణలున్నాయి.

కేరళ ఎన్నికలలో పోటి చేయనంకల్పించిన మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థుల అరెస్టుకు ఉత్తర్వులిచ్చింది స్థానికాధికారులుకాదు. శ్రీ నందా స్వయంగాచేసిన పని అది. ఎన్నికలలో ఏదో ఒక విధంగా అధికార పార్టీని గెల్పించడానికి తలపెట్టిన భూతుకమది ఈనిబంధనలను కేంద్ర హోం మంత్రి తన పార్టీస్వార్థంకోసం దుర్వినియోగం చేసిన ఉదంతం వుండగా, ఈ హామీ వల్ల ఒరిగేదేమిటో బోధపడబలేదు.

అందువల్ల శ్రీ నందా చేసిన ప్రకటనగానీ, ప్రధాని హామీ కాని ఎవరినీ సంతృప్తిపరచదుగదా అనేక అనుమానాలకే దారి తీస్తుంది.

ప్రజాస్వామ్యానికి ప్రాణమైన పౌరహక్కులను హరించడానికై ప్రత్యేకాధికారాలు దళాలువరచుకోవడమే తప్పు. అవి ఒకసారి దళాలు పరచుకొన్న తరువాత వాటికి పరిమితులు విధించడం అసాధ్యం.ప్రజలు ఒత్తిడి దృష్ట్యా అలాంటి పరిమితులు విధించినా అవి అమలు జరిగేవికావు. కాబట్టి, అత్యవసర పరిస్థితికే స్వస్తి చెప్పాలనీ, దేశరక్షణ నిబంధనలను సాంతం రద్దుచేయాలనీ, రాజకీయ డిటెన్యూల నందరినీ తక్షణంవిడుదల చేయాలనీ ప్రతి ప్రజాస్వామికవాది ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడగాలి.

ప్రభుత్వ హామీలకు మోసపోయి ఏదోచేయకపోరులెమ్మని అనుకోరాదు.

డిటెన్యూల విడుదల దినోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 25

డిటెన్యూలను విడుదల చేయాలని, అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలనేడిక్కడ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు కాలూకాఫీసువద్ద నిరాహారదీక్ష జరిపారు.

మంగళగిరి డిప్యూటీ తహశీలుదారు కార్యాలయంవద్ద మార్క్సిస్టు కమ్యూనిస్టు కార్యకర్తలు నిరసన వ్రతం సల్పారు.

రాజమండ్రిలో

రాజమండ్రి సబ్‌కలెక్టరు కార్యాలయంవద్ద 18 మంది, కాలూకాఫీసువద్ద 22 మంది మార్క్సిస్టు కార్యకర్తలు నేడు నిరాహారదీక్ష జరిపారు.

తణుకులో

తణుకు కాలూకాఫీసు యెదుట 10 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు కార్యకర్తలు నిరాహారవ్రతం జరిపారు.

బెంగాల్

వచ్చిన బెంగాలులో వివిధ జైళ్ళలో రాజకీయ ఖైదీలుగానున్న 262 మంది డిటెన్యూలు తమను విడుదల చేయాలని లేదా కోర్టులలో న్యాయవిచారణైనా జరపాలని కోరుతూ నేడు నిరాహారదీక్ష జరిపారని అధికారపూర్వకంగా తెలియజేశారు.

వినుకొండలో

వినుకొండ, ఫిబ్రవరి 25

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నకరిగంటి మౌలానాయకత్వాన 30 మంది మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు యీ రోజు వినుకొండతాలూకా ఆఫీసుముందు ఉదయం 10-గంటలనుండి సాయంత్రం 5 గంటవరకు డిటెన్యూల దినోత్సవ సందర్భంగా నిరసనదీక్ష జరిపారు. వినుకొండ తహసిల్దారుకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. నిన్న బహిరంగసభ జరిగింది.

గత సంవత్సరం మైసూరు రాష్ట్రంలోని 18 జిల్లాలలో ఏర్పడిన వర్షాభావంవల్ల ప్రభుత్వానికి సుమారు 369 లక్షల రూపాయల రెవిన్యూ నష్టం వచ్చింది.

వీర సావర్కర్ జీవిత చరిత్ర

శ్రీ శ్రీ. వినాయక్ దామోదర్ సావర్కర్

అకుంఠిత దేశభక్తుడు; కాని ఉగ్ర హిందూ మతాభిమాని. మనదేశ రాజకీయాల్లో అతివాద దృక్పథాన్ని ప్రవేశపెట్టిన తొలియువకరాని కీయన ప్రతినిధి; కాని జాతీయైక్యతకు గొడ్డలి పెట్టుగా పరిణమించిన హిందూమహాసభకు పోషణకర్త. చిరునవ్వుతో ఉరికంఠాలను కౌగలించుకొన్న వందలాది స్వాతంత్ర్య వీరయోధుల కీయన గురువు. కాని భారతదేశాన్ని హిందువుల దేశంగా మాత్రమేవీక్షించిన సంకుచిత జాతీయవాది.

బ్రిటిష్ నిరంకుశోద్యోగుల్ని సంహరించడంద్వారా దేశానికి స్వాతంత్ర్యం సంపాదించాలన్న లక్ష్యంతో దాదాపు మూడు దశాబ్దాలు వ్యాప్తిచెందిన టెర్రరిస్టు ఉద్యమానికి సావర్కార్ ఒక మూల విరాట్టు. ఖుదీరాంబోస్, మదన్‌లాల్‌ధింగ్రా, బరీంద్ర ఘోష్, రాంప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్, సర్దార్ భగత్‌సింగ్, సూర్యాసేన్ మొదలైన వందలాది వీరయువకులు మాతృదేశ స్వాతంత్ర్యం కొరకు ఆత్మార్పణ మొనర్చిన ఉదంతాలతో యీ ఉద్యమం నిండిపోయింది. ఈ ఉద్యమానికి పునాది కొద్దిమంది వీరయోధుల సాహసకృత్యాలు త్యాగదీక్ష. వీరిప్రజల సమిష్టి పోరాటాలపట్ల వీరికి విశ్వాసంలేదు. అయినా: భారత స్వాతంత్ర్య సంగ్రామచరిత్రలో ఈఉద్యమం గొప్ప పాత్ర వహించింది. అతశంక దేశభక్తి, నిరుపమాన ధైర్యం, అకుంఠిత త్యాగదీక్ష అనే మహోన్నత లక్షణాలను విస్తృతంగా మన జాతీయోద్యమంలో ప్రవేశపెట్టినకీర్తి ఈ ఉద్యమానికి దక్కింది.

జీవిత సంగ్రహం

శ్రీ వినాయక్ సావర్కరు 1883 లో మహారాష్ట్రంలోని నాసికవద్ద భాగూర్ అనే గ్రామంలో జన్మించారు. ఈయన అన్న గణేశసావర్కర్: తమ్ముడు నారాయణ సావర్కారు. బాల్యంలో వీరు ముగ్గురూ రామాయణ, మహాభారతాది పురాణాలనూ, రాణాప్రతాప్, శివాజీ, లక్ష్మీబాయి మొదలైన వీరయోధుల చరిత్రను కడు శ్రద్ధగా విని ఉత్తేజం పొందేవారు. 1895 లో హిందూ- ముస్లిం కలహాలు భయంకర రూపం దాల్చినప్పుడు కొందరు మహమ్మదీయులొక హిందూ దేవాలయాన్ని కొల్లగొట్టారట. వెంటనే వినాయక సావర్కర్ పది పన్నెండుగురు బాలురతో ఒక పాడు పడిన మసీదుపై దండెత్తి, గోడల్లో మేకులు మొదలైన వాటిని ఊడలెరికి, విజయోత్సాహంతో వెళ్ళిపోయారట. అప్పటినుంచీ సావర్కర్ సోదరుల్లో దేశాభిమానంతోబాటు ముస్లిం వ్యతిరేకత, హిందూ మతాభిమానం పెనవేసుకు పోయాయి.

12 సంవత్సరాల పిన్న వయస్సులోనే వినాయక సావర్కరు "శేసర్" మొదలైన పత్రికల ద్వారా బ్రిటిష్ పాలకుల పైశాచిక చర్యల్ని గురించీ, యూస్ఫ్ లక్ష్మీబాయి మొదలైన స్వాతంత్ర్య యోధుల వీర కృత్యాల్ని గురించీ తెలుసుకొనేవారు. తోడి బాలుర కా విషయాలన్నీ బోధించేవారు. 1897 లో భయంకరమైన ప్లేగు వ్యాధి వేలాది ప్రజల్ని బలిగొంటున్న రోజులవి. దాన్ని నిర్మూలించేందుకు నియమింపబడ్డ రాండ్, బరెస్టు అనే బ్రిటిష్ ఉద్యోగులు ప్రజలపట్ల యమకింకరులుగా ప్రవర్తించే వారు బారి దురాగతాలను సహింపలేక దామోదర దామోదర్ బాలకృష్ణ దామోదర్ అను యిద్దరు సోదరులు వారిని పట్టపగలు హత్య చేశారు. ప్రభుత్వంవారికి ఉరిశిక్ష విధించిందాకగంగాధర తిలక్ ఈ శిక్షను తీవ్రంగా ఖండిస్తూ "కేసరి" పత్రికలో సంపాదకీయం వ్రాశారు. ఇందుకాయనను ప్రభుత్వం ఒక సంవత్సరం జైల్లో నిర్బంధించింది. దామోదర్ సోదరులు ఎరవాడ జైల్లో ఉరితీయబడ్డారు.

ఈ వార్తలన్నీ పిన్నవయస్కుడైన సావర్కర్‌ని అవేశపూరితుణ్ణి చేశాయి. స్వాతంత్ర్య సాధనకు ఆయన నడుంబిగించాడు. దామోదర్ సోదరుల అడుగుజాడల్లో నడవడానికి నిశ్చయించుకొన్నారు.

రహస్య సంస్థల స్థాపన

1901 లో తన రాజకీయాభిప్రాయాలతో ఏకీభవించే యువకుల్ని కొందరిని చేరదీసి సావర్కర్ "మిత్రమేళ" అనే రహస్య సంఘాన్ని స్థాపించారు. సాయుధ చర్యలద్వారా విదేశీ పాలకుల్ని హడలెత్తించి దేశాన్ని విముక్తి చేయడం వీరి లక్ష్యం.

సావర్కర్ మెట్రిక్యులేషన్ ప్యాసై, కాలేజీలో ప్రవేశించేందుకు పూనా వెళ్ళారు. ఫెర్గూసన్ కళాశాలలో నాలుగు సంవత్సరాలు విద్యనభ్యసించారు. ఆ నాలుగేండ్లూ తోడి విద్యార్థుల్లో విప్లవ ప్రచారం చేసేవారు, రహస్య చర్చలు జరిపేవారు. రెండోవైపు, దేశమంతటా ముమ్మరంగా వ్యాపిస్తున్న వందేమాతరం ఉద్యమంలో ప్రవేశించి, విదేశ వస్త్ర దహనానికిఅంకురార్పణచేసారు.

కాలేజీ అధికారులీయన కార్యకలాపాలను సహింపలేక, హాస్టల్‌నుంచి వెళ్ళగొట్టేరు. 10 జరిమానా, విధించారు. సావర్కర్ కొంతమందిని పారిస్‌కి పంపారు. వారక్కడ నేర్చుకున్న పద్ధతులన్నిటినీ క్రోడీకరించి దేశభక్తుల్లో కరపత్రాలు వ్రాసి వాటిని రహస్యంగా భారతదేశానికి పంపేవారు. వాటి ప్రతులనేకం పోలీసు సోదాల్లో పట్టుబడ్డాయి.

లండన్‌లో బ్రిటిష్ పాలకులు 1857 నాటి తమ "అఖండ విజయాన్ని" స్తుతించుకొంటూ 1907 లో పెద్ద ఉత్సవాలు జరుపుకొంటూండే. భారత విద్యార్థులనేకమంది సావర్కరు నాయ్యత్వాన వాటికి పోటీగా "1857 నాటి స్వాతంత్ర్య యోధులకు జోహార్లు" అనే నినాదాలు గల బ్యానర్లు ధరించి వీధుల్లో కరపత్రాలు పంచిపెట్టారు.

లండన్‌లో సావర్కరు బృందంయొక్క సంఘటన స్థానాలు మారుతూ వుండేవి. సాయుధ చర్యలద్వారా విదేశీ పాలకుల్ని హడలెత్తించి దేశాన్ని విముక్తి చేయడం వీరి లక్ష్యం.

సావర్కర్ మెట్రిక్యులేషన్ ప్యాసై, కాలేజీలో ప్రవేశించేందుకు పూనా వెళ్ళారు. ఫెర్గూసన్ కళాశాలలో నాలుగు సంవత్సరాలు విద్యనభ్యసించారు. ఆ నాలుగేండ్లూ తోడి విద్యార్థుల్లో విప్లవ ప్రచారం చేసేవారు, రహస్య చర్చలు జరిపేవారు. రెండోవైపు, దేశమంతటా ముమ్మరంగా వ్యాపిస్తున్న వందేమాతరం ఉద్యమంలో ప్రవేశించి, విదేశ వస్త్ర దహనానికిఅంకురార్పణచేసారు.

కాలేజీ అధికారులీయన కార్యకలాపాలను సహింపలేక, హాస్టల్‌నుంచి వెళ్ళగొట్టేరు. 10 జరిమానా, విధించారు.

శ్రీ కంభంపాటి సత్యనారాయణ

ఆయిన తన కార్యక్రమాన్ని మానలేదు. 1905లో బి. ఏ. పరీక్ష ప్యాసయ్యారు. కాలేజీనుండి బయటికి రాగానే రహస్య సంఘాల ప్రతినిధులందరినీ సమావేశ పరచి, "అభినవ భారత సమితి" అనే పేరుతో ఒక రాష్ట్ర సంస్థను నెలకొల్పారు. దాని కనేక శాఖలేర్పడ్డాయి. వాటి కార్యక్రమం బాంబులు తయారు చేయడం, రివాల్వర్లు సంపాదించడం, వాటితో శ్వేతజాతీయులైన నిరంకుశోద్యోగుల్ని హత్య చేయడం.

లండన్‌లో విప్లవ కార్యకలాపాలు

ఇది ఇలావుండగా, సావర్కార్ బారిస్టరు చదువుకోసం ఇంగ్లాండు వెళ్ళడానికి నిశ్చయించుకొన్నారు. ఇంగ్లండులో ఆయన అభిప్రాయాలు మారవచ్చునన్న విశ్వాసంతో బ్రిటిష్ ప్రభుత్వం ఆటంకం పెట్టలేదు. 1907లో ఆయన లండన్‌కు బయల్దేరి వెళ్ళారు.

లండన్‌లో తనలాగే ఉన్నత విద్య నభ్యసించడానికి వచ్చిన భారత యువకుల్ని ఆయన చేరదీసి, "ఫ్రీఇండియా సొసైటీ" అనే పేరుతో ఒక సంస్థను స్థాపించారు. దాని ఆధ్వర్యం క్రింద ప్రతి ఆదివారం ప్రపంచ విప్లవోద్యమాలను గురించి, 1857 నాటి భారత స్వాతంత్ర్య సమరాన్ని గురించీ ఉపన్యాసాలిచ్చేవారు. "అభినవ భారత సమితి" అనే రహస్య సంస్థను కూడా లండన్‌లో స్థాపించారు. భారతదేశంలోని యువకులకు బాంబులు తయారుచేసే పద్ధతులను నేర్పడానికి నిశ్చయించుకొని, కార్యకలాపాలు భారతదేశంలో గొప్ప ప్రభావం కలుగజేశాయి. ఆయిదారు రాష్ట్రాలకు టెర్రరిస్టు ఉద్యమం వ్యాపించింది, కందలాది యువకులు అరెస్టు చేయబడ్డారు. కొందరిని ప్రభుత్వం ఉరితీసింది. మరికొందరికి ద్వీపాంతరవాస శిక్ష విధించింది. ఆయన అన్న గణేశ్‌సావర్కర్ హింసాయుత విప్లవాన్ని బోధిస్తూ ఒక కరపత్రం ప్రచురించినందుకు ప్రభుత్వం ఆయనకు యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధించింది. ఆయన తమ్ముడు నారాయణ సావర్కర్ ఒక హత్య కేసులో అరెస్టు చేయబడ్డారు. లండన్‌లోనే పట్టపగలు అభినవ భారత సమితి సభ్యుడైన మదన్‌లాల్ ధింగ్రా కర్జన్‌విల్లీ అనే ఆంగ్లేయుని హత్యచేసినందుకు ఉరితీయబడ్డారు.

"ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం; 1857"

సావర్కర్ లండన్‌లో ఉండగా తరచు ఇండియా ఆఫీసు లైబ్రరీకి వెళ్ళి "సిపాయిల సితూరీ" అని పిలువబడే ప్రథమ భారత స్వాతంత్ర్య సమరాన్ని (1857) గురించి అనేక గ్రంథాలు చదివి, వాటిలోని చారిత్రక ఘట్టాల ఆధారంపైజాతీయవాద దృక్పథంతో ఒక మహాగ్రంథం రచించారు. అదే, చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం: 1857 "బ్రిటిష్ పాలకుల పైశాచిక చర్య లనునిప్పులుచెరిగేభావాలతోతూర్పారబడుతూ స్వాతంత్ర్యయోధులపోరాట పటిమను కొనియాడుతూ రచించిన ఆ గ్రంథం భారతదేశంలోని పెద్దరిస్టు ఉద్యమ కార్యకర్తలకు ఒక గొప్ప ప్రచార సాధనంగా ఉపయోగపడింది. తిట్టులపిడుగులవంటి ఈ గ్రంథాన్ని సావర్కర్ మొదట మహారాష్ట్ర భాషలో వ్రాశారు. కొన్ని అధ్యాయాలను ఆయన ఇంగ్లీషులోకి అనువదించి, "ఫ్రీ ఇండియా సొసైటీ"లో చదివి వినిపించారు. కొన్నివారాల తర్వాత మాతృకలోని రెండు అధ్యాయాలు పోలీసు గూఢచారుల చేతుల్లో పడ్డాయి. అయినా, మొత్తంగ్రంథం భారతదేశానికిపంపబడింది.ఒక్కసైప్ యజమాని దాన్ని ముద్రించడానికి సిద్ధంగాఉండగా పోలీసులు దాడిచేశారు. ఈ విషయం ముందుగా పసిగట్టిన ప్రెస్ యజమాని మరోచోటికి దాన్ని జాగ్రత్తగా తరలించివేశాడు. తర్వాత అది పారిస్‌కి పంపబడింది. లండన్‌లోని మహారాష్ట్రీయ వకీలు దాన్ని ఇంగ్లీషులోకి అనువదించారు. కాని ఏ ప్రెస్సూ దాన్ని ముద్రించడానికి సాహసించలేదు. అందుచేత దాన్ని పారిస్‌కి పంపారు. అక్కడ కూడా దానికిదే గతి పట్టింది. చివరకు హాలెండ్‌లో ముద్రింపబడింది.

కాని, యీ లోగా బ్రిటిష్ ప్రభుత్వం హడలెత్తిపోయి, అదింకా వెలువడకముందే నిషేధించింది. భారత ప్రభుత్వం కూడా అపనే చేసింది. ఇది న్యాయశాస్త్ర రీత్యా అక్రమ చర్య. ఈ దర్యాప్తు బండిస్తూ సావర్కర్ వ్రాసిన లేఖను "లండన్ టైమ్స్" ప్రచురించింది.

హాలెండ్‌లో ముద్రింపబడిన యీ గ్రంథం వందల ప్రతుల్లో భారతదేశానికి చేరింది. తర్వాత ఫ్రెంచి, జర్మన్, రష్యన్, ఈజిప్షియన్ భాషల్లో ప్రచురింపబడింది. అమెరికాలో "గదర్" పత్రిక ("విప్లవం") దీన్ని ధారావాహికంగా ప్రచురించింది.

ఇంగ్లీషులో మొదటి ముద్రణ ప్రతులన్నీ అయిపోయాక రెండవ ముద్రణ వెలువడింది. తర్వాత భగత్‌సింగ్ అనువదులు దానిని రెండు సంపుటాలుగా ప్రచురించారు. ఆ తర్వాత నాల్గవ ముద్రణ వెలువడింది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో సుభాష్ బోసు అనువదులు ఐదవ ముద్రణ, ఆరవ ముద్రణ వెలువరించారు. యుద్ధసమాప్తమై దేశానికి స్వాతంత్ర్యం లభించాక దానిపై నిషేధం రద్దుచేయబడింది. బొంబాయిలో పోనిక్స్ పబ్లిషర్సువారి ఏడవ ముద్రణ మనందరికీ నేడు అందుబాటులోవుంది.

బ్రిటిష్ ప్రభుత్వం సావర్కరు కార్యకలాపాలను తుదముట్టించ దలచుకొంది. 1910 లో పారిస్‌నుంచి లండను చేరుకోగానే ఆయనను అరెస్టు చేసింది. పోలీసులాయన్ను ఓడఎక్కించి భారతదేశానికి తీసుకెళ్తున్నారు. మార్గ మధ్యంలో ఫ్రెంచి రేవు పట్టణమయిన మార్సేల్ విడిచి ఓడ బయల్దేరుతుండే, సావర్కరు కాలకృత్యాల కోసమని రక్షకభటులతో చెప్పి ఒక గదిలో ప్రవేశించారు. అందులో వున్న ఒక పెద్దరంధ్రములోకి దుమికి సముద్రంలో పడ్డారు. ఆక్కణ్ణించి యీదుకొని ఫ్రెంచి తీరం చేరుకున్నారు. ఫ్రెంచి ప్రభుత్వం బ్రిటిషు పోలీసులనుంచి తనను కాపాడుతుందని ఆయన అభిప్రాయం. కాని, ఫ్రెంచి పోలీసులు ఆయననుపట్టుకొని బ్రిటిష్ పోలీసులకు అప్పగించారు. బారాయనను తిరిగి ఓడఎక్కించి ఇండియాకుతీసుకొచ్చారు

బొంబాయి కోర్టు ఆయనకు యావజ్జీవ ద్వీపాంతర వాస శిక్ష విధించింది. అండమాను ద్వీపులకాయన పంపబడ్డారు. అక్కడ 14 సంవత్సరాలు గడిపారు. ఆయన విడుదలకై దేశ వ్యాపితంగా ఆందోళన కొనసాగింది. చివరకు ప్రభుత్వం 1924 లో విడుదలచేసి రత్నగిరిలో గృహ నిర్బంధంలో ఉంచింది. దాంతకాలం తర్వాత రాజకీయ ఖైదీల విడుదలోద్యమంలో ఆయనకూడా విడుదలయ్యారు.

విడుదల అనంతరం సావర్కర్ జాతీయ దృక్పథానికి తిరోదకరించారు. హిందూ మహాసభలో చేరి, దాంతకాలం దానికి అధ్యక్షులుగా ఉన్నారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో కాంగ్రెసు నాయకత్వం జాతీయ ప్రభుత్వ స్థాపనకై బ్రిటిష్ ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకొస్తూన్న రోజుల్లో ఆటు ముస్లిం లీగ్ ఒకవైపూ, యిటు హిందూమహాసభ ఒకవైపూ ప్రజల్లో సంకుచిత మతాభిమానాలను నూరిపోశాయి. బ్రిటిష్ ప్రభుత్వం యీ అవకాశం తీసుకొని యుద్ధం సమాప్తమయ్యే వరకూ జాతీయ ప్రభుత్వాన్ని నిరాకరిస్తూ గెలుపొందిన పక్షపుల యజమానులకు బహుమతులు యిచ్చారు.

సభానంతరం మద్రాసు శ్రీ రవి అప్పుకియేటర్స్‌వాడు తమ ప్రఖ్యాత"రక్తకన్నీరు" నాటకాన్ని ప్రదర్శించారు.

సభకు అసంఖ్యాంగా ప్రజలు రావడంతో కొంత తొక్కిసలాట జరిగింది. ప్రజలను అదుపుచేయడం వలంటీర్ల శక్తికిమించిన పని అయింది. ఆహ్వాన సంఘం తరపున శ్రీ వంకా సత్యనారాయణగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

లక్ష మందితో బహిరంగసభ

(1 వ పేజీ తరువువా)

చెలరేగుతున్నవనీ, ఇదంతాచూసి ప్రజలు నిరాశచెందుతున్నారనీ అన్నారు. ఆహార అధికోత్పత్తి చేసినవారు ఆహారం అందక బాధపడుతున్నారనీ, చదువుకున్న యువకుడు ఉద్యోగం లేక నిరుద్యోగంతో బాధపడుతున్నాడనీ అధికధరలు, బ్లాక్‌మార్కెట్‌లతో ప్రజల జీవితం దుర్భరంగా తయారైందనీ అన్నారు.

మూడు ప్రణాళికలలో20 వేలకోట్లువెచ్చించి నేడు మన ప్రభుత్వం ఆహార ధాన్యాల కోసం అమెరికాను భిక్షం దేహి అనిఅడుగుతున్నదశలో ఉందన్నారు.ఒకవైపువియత్నాం ప్రజలను మారణహోమం చేస్తూమరోవైపు ఈ మారణ హోమానికికోడ్పడితే తమ నిల్వ ఆహార ధాన్యాలను భారతదేశానికివిచ్చుపెడతా మంటున్నారు. ఇది అవమానకరమని అన్నారు.

రైతును కొనుగోలుదారును నష్టపరచి మధ్య దళారులను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తున్నదని అన్నారు.

ఆహారోత్పత్తి చేస్తున్న రైతుకు ప్రభుత్వం ఎరువులు ఇవ్వడంలేదనీ ఎకరానికి కిలోగ్రాము యూరియా ఫాస్పేటు యిస్తున్నట్లు ఈ బిల్లులో వారు చెప్పారనీ, కాని మరోవైపు బ్లాక్‌మార్కెటు సాగిపోతూనే ఉన్నదని అన్నారు. ఆహార కార్పొరేషన్ అటు రైతుకు, ఇటు కొనుగోలుదారుకుకూడా న్యాయం చేయడం లేదన్నారు.

ప్రభుత్వం ఈబ్లాక్‌మార్కెటును ఎందుకు అరికట్టదని ప్రశ్నించారు. ఆంధ్రదేశానికి ధాన్యాగారమైన గోదావరి డెల్టాకు రవళేశ్వరం అనకట్ట జీవనాధారమని. ఇది టీబులుకారి ప్రమాదావస్థలో నైఉంటే ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ శ్రద్ధ చూపడంలేదనీ అన్నారు. ఇట్టి లోపభూయిష్టమైన విధానాల ప్రతిఘటనకు ఈ అన్ని సమస్యల పరిష్కారానికి ఐక్యరైతుఉద్యమం నిర్మించాలన్నారు. రాష్ట్ర మహాసభ నిర్ణయాలను తెలియజేశారు.

అఖిలభారత రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మనలి కందస్వామి మాట్లాడుతూ, జాతీయోద్యమప్రముఖులు, దేశభక్తులు శ్రీతెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మొదలైనవారు ఈనాడు ఈ వేదికమీదకు వచ్చి ప్రజలు పడుతున్న అవస్థలగురించి చెప్పవలసి వచ్చిందంటే, ఈ ప్రభుత్వ విధానాలు ఎంత అసంతృప్తి కరంగా ఉన్నాయో స్పష్టమవుతుందన్నారు. ఈ మహాసభలో పిన్న రాజకీయాభిప్రాయాలు గల్గిన నాయకులు పాల్గొనడంవలన, ఈ ఉద్యమానికి జాతీయ స్వభావం ఏర్పడుతున్న దన్నారు. అన్ని తరగతుల రైతాంగం నేడు ఐక్యంగా పోరాడటానికి సంసిద్ధంగాఉన్నదనిచెప్పడానికి ఈ వేదిక నిదర్శనమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒకసూరన రైతుఉద్యమం ఆవిర్భవించుతూందనీ, భారత రైతు ఉద్యమం ఈ అవకాశాన్ని అనుసరించదగునని అన్నారు.

రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి, సర్వోదయ నాయకులు శ్రీ గెడ్డం సన్యాసిరావుగార్లుకూడా తమ ప్రసంగాలలో నేడు రైతాంగాన్ని, ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి శ్రీపై.ఎ.సత్యనారాయణగారు మహాసభకు ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి 800 మంది ప్రతినిధులు వచ్చారనీ, ఇంత హెచ్చు ప్రాతినిధ్యంతో, ఇంతమంది ప్రముఖులతో జరిగిన ఈ మహాసభ రాష్ట్ర రైతు ఉద్యమ చరిత్రలో మహోజ్వల ఘట్టంగా ఉండగలదన్నారు. మహాసభను ఇంత జయప్రదంగా జరపడానికి శక్తివంచన లేకుండా కృషి చేసిన ఆహ్వాన సంఘం వారికి, మహాసభకు తోడ్పడినవారికి పక్షప్రదర్శనలో పాల్గొన్న రైతాంగానికి ఈ మహాసభ సందర్భంలో తమ ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ప్రభుత్వ వ్యవసాయ కాలేజీవారికి ఇతరులకు కృతజ్ఞత తెలియజేశారు.

సభా ప్రారంభములో శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు పక్ష ప్రదర్శనలోను, పోటీలలోను గెలుపొందిన పక్షపుల యజమానులకు బహుమతులు యిచ్చారు.

సభానంతరం మద్

ప్రజా సేవా కార్యక్రమాల ద్వారా కమ్యూనిస్టుపార్టీవైపు ప్రయాణం

గాంధీజీ పిలుపున కాలేజివదలిన శ్రీకార్యానందశర్మ రాజకీయ జీవిత పురోగతి

శ్రీ కార్యానందశర్మ సుప్రసిద్ధ బీహార్ కిసాన్ నాయకుడు. వీరు ఇటీవలనే మాస్కోలో చికిత్స కోసం వెళ్ళి అక్కడనే మరణించారు. వారి రాజకీయ జీవితపు ప్రారంభ దినాలు - రెండు దశాబ్దాల కాలం ఈ జ్ఞాపకాలూ, అనుభవాలులో మనం చూడగలం.

సం.]

గాంధీజీ పిలుపునందుకుని 1920 లో నేను రాజకీయాంలోకి దిగేను. నేను పుట్టింది బీద రైతు కుటుంబంలో. జాతీయ కాంగ్రెసు నాయకత్వాన నేను బ్రిటిష్ పరిపాలనకూ, భారతీయ జమీందారుల పీడనకూ వ్యతిరేకంగా పోరాడేను. బీహార్ రైతాంగంలో అసమాన నాయకుడుగా పేరు ప్రఖ్యాతులు గడించిన స్వామిసహజానంద సరస్వతి శిష్యుడి నయాను.

1920 సహాయ నిరాకరణం

మౌలానా షౌకత్ అలీ లోకలిని మహాత్మా గాంధీ మాంఫీర్ వచ్చారు. స్కూళ్ళు, కాలేజీలు, కోర్టులు బహిష్కరించవలసిందని ఆయన సందేశం, ఆరోజుల్లో నేను స్థానిక కాలేజీలో చదువుతున్నాను. వయస్సులోనూ చిన్నవాడిని. పరుచుదనపు ఆవేశాలు. చదువు మానేశాను. దేశసేవకి చూసుకున్నాను. నేను ప్రధానంగా లఖిసరాయ్ ప్రాంతంలో పని చేస్తూండేవాడిని. కీర్తిశేషులు శ్రీ శ్రీకృష్ణ సిన్హా షాజబైరీలుకూడాఅక్కడేపనిచేస్తుండేవారు. నాకంటె వారిద్దరూ కూడా పెద్దవాళ్ళు. పల్లీయల్ని నిర్మాణపరచడం, బట్టలుకట్టి విరాళాలు పోగుచేయడం, వలంటీర్లను సమకూర్చడమూ మావని. స్వరాజ్యం వస్తే గ్రామీణులకు ఏం ప్రయోజనమో. బ్రిటిష్ వాళ్ళు పోతే భారతదేశం ఏలావుంటుందో పల్లీయులకు చెప్పేవారం. రెండోవేపున లఖిసరాయ్‌లోనేనే జాతీయ పాఠశాలను ప్రారంభించాను, అందులో నేనే వుపాధ్యాయుడినీ. నేనే మేనేజరునీ. తర్వాత చిత్తరంజన్ ఆశ్రమం అంటూ పెట్టేను. దానికి గాంధీజీచే ప్రారంభోత్సవం జరిపారు.

ఆ ప్రాంతంలో రాజకీయ కార్యక్రమాలకు ఆ ఆశ్రమం కేంద్రం అయింది.

1921 లో నేను కాంగ్రెసు సేవాదళానికి జిల్లాకమాండరునయాను. జిల్లాలో వేలమంది వలంటీర్లను చేర్చుకొన్నాం, శిక్షణనిచ్చాం. ఆ సేవాదళాన్ని క్రిమినల్‌లా అమెండ్ మెంట్ ఆక్టు క్రింద చట్ట విరుద్ధంగా ప్రభుత్వం ప్రకటించింది. నన్ను 1921 నవంబరు 1 వ తేదీన అర్ధరాత్రివేళ అరెస్టుచేశారు. ఒక ఏడాది శిక్ష వేశారు, మొదట భాగల్పూర్ సెంట్రల్ జైలుకి పంపించారు. తర్వాత హజారీబాగ్ సెంట్రల్ జైలుకి పంపించారు. శ్రీయుతులు నందకుమార్ సింగ్‌నూ, కీ॥ శే॥ ఎస్. కె. సిన్హానూ ఇంటగా బేడీలు వేసి హజారీబాగ్ సెంట్రల్ జైలుకుపంపించేశారు. 1931 లో గాంధీ-ఇర్విన్ ఒడంబడికకు కొద్ది రోజులుముందు నన్ను విడుదలచేశారు.

జైలునుంచి బయటకు రాగానే మరల చనాన్ పరగణాకే వెళ్ళేను. మరల రైతులలో ఏనిచేయ ప్రారంభించాను. 1932 జనవరిలో, ఆయన ఇంగ్లండునుంచి వచ్చీరాగానే గాంధీజీని అరెస్టు చేశారు. అరుగురు సత్యాగ్రహుల దళంతో నేను మాంఫీర్ వెళ్ళేను, మావెనుక వేలాది ప్రజలు వస్తున్నారు. వారిని పోలీసులు లాఠీ ధార్జిచేశారు. వందలమంది గాయపడ్డారు. మేమంతా రోడ్డుమీద బైరాయించి కదల లేకుండా బఖాస్తు భూముల్ని (జమీందారు స్వంతసేరీ) దున్ని పెట్టవలసిందే.

ఓరోజంతా పనిచేస్తే నాలుగు చటాకులు గుగ్గిళ్ళు పెట్టేవారు. ఇంట్లోవున్న ఆవులూ, గేదెలూ లెక్కన తలకు ఆర్డరేసి నెయ్యి ఏడాదికి పొయ్యాలి. పలామీ, రసిదానా, పర్కానా, మాంగన్, మన్సేరీ, వివాహదానీ మొదలయిన చట్టంలోలేని వన్నులు ఇచ్చుకోవలసి వుండేది. వన్నులువసూలు క్రమంలో కొట్టడం,జర్మానాలు, అన్తిస్వాధీనాలులాంటివి మామూలు. రైతులకు కోర్టులకు పోగల స్తోమతులేదు. ప్రతిదానికీ జైలుకు పంపుతామంటూ జమీందారులు భయపెడుతుండేవారు.

రైతుల్ని అరెస్టుచేయడానికీ, బకాయిలు వసూలు చేయడానికీ ముగ్గురు సాయుధ సవారుల్ని జట్టుగా పంపేవారు. వారిని తిలాంగా అనేవారు తిలాంగా పేరుపెట్టేనే హడలు. వాళ్ళు వూళ్లోకి వచ్చేరంటే రైతులే తోజన నడుపాయాలుచేయాలి. మకాము చూపించాలి. బకాయిలు చెల్లించి అడనంగా మరో మూడు రూపాయలు కూడా ఇవ్వాలి, ఇవ్వకుంటే చెంబూ. తప్పేలా వేలం వేసేవారు. పలితంగా రైతులు కటిక దారిద్ర్యం, నిత్యోపవాసాలతో వుండేవారు.

చంపారణ్ సత్యాగ్రహానంతరం రైతులు గాంధీజీని దేవుడల్లే చూసేవారు.

1923 ప్రాంతాలలోపరిస్థితులు మారేయి, వైరాఎస్టేటు తహశీల్దారు ఒకదిక్కులేనిఆడు దానిని గుడ్డలూడదీయించి కొట్టించారు, కారణం ఏమీలేదు. ఆవిడ తెచ్చిన వంట చెరకు కట్ట చిన్నదిగా వున్నదట. ఆ వార్త చేరగానే జనం వందల సంఖ్యలో తహశీల్దారు ఆఫీసుకు వచ్చివడ్డారు. తుపాకీ చూపినా లెక్కచేయకుండా ఆఫీసులో చొరబడ్డారు. తహశీల్దారును దంపేశారు. బంట్రోతుల్ని చితకొట్టేశారు. దానికి ప్రతిక్రియగా నిర్బంధ చర్యలు ప్రారంభమైనాయి. పోలీసులు గ్రామాలలో చొరబడ్డారు. ఇళ్ళు దోచుకొన్నారు. తగులబెట్టేరు. స్త్రీలను చెరబట్టారు. కనిపించిన వారినల్లా కొట్టారు. ఇరవయిరెండు మంది ప్రముఖ రైతుల్ని కేసుల్లోఇరికించేశారు. వారికి ద్వీపాంతరవాస శిక్ష విధించేశారు, రైతాంగం యెడ సానుభూతితో నేను వారి తరపున పనిచేశాను.

కొండలప్రాంత భాగాన్ని చనాన్ పరగణా అనేవారు. పై ఘటన అనంతరం ఆ ప్రాంతంలో రైతు వుద్యమం మంచి వుధృతంగా సాగింది. పీడనకూ, పెట్టికీ వ్యతిరేకంగా రైతులూ, వ్యవసాయ కూలీలూ పోరాటాలు ప్రారంభించేరు. ప్రపంచవ్యాప్తంగావచ్చినఆర్థికమాంద్యంతో రైతాంగం దెబ్బతింది. ధాన్యపు ధరలు పడిపోతున్నాయి. హెచ్చు మత్తా లివ్వడం ముఖ్యంగా బకాయిలివ్వడం మరీమరీ కష్టమయిపోయింది. వారి భూములు, ఇళ్ళు, వాకిళ్ళు వేలాలు పడిపోతున్నాయి. రమారమి పదిహేను వేల ఎకరాలు వారి చేతులనుంచి జారిపోయింది. గంద్రగోళపడిపోతున్నారు.

సభలు జరుగుతున్నాయి. నేనుపోయి బైరా ఎస్టేటు, గిధౌర్ ఎస్టేట్ల మేనేజర్లను కలుసుకొన్నాను. కొంచెం దయచూపమనీ, ఇబ్బందులు తీర్చమనీ కోరాను. ఇక ఈ మేనేజ్‌మెంట్లు నామీద రాజేంద్రబాబుకి పిర్యాదు చేశారు. రైతులలో అసంతృప్తి, పరస్పర ద్వేషాలు రేకెలుపుతున్నాయన్నారు. రైతుల పరిస్థితులు విచారించి నివేదికనిమ్మని రాష్ట్ర కాంగ్రెసు శ్రీ బి. బి. వర్మను (నేడీయన పార్లమెంటు సభ్యులు) నియమించింది. ఈ లోపున దేశంలోకి సైమన్ కమిషను రావడమూ, ఆ కమిషను బహిష్కరణకై ప్రతిపాదించుకొన్నాను. నా కెవ్వరూ పోటీ రాలేదు.

రైతు వుద్యమం పూపు అందుకుంటూంది. 1930 లో జమీందారులు టెనెన్సీ చట్టానికి సవరణ బిల్లు తెచ్చేరు. రైతుల ప్రతిఘటన బహు తీవ్రంగా వుండడంచేత అది ఆమోదం పొందలేదు బిల్లులో కొన్ని మార్పులు చేయడానికి జమీందారులు అంగీకరించిన మీదట రాజేంద్రబాబు రాజీ పడ్డారు ఆయన రైతు సంఘాన్ని సంప్రదించను కూడాలేదు. దానితో రైతాంగానికి కాంగ్రెసు యెడ ఎత్నాసం సన్నగిలడం ప్రారంభమయింది.

చనాన్ రైతాంగం ఆందోళనను ప్రారంభించింది. గిధౌర్ ఎస్టేట్ తెల్ల మేనేజరు రైతుల్ని వేధించుకు తింటున్నాడు. అత్తుల పేలాలు, కొట్టవాలు, రైతుల ముఖాలకు మసి పూసి అవమానించడమూ దినసరి హింసలుగా తయారయాయి. ఆ మేనేజరు తమ్ముడు బీహార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, వెట్టి చేయనందుకు అతడో రోజున ధన్‌బాగ్రామానికి చెందిన మాసో తాంతీనీ, మరో పాతిక మందినీ ఎట్టుకుపోదేడు. గిధౌర్ రాజా వేటకి వెడతాడట. వెళ్ళే దారిలో రోడ్డు పోయాలటడీ. రైతులకు పుచ్చిపోయిన అటుకులు తినడానికిచ్చేరు. వారు తీసుకో నిరాకరించారు, దానిమీద పట్టుకుకొట్టేడు.

నేనా దగ్గరలోనే ఓ వూళ్ళోవున్నాను. వెంటనే రైతుల్ని కలుసుకొన్నా. వారిస్టేట్ మెంట్లు రాసుకున్నా,వాని ప్రతుల్ని కలక్టరుకు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, గిధౌర్ ఎస్టేటు వారికి పంపేను. కలక్టరూ, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలూ గిధౌర్ ఎస్టేటునుంచి సంజాయిషీ కోరారు. రాజా మేనేజరును పిలిపించేశారు. మరునాడే ధన్‌బాలో పదివేలమంది రైతులతో పెద్ద సభ జరిగింది. మనాపూర్‌లో మహాసభ జరిగింది. అక్కడ శ్రీ ఎస్. కె. సిన్హాపిడుగులు కురిశారు. ఎస్టేట్ ఆఫీసర్లనూ,కచేరీలనూ బహిష్కరించడానికి తీర్మానంచేశారు,వేలాలలోకొట్టేసినభూముల్ని

శ్రీ కార్యానందశర్మ

శ్రీ రెడ్డిదోయిన

దానికి, నిరాకరించాం. మమ్మల్ని అరెస్టు చేశారు. అనేక సెక్షన్ల క్రింద కేసుపెట్టేరు. 42 నెలలు శిక్షవేసి, పాట్నాజైలుకి పంపించేరు. పోలీసులమీదరాళ్లు రువ్వేరనే దిమామీదపెట్టిన కేసులలో ఒకటి. కాంప్ జైలులో(కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి) శ్రీ విభూతి మిశ్రా నేనూ ఒకే వార్డులో వుండేవారం.

కిసాన్ సభ

1929 లో సోనేపూర్‌లో మొట్టమొదటి బీహార్ రాష్ట్ర కిసాన్‌సభ జరిగింది, రాష్ట్ర కాంగ్రెసు ప్రముఖ నాయకులు - శ్రీరాజేంద్రబాబుతోసహా యావన్మందీ ఆ మహాసభలో పాల్గొన్నారు శ్రీ ఎస్. కె. సిన్హాను అధ్యక్షులుగా, స్వామి సహజానంద సరస్వతిని కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. ప్రతి జిల్లాలోనూ రైతుసంఘ శాఖలు ప్రారంభించబడినాయి. 1931 లో ఘోషియక్‌వద్ద మాంఫీర్‌జిల్లా కిసాన్ మహాసభ జరిగింది, ఆహ్వాన సంఘానికి నేను అధ్యక్షుడిని,

శ్రీ రఫియుద్దీన్‌రిజ్వీ అధ్యక్షతన జామాముయ్‌లో రెండో మహాసభ జరిగింది, వానికి స్వామీజీ, ఎస్, కె. సిన్హాలు కూడా హాజరయ్యారు, ఆ సభలో నాచేతిలో కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యక్రమం ప్రతిని శ్రీ ఎస్, కె సిన్హా చూశారు ఆయన సభలో ఆ విషయం ప్రకటించారు. "జమీందారుల్లారా! ఈ పాటికి మీపీడన నిలవండి. దోపిడీ నాపండి. చూశారా, నామిత్రుడు కార్యానంద బోషల్సు అయిపోయాడు". అనాటికి నేనింకా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సభ్యుడినికాను. ఆ సభలోనే నా సభ్యత్వం ప్రకటించాను.

"శ్రీబాబు (శ్రీకృష్ణ సిన్హా) చెప్పినట్లు నేనో సోషలిస్టును మాత్రమే ఈ వేళనుంచే నేను కాంగ్రెసు సోషలిస్టుపార్టీలో చేరుతున్నాను."

జిల్లాకిసాన్ సభకు నన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. దానికి నన్ను నేనే ప్రతిపాదించుకొన్నాను. నా కెవ్వరూ పోటీ రాలేదు.

రైతు వుద్యమం పూపు అందుకుంటూంది. 1930 లో జమీందారులు టెనెన్సీ చట్టానికి సవరణ బిల్లు తెచ్చేరు. రైతుల ప్రతిఘటన బహు తీవ్రంగా వుండడంచేత అది ఆమోదం పొందలేదు బిల్లులో కొన్ని మార్పులు చేయడానికి జమీందారులు అంగీకరించిన మీదట రాజేంద్రబాబు రాజీ పడ్డారు ఆయన రైతు సంఘాన్ని సంప్రదించను కూడాలేదు. దానితో రైతాంగానికి కాంగ్రెసు యెడ ఎత్నాసం సన్నగిలడం ప్రారంభమయింది.

చనాన్ రైతాంగం ఆందోళనను ప్రారంభించింది. గిధౌర్ ఎస్టేట్ తెల్ల మేనేజరు రైతుల్ని వేధించుకు తింటున్నాడు. అత్తుల పేలాలు, కొట్టవాలు, రైతుల ముఖాలకు మసి పూసి అవమానించడమూ దినసరి హింసలుగా తయారయాయి. ఆ మేనేజరు తమ్ముడు బీహార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, వెట్టి చేయనందుకు అతడో రోజున ధన్‌బాగ్రామానికి చెందిన మాసో తాంతీనీ, మరో పాతిక మందినీ ఎట్టుకుపోదేడు. గిధౌర్ రాజా వేటకి వెడతాడట. వెళ్ళే దారిలో రోడ్డు పోయాలటడీ. రైతులకు పుచ్చిపోయిన అటుకులు తినడానికిచ్చేరు. వారు తీసుకో నిరాకరించారు, దానిమీద పట్టుకుకొట్టేడు.

నేనా దగ్గరలోనే ఓ వూళ్ళోవున్నాను. వెంటనే రైతుల్ని కలుసుకొన్నా. వారిస్టేట్ మెంట్లు రాసుకున్నా,వాని ప్రతుల్ని కలక్టరుకు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, గిధౌర్ ఎస్టేటు వారికి పంపేను. కలక్టరూ, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలూ గిధౌర్ ఎస్టేటునుంచి సంజాయిషీ కోరారు. రాజా మేనేజరును పిలిపించేశారు. మరునాడే ధన్‌బాలో పదివేలమంది రైతులతో పెద్ద సభ జరిగింది. మనాపూర్‌లో మహాసభ జరిగింది. అక్కడ శ్రీ ఎస్. కె. సిన్హాపిడుగులు కురిశారు. ఎస్టేట్ ఆఫీసర్లనూ,కచేరీలనూ బహిష్కరించడానికి తీర్మానంచేశారు,వేలాలలోకొట్టేసినభూముల్ని రైతాంగం తిరిగి ఆక్రమించారు, వెట్టి చేయడానికి నిరాకరించారు.

బఖాస్త్ పోరాటం

పదిహేనుమాసాలు పోరాటం జరిగాక రైతు ప్రతినిధులూ రాజాకూ ఒప్పందం కుదిరింది, చట్టంలోలేని వన్నులన్నీ రద్దయిపోయాయి వేలాలలో కొట్టేసిన భూములన్నీ తిరిగి రైతుల చేతుల్లోకి ఇచ్చివేయబడినాయి.

చనాన్ పోరాటం అనంతరం నేను బర్హియాతల్ బఖాస్త్ పోరాటంలో పురికాను. ఆరోజులలో బర్హియా లఖీసరాయ్ పోలీసుస్టేషను క్రింద వుండేది. బఖియా, మోకేమా, షైక్పురా లాటి ఒక దానికొకటి కలిసివుండేవి ఇక్కడ వర్షాకాలంలో మూడు లక్షల ఎకరాలు నీటిముంపుకు గురిఅవుతుంది. ప్రధానమయిన పంట రాబి. ఈ ప్రదేశంలో ధానుక్, దాధీ మొదలయిన క్రింది వర్ణాల ప్రజలే వుంటున్నారు.

ఈ ప్రాంతంలో మొత్తం నలభయి గ్రామాలున్నాయి. బర్హియా, మోకేమా, తదితర గ్రామాల భూమిహార్ జమీందార్లు పేద రైతుల భూముల నాక్రమించారు. ఆ భూమి తమ దనడానికి రైతులవద్ద పత్రాధారాలున్నాయి. అయినా వారి భూములు పోయాయి. బర్హియాతల్ ప్రాంతంలో 12 గ్రామాలు, 80 వేల ఎకరాల భూమి వుంది. మొదట వుద్యమం బర్హియాతల్ గ్రామాలు పన్నెండింటిలో ప్రారంభమయింది, క్రమంగా గయా, పాట్నా జిల్లాలకూ, మాంఫీర్ జిల్లాలోని ఇతర ప్రాంతాలకూ వ్యాపించింది,

చనాన్‌వుద్యమం విజయం పొందడంవలన బర్హియాతల్ ప్రాంత ప్రజలకు ధైర్యం చిక్కింది వారి ఆహ్వానం మీద నేనక్కడికి వెళ్ళేను. మీటింగులు జరిగాయి, వెట్టికీ, జరిమానాలకూ వ్యతిరేకంగా పోరాటం ప్రారంభమయింది, 1936 ప్రారంభంలో శ్రీ సుఖదేవ్‌సింగ్ అనే కాంగ్రెస్‌జమీందారు ఒక రైతుగుమ్మానికడ్డంగామళ్ళకంచెనాటించేరు. సభలూ ప్రదర్శనలూ జరిగాయి. ఆ పరిస్థితిని స్వయంగా కళ్ళతో చూడవలసిందని శ్రీకృష్ణ సిన్హానూ, నందకుమార్ సింగ్‌నూ పిలుచుకు వచ్చాను. ఆ యిద్దరూ జమీందారు చర్యను నిశితంగా ఖండించారు. సుఖదేవ్‌సింగ్ లొంగిరాక తప్పలేదు.

కాంగ్రెసు జమిందారు

రైతులకది చాలాసంతోషం కలిగించింది. కాని, ఆ ప్రాంతంలోకల్లా పెద్ద జమీందారయిన బద్రీబాబుకుమాత్రం మహాకోపం వచ్చింది. మహరామ్‌దాక్ గ్రామంలోని రైతులమీద పీడన తీవ్రంచేసేడు. రైతులు ఎదుర్కొని ఆయన సేవకుల్ని పట్టుకు దాదేడు. ఆయన రైతుల్ని దొంగకేసుల్లో ఇరికించ దలచేడు. కాని, నిర్మాణయుతంగా వున్న రైతు వుద్యమం ముందు ఆయన ఆటలు సాగలేదు.

ఈమారు జమీందార్లు బకాయి భూముల్ని

(మిగతా 4 వ పేజీలో)

నేనూ నా అవసరాలు

రచన శ్రీ కాళోజీ నారాయణరావు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
వేణువు, నాదం, వరాలు
గొట్టం ఊపిరి సరాలు
వర్తమాన పరిసరాలు
అస్తి, నాస్తి యిహపరాలు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
కోడి గుడ్డు, కోహినూరు
చాపచింపు, సామ్రాజ్యం
పాటిమన్ను, ప్లాటినం
బస్సుసీటు, బ్రహ్మరథం

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
నేను వలచినది రంభ
నేను మునిగినది గంగ
కనిబూనుట ప్రాణి ధర్మం
నైరణ, విశిష్ట కర్మ

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
విస్సన్నదె వేదం
పాప పుణ్యాముల భేదం
శృతి, స్మృతుల ఆమోదం
క్రీడా మోదం భేదం

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
విధులుకూడ నిషేధాలు
నిషేధాలుకూడ విధులు
మధ్యేమార్గం సాకులు
వైకల్పిక జ్ఞాపకాలు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
టొంకు రాజనీతిజ్ఞత
రంకు రతి విషయజ్ఞత
శుక్రనీతి ఆసరాలు
పురాణేతి హాసాలు
వసుదేవుడు గాడిదకాళ్ళు
కుక్కమెక్కు గాడ్దెయుడు
తార్కికుడు ఛండాలుడు
కుక్క గొడుగులు ఛత్రాలు
చీపుర్లే చామరాలు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
ఎదుటివాని అవసరాలు
వ్యసనాలూ, నఖరాలూ
చాపల్యము, చాణక్యము
వేసికొన్న బురఖాలు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
వాటి పీటి మాడేమిటి
దేవుడు సైతం ఒకపరి
శూన్యుడు పూజ్యుడు ఆది
మధ్యాంతముల రహితుడు
కలడు కలడు లేడు లేడు
కలడు కలండనెడు వాడు
ఉన్నాడో లేడో అనెడి
సందియంబు కూడ కలదు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
లింగమే సర్వేశ్వరుడు
మాయా మోసము విష్ణువు
రాయీ, రప్పా దేవుడు
భక్తుల బంటు విధేయుడు
తలా కోక లేనివాడు
నిరాకార నిర్గుణుడు
సాకారుడు సగుణుండు
సర్వాంతర్యామి వాడు
ఎవ్వరికీ కానరాడు
ఎవ్వరి జోలికి పోడు
సాక్షీ భూతుడు వాడు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి
దేవుడు సైతం ఒక పరి
లేడంటే నొచ్చుకొనడు
ఉన్నాడంటే మెచ్చుకొనడు
ప్రహ్లాదుల చితగొట్టి
అజామిళుల బ్రోచువాడు
న్యాయాత్ముడు, ధర్మాత్ముడు
దయామయుడు, కరుణాకరుడు

నేనూ నా అవసరాలు
కట్టిన మూల్యాన్ని బట్టి

విరిలాంధ్ర

భారత రాష్ట్రపతికి హోచిమిన్ లేఖ

భారత రిపబ్లికు అధ్యక్షులు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు జనవరి 24 న వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లికు అధ్యక్షులు హోచిమిన్ వ్రాసిన లేఖ పూర్తి పాఠాన్ని ఈ దిగువ నిస్తున్నాము. — (సం)

పరాజయమయిన వియత్నామ్‌మీదఅమెరికను సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని తమ దృష్టికి తెస్తున్నాను.

దక్షిణ వియత్నామును ఒక కొత్తరహా అమెరికను వలసగా, సైనిక కేంద్రమునుగా మార్చే ప్రయత్నంలో అమెరికను సామ్రాజ్యవాదులు గత పదకొండేళ్ళకాలంనుంచీ 1954 జెనీవా ఒప్పందాలను నిరాఘాటంగా భగ్నపరుస్తూన్నారు. వియత్నామ్ శాంతియుతంగా సమైక్యంకాకుండా అటంకపరుస్తున్నారు. దక్షిణవియత్నాంలోని మా సోదరదేశ ప్రజలు సాగిస్తున్న దేశభక్తియుత పోరాటాన్ని దారుణంగా అణచివేసేటందుకు దురాక్రమణ యుద్ధాన్ని సాగిస్తున్నారు. అదే సమయంలో యితర దేశాలలోని జాతీయ స్వాతంత్ర్యోద్యమాలను అణచివేసేటందుకు ఈ పోరాటాల అనుభవాల నుపయోగించుకో ప్రయత్నిస్తున్నారు.

దక్షిణ వియత్నాము యుద్ధపు దొంగవూబి నుంచి బయటపడేటందుకు అమెరికను సామ్రాజ్యవాదులు తమ దురాక్రమణ సైన్యాల సంఖ్యను చాల ఎక్కువచేశారు దక్షిణ వియత్నాములో సరాసరి దురాక్రమణ జరిపేటందుకు తమ అనుబంధ రాజ్యాలు అనేకం నుంచి సైన్యాలను రప్పించారు. సైగ సర్వతంత్ర స్వతంత్ర రాజ్యమయిన వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లిక్ మీద విమాన దాడులు ప్రారంభించారు.

ఒక మూల వియత్నాములో యుద్ధాన్ని తీవ్రపరుస్తూ, విస్తృతం చేస్తూ అమెరికను సామ్రాజ్యవాదులు రెండోమూల "శాంతి ప్రియత్వం" గురించీ బేషరతుగా చర్చలకు సంసిద్ధత గురించీ డబడబ లాడుతున్నారు. దీనివలన ప్రపంచ ప్రజాభిప్రాయాన్నీ, అమెరికను ప్రజలను మోసగించ గలమని ఆశపడుతున్నారు.

"ఇటీవల, జాన్సను ప్రభుత్వం 'శాంత్యన్వేషణ' అంటూ ప్రారంభించి, చతుర్దశ సూత్ర ప్రతిపాదన నొకదానిని చేసింది. దక్షిణ వియత్నాములో తాను సాగిస్తున్న దురాక్రమణ యుద్ధానికి కారణం చెప్పుకొనేటందుకు, సైగాన్‌లోని తన చేతిలో కీలుబొమ్మ ప్రభుత్వంతో చేసుకొన్న ఒప్పందాల్ని పాటిస్తున్నానంటూంది దక్షిణ వియత్నామ్ ప్రజల దేశభక్తియుత పోరాటాన్ని ఉత్తర వియత్నాం జరుపుతున్న దురాక్రమణగా నింద్రిస్తూంది.

జెనీవా ఒప్పందాలను భగ్నపరచేటట్లు బెదిరింపరంగానీ, బలప్రయోగంగాని చెయ్యబోనని 1954 లో జెనీవాలో అమెరికా చేసిన ప్రకటనను ఈ మోసకారి మాటలు మభ్యపరచలేవు వియత్నాములో అమెరికా చేస్తున్న దురాగతాలను అధ్యక్షుడు జాన్సను చేస్తున్న ఈమోసపు నింద ప్రచారం రద్దు చేయనూలేదు.

జెనీవా ఒప్పందాలను అమలు జరుపుతానని అమెరికా అంటూంది. అయితే ఆ ఒప్పందంలోని ఒక నిబంధన ప్రకారం విదేశీ సైన్యాలను వియత్నాంలో ప్రవేశపెట్టరాదు. అమెరికా నిజంగా ఆ ఒప్పందాలను పాటించేటట్లయితే దక్షిణ వియత్నామ్‌నుంచి తన సైన్యాలనూ, భృత్యరాజ్యాల సైన్యాలనూ ఉపసంహరించాలి.

వియత్నామ్ భూములమీద సైన్యాలను నడుపుతున్న అమెరికా దురాక్రమణ దాడు అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. దక్షిణ వియత్నామ్ ప్రజల మీద దురాక్రమణ జరుగుతూంది. ఆత్మరక్షణకైవారు పోరుతున్నారు. అమెరికా నిజంగా శాంతినే కోరుతూంటే దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటనను దక్షిణ వియత్నామ్ ప్రజల ఏకైక వాస్తవ ప్రతినిధిగా గుర్తించి దానితో రాయబారాలు జరపాలి,

దక్షిణ వియత్నామ్ ప్రజల ఆశలూ, ఆశయాలకుఅనుగుణంగా, 1954 నాటిజెనీవా ఒప్పందాల అభిప్రాయాను గుణంగా జాతీయ విముక్తి సంఘటన దక్షిణ వియత్నాములో స్వాతంత్ర్యం, ప్రజాతంత్రం, శాంతి, తాటస్థ్యం సాధించేటందుకు మాతృ దేశాన్ని శాంతియుతంగా సమైక్య పరచేటందుకూ పోరాటం సాగిస్తూంది.

అమెరికా నిజంగా దక్షిణవియత్నాం ప్రజల స్వయంగా నిర్ణయాధికారాన్ని పాటించేటట్లయితే జాతీయ స్వాతంత్ర్య సంఘటనయొక్క యీ కార్యక్రమాన్ని అంగీకరించక తప్పదు.

అమెరికా తెచ్చిన చతుర్దశ సూత్రాల సారాంశం ఇది. దక్షిణ వియత్నాంలో తాను పొన్నగించిన భృత్యకోటి పరిపాలనను నిలబెట్టేటందుకూ వియత్నామును శాశ్వతంగాలీదీసి వుంచేటందుకూ ఆ దేశాన్ని అంటిపెట్టుకొని వుండడానికి గట్టిగా ప్రయత్నిస్తూంది.

1966 జనవరి 12 న అమెరికను కాంగ్రెసుకు ఇచ్చిన సందేశంలో అధ్యక్షుడు జాన్సను వియత్నామును వదలిరావడం అమెరికా విధానం కాదన్నారు. వియత్నాం ప్రజలు శాంతినో, యుద్ధ వినాశాన్నో కోరుకొనేటట్లు చేయదలచ లేదన్నారు. అదొక నిగ్గుమాలిన బెదరింపు. బేషరతు చర్చలనే పేరున వియత్నామ్ ప్రజలమీద షరతులను రుద్దేటందుకు చేసిన ప్రయత్నం అది.

అమెరికను సామ్రాజ్యవాదుల బెదిరింపులకు వియత్నామ్ ప్రజలు ఎన్నటికీ తలవొగ్గరు.

నూతన శాంతి ప్రయత్నాలు సాగిస్తున్నానంటున్న సమయంలోనే అమెరికను సామ్రాజ్యవాదులు దక్షిణ వియత్నామ్‌లో తన బలాన్ని పెంచుకొనేటందుకు తీవ్రంగా ప్రయత్నిస్తూంది. భయంకరములయిన విమానదాడులను సాగిస్తూవుంది. భూదగ్ధ విధానాన్ని అనుసరిస్తూన్నారు. సర్వం తగులబెడుతూంది. నాశనంచేస్తూంది. చంపుతూంది. నాపాంబాంబులను నుపయోగిస్తూంది, విషవాయువులూ, పీడాకరములయిన వాయువులూనూ వుపయోగించి గ్రామాలను ధ్వంసం చేస్తూంది. విస్తృత ప్రాంతాలలో ప్రజలను ఊచకోతకోస్తూంది.

అటువంటి దుష్టయుద్ధ పద్ధతులను నిరసిస్తున్నాను. అమెరికను యుద్ధోన్మాదుల దుశ్చర్యలను నిలువవలసిందిగా ప్రపంచమంతటా వున్న శాంతి కాముక ప్రభుత్వాలనూ, ప్రజలనూ కోరుతున్నాను.

వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లికుకై కొత్త విమాన దాడులను సాగించేటందుకు అమెరికా గూఢచారి విమానాలను పంపుతూనే వుంది.

సైగా, లావోస్ రాజ్యంలోని అనేక ప్రాంతాలమీద విమానదాడులు జరుపుతూంది. కాంబోడియా రాజ్యంమీద కవ్వింపు చర్యలు సాగిస్తూంది, అవిధంగా ఇంతోటైనాక ఇతఃపూర్వంకన్న అధిక ప్రమాదాన్ని తెచ్చి పెడుతూంది.

తన దురాక్రమణయుద్ధం తీవ్రం చేసే ప్రయత్నాలను కప్పిపుచ్చుకొనేటందుకే అమెరికా "శాంతి అన్వేషణ" అని స్పష్ట మవుతూంది. జాన్సను ప్రభుత్వాభిప్రాయంలో మార్పులేదు. దురాక్రమణ జరపడం, యుద్ధాన్ని విస్తరింపచేయడమే దాని లక్ష్యం.

వియత్నాం సమస్యను పరిష్కరించేటందుకు వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లికు చతుస్సూత్ర ప్రతిపాదన చేసింది. వియత్నాం గురించి జెనీవాలో జరిగిన ఒప్పందంలోని ప్రధానాంశాలు దానిలో పొందుపరచబడినాయి. అవి శాంతికోసం వుద్దేశింపబడినాయి.

వియత్నాంప్రజలు ఇరవయ్యేళ్ళుగా యుద్ధం చేస్తున్నారు. తమ జీవితాలను నిర్మించుకొనేటందుకు వారు అందరికన్న మిక్కిలిగా శాంతినే వాంఛిస్తున్నారు. కాని నిజమైన స్వాతంత్ర్యం లేనిదే నిజమైన శాంతిలేదు. అవి రెండూ అవిభాజ్యం. అమెరికను దురాక్రమణకారి సైన్యాలు మా దేశంలో వున్నంతకాలమూ వానికి వ్యతిరేకంగా మా

(మిగతా 8 వ పేజీలో)

నిండుమనసుతో సంతోషించగలిగేరోజు...
మంచి ఆరోగ్యంలో వున్నవారు ప్రయాణంలో
నిండు మనసుతో ప్రకృతి అందాన్ని చూచి
సంతోషించగలుగుతారు
మీరుకూడా సాధనా వారి గొప్ప ఔషధాలు
'మృతసంజీవి' రెండుచెంచాలు, నాలుగుచెంచాల
'మహాద్ర

దోస్తోవిస్కీ జీవితంలో జరిగిన ఒక సంఘటన

క్రొద్ది సంవత్సరాలక్రితం నేను చాలా సైబీరియా పట్టణాలను సందర్శించాను. ఒక పుస్తకం రాయడానికి కావలసిన సమాచారాన్ని సేకరించడం కోసమే ఆ సంచారం చేశాను. అప్పుడు కుజ్నెట్స్క్ పట్టణంలోని లోకల్ స్టడీస్ మ్యూజియంలో కాంస్తాంతిన్ వారోనిన్ అనే ఆయన్ని కలుసుకున్నాను. ఆయన 1918 లో తోమస్క్ విశ్వవిద్యాలయంలో ఎట్నాలజీ ప్రొఫెసరయ్యారు. ఆయనకు ప్రాచీన చరిత్రపట్ల చాలా అభిలాష వుంది. ఆయన కొన్ని సైబీరియా ఇతిహాసాలను పోగుచేశారు.

అప్పుడు ఆయన నాతో యిలా అన్నారు,

"శబ్దపరి వనిచేయడానికి సైబీరియన్లు పేరుగాంచారు. తనకు యీ విషయం తెలిసి నట్లుగా ప్రకృతిమాత, వారికి అనేక నిధి నిక్షేపాలను ప్రసాదించింది. సైబీరియాలో నివసించే వారెవరూ పనిచేయకుండా సోమరి పోతులాగ కూర్చో జాలరని పిమోదోర్ దోస్తోవిస్కీకి నమ్మకం ఏర్పడింది."

కాన్‌స్తాంతిన్ వారోనిన్ చెప్పిన కథలలో ఒకటి యీ దిగువ యిస్తాను.

ప్రఖ్యాత రష్యన్ రచయిత ఫియోదోర్ దోస్తోవిస్కీ, సెమీపలాట్నిన్స్కీలో తమ శిక్ష కాలాన్ని పూర్తిచేసిన తరువాత కుజ్నెట్స్క్ పట్టణానికి వెళ్ళి అక్కడ మూడు వారాలు వున్నారు, మేరీయాయిసయేవాను ఆయన అక్కడే వివాహంచేసుకున్నారు. ఈపురాతన పట్టణంలోని దోస్తోవిస్కీ వీధిలో అమె నివసించిన ఇల్లు ఇంకా వుంది, పెళ్ళి చేసుకోడానికి ముందు దోస్తోవిస్కీ ఒక మధ్య

నికొలాయ్ ఖోఖ్లోవ్

తరగతికుటుంబీకుడైన వనిన్ అనేవాని ఇంట్లో వుండేవారు. ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్న స్వేచ్ఛ లభించిన తరువాత, అది పూర్తి స్వేచ్ఛ కాకపోయినా, దోస్తోవిస్కీ తమకు యిష్టమైన వ్యాపృతి అయిన గ్రంథ రచనకు పూనుకున్నారు. దోస్తోవిస్కీ నివసించే యింటిలోనే వక్క వాటాలో ఒక చెప్పులుకుట్టే ఆయన వుండేవారు అతడు ఎల్లప్పుడూ సుతిలో ఏదో ఒకటి కొడుతూ వుండేవారు. సహజంగానే ఆ శబ్దం దోస్తోవిస్కీకి చికాకు కలిగించేది ఒకనాడు ఆయన ఆ చెప్పులు కుట్టే వానివద్దకు వెళ్ళి కొంత పరిహారం యిచ్చే పద్ధతిమీద సాయంకాలం పూట అతడు పనిచేయకుండా వుండటానికి ఒప్పించారు. ఈ వాగ్దానం ఉభయులకూ సంతృప్తి కలిగించినట్లే వుంది. రాత్రి అంతా దోస్తోవిస్కీ తమ రచనను కొనసాగించేవారు, ఎవరూ ఆయనపనికి అంతరాయం కలిగించే వారు కాదు. ఇక ఆ చెప్పులుకుట్టే అతడు తన ఆదాయం ఏమాత్రం నష్టపోకుండా రాత్రంతా పనిచేయకుండా గడిపేవాడు.

భోజనమే ముఖ్యంకాదు

అయినప్పటికీ ఆ పనివానికి పని చేయకుండా కూర్చోడం విసుగుఅనిపించింది. ఒక రోజున అతడు దోస్తోవిస్కీ వద్దకు వెళ్ళి "మాస్టారూ!" అంటూ (ఆయనను అలాగే పిల్చేవారు) వినయంగా నమస్కరించి అంతవరకూ ఆయన తన కిచ్చిన డబ్బును ఆయన ముందుంచి వెళ్ళిపోయాడు. తన సోమరితనానికి యివ్వబడిన పారితోషికాన్ని వాపసుచేసి తిరిగి తన పనిలో ప్రవేశించాడు. ఇంతకాలమూ పోగుపడివున్న చెప్పులను మరమ్మతు చేయనారంభించాడు.పనిలేకుండా అతడు బ్రతకలేక పోయాడు.

ఈ చెప్పులు కుట్టేవానిని గురించి దోస్తోవిస్కీ తన మిత్రులకు చెబుతూవుండేవారు. శ్రమ చేయడంలోనే ఆనందం వుందనీ పని చేయడమే జీవిత ప్రయోజనమనే సిద్ధాంతాన్ని ఎవరినైతిన ఉద్ధరించడానికి నేనినంపబడ్డానను ఉదహరించడంలేదు. ఆ కుజ్నెట్స్క్ చర్మకారునికి శ్రమచేయడమనేది పొట్టకూటి జీవనాధారం కాదని స్పష్టమవుతోంది. పనికి అతడు అంతకంటే ఎక్కువ ప్రాధాన్యతనే యిచ్చారు. పనిచేయడమనేది అతని కొక నైతిక సంతృప్తిని మెదడుకు మేరను యిస్తుంది. ఈ సందర్భంలో "మనిషి జీవించడానికి భోజనం ఒక్కటే ప్రధానంకాదు" అని బైబిలులో చెప్పబడిన సూక్తి అద్భుతమైనది.

చెకుముకిరాయిని కొట్టనిదే నిప్పు రవ్వరాదు, అలాగే తురుకైనా ఉత్సాహ పూరితమైన పనులు చేయనిదే ఏది సాధింపలేము. నా అభిప్రాయంలో పరిపూర్ణత్వం కోసం, మహోన్నతమైన దానిని సాధింపడం కోసం కృషిచేసేవారినేనకర్షతో ముఖమైనటిదిగా మనకి కనబడుతుంది. ఇది అసాధారణ ప్రజ్ఞగల్గిన సృజనాత్మకమైన పురుషులలోనే కాదు మనకి కనబడేది. పూసలలోనూ రాళ్ళలోనూ అందమైన పనులు చేసే సామాన్య గ్రామీణ కార్మికుల పనిలో కూడా గొప్ప ఆనందం నాకు కనిపిస్తుంది. ఉదాహరణకు పెనిన్‌గ్రాడ్ సమీపంలో శేతరిన్ రాజ ప్రసాదాన్ని పునరుద్ధరించిన పనిలో అది కనిపిస్తుంది. అలాగే దున్యకోవో గ్రామంలోని ఇల్లాడు పనిచేసేవారిలోనూ, నైజీరియన్ల పట్టణమైన బెనిన్‌లోని హస్తకళాకారులోనూ, కాంగోలోని దంతపు పనిచేసేవారిలోనూ, సూడాన్ నగరమైనద్దు బాలోని మొసలిపేట కాపులలో నూ.కెసాన్‌లో జిన్‌పెంగ్ దినమును పండించే కొరియన్ కాపులలోనూ ఇది కనిపిస్తుంది.

మనకంటికికనబడే ప్రతిదానిలోనూఆసక్తి గలిగి సృజనాత్మకమైన ఉత్సాహాన్ని పొందగలడమనేది ఎంతో ముఖ్యం. అనంతమైన జీవిత మహా సముద్రంవల్ల అలాంటి స్పృహదాన్ని కలిగివున్నప్పుడుమాత్రమేమనం దానే రచనలలోనూ, మనంఅచ్చువేసేగ్రంథాలలోనూ వాటిని గుర్తింప గలుగుతాము. ఎందుచేతనంటే, అప్పుడతడు జీవితాన్ని పైనుండి చూసేవాడేగాక, దానిలో ఒకభాగమనూ, మానవజాతి పురోగమనమనే శాశ్వతమైన క్రమవిధానంలో పాల్గొనేవాడుగాను ఉంటాడు.

కమ్యూనిస్టుపార్టీ వైపు ప్రయాణం

(3 వ పేజీ తరువాయి)

రైతుల నుంచి తీసేసుకొనసాగేరు. 1936 అక్టోబరులో వర్షాధారంవున్న తమ భూముల మీద ఖర్జాను స్థిరీకరించుకొనేటందుకురైతులు తిరిగి స్వాధీనపరచుకొన్నారు. జమీందార్లు ఎంత ప్రయత్నించినా, ఎంత జులుమ్ సాగించినా మళ్ళీ రైతుల్ని తొలగించలేకపోయారు.

1937 మార్చిలో నా అధ్యక్షత క్రింద పేక్పూరాలో జిల్లా కిసాన్ మహాసభ జరిగింది. ఆ మహాసభకు ముప్పయివేల మంది రైతులు వచ్చేరు. దాని అనంతరం వారు వేలాదు పాడేసిన తమ భూముల్ని స్వాధీనం చేసుకొని, వేలకొలది ఎకరాల తమ భూములలో పంటలు నూర్చుకొన్నారు.

బఖాస్తువుద్యమం రాష్ట్రమంతటా వ్యాపించింది. గ్రామాలలోకి పోలీసు బలగాన్ని పంపించారు. నన్నూ, మరో రెండువందల మందికి పైగా ప్రముఖ రైతాంగాన్నీ అరెస్టు చేశారు. మామీద 21 నేరాలు మోపి విచారించారు. అయినా, రైతులు నిరుత్సాహపడలేదు, రోజు రోజుకీ వుద్యమం వ్యాపిస్తూంది. ఈ మధ్యలో శ్రీ శ్రీకృష్ణ సిన్హా నాయకత్వాన మొదటి కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడింది. అయన కృషి ఫలితంగా ఈ సమస్యపై రాజేంద్రబాబు మధ్యవర్తిత్వానికి జమీందార్లు అంగీకరించారు. నాలుగు నెలల అనంతరం నేనులు ఎత్తివేసుకోబడ్డాయి.

జమీందార్ల దోరణివ్యతిరేకంగా వుండడం చేత రాజేంద్రబాబు ఏమీచేయలేకపోయారు. ఆయన నిర్ణయాలను వారంగీకరించలేదు. మరల 1938 లో వుద్యమం ప్రారంభమయింది. లతీసరాయ్‌లో రైతు మహాసభ జరిగింది. దానికి స్వామి సహజానంద సరస్వతి, డాక్టర్ రామమనోహరలోహియాలు హాజరయ్యారు. అదే ఏడాది దర్భాంగా జిల్లాలోని వేణిపట్ట రాష్ట్ర రైతు మహాసభ నా అధ్యక్షతన జరిగింది, ఎర్రని దుస్తులు ధరించిన నూరుమంది వలంటీర్లతో నేనూ 80 మైళ్ళ దూరం నుంచి కాలినడకన సభకు వెళ్ళేను. ఆ సభకు లక్షమంది వరకు హాజరయ్యారు. బర్జియాతర్ ప్రాంతపు కాంగ్రెసు జమీందార్లు కూడా ఆ సభకు వచ్చారు.

జమీందార్లు కాంగ్రెసుమీదా, ప్రభుత్వం మీదా ఒత్తిడి తేసాగేరు. కాంగ్రెసు తనకార్యకర్తల్ని రైతువుద్యమానికిదూరంగావుండవలసిందిగా కోరింది. అయితే మేమువినిపించుకోలేదు. స్వామి సహజానంద సరస్వతి మమ్మల్ని పూర్తిగా బలపరిచారు. మంత్రివర్గం ఈ తగవులను పరిష్కరించ బోయింది, కాని జమీందార్లు ఒప్పుకొనే ధోరణిలోలేదు.

సుభాష్‌బోస్‌తో భేటీ

సత్యాగ్రహం బహుళీప్రదంగా సాగాక, ఎంతో హింస, కొట్లాటలు, హత్యలు జరిగాక 1937 లో మధ్యవర్తుల బోర్డు నియామకానికి జమీందార్లు అంగీకరించారు రైతుల తరఫున ప్రతినిధి శ్రీ గంగాచరణ సిన్హా, (ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడు). అతికాలం దోరణిని వ్యతిరేకిస్తూ రైతులు కలక్టరు కచేరీ ముందు ప్రదర్శన చేశారు. నన్ను మాంఘీర్ ధర్మశాలలో అరెస్టు చేశారు. ఓ ఏడాది శిక్ష విధించి హజారీబాగ్ సెంట్రల్ జైలుకు పంపించారు. కిసాన్ రిజెన్యూలకు సౌకర్యాలు కలిగించాలని కోరుతూ అక్కడ మహాపండిత రాహుల్ సాంకృత్యాయన ఉపవాస దీక్ష సాగిస్తున్నారు. నేనూ ఆయనతోచేరి ఉపవాస దీక్ష ప్రారంభించాను. 39 రోజుల అనంతరం మమ్మల్ని బేషరతుగా వదలివేశారు.

పెద్ద గుండాటన అనంతరం మధ్యవర్తి బోర్డు వేయి బీహార్ భూమిని బర్జియాతర్ రైతులకు ఇచ్చింది. ఆ విధంగా చట్టంకూడా చేశారు.

1939 లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమయింది. కాంగ్రెసు సోషలిస్టునాయకుల విధానాలు నాకు నచ్చలేదు. నేను కాంగ్రెసులోవున్నా, రైతు వుద్యమం విషయంలో వారవలంబిస్తున్న విధానాలు నాకు ఒప్పదం కాలేదు. కిసాన్ పోరాటాలలో అనిల్ అనే కమ్యూనిస్టు మిత్రుడు నాకు సహచరుడుగా పనిచేస్తుండేవాడు. 1939 లో బర్గియాలో జరిగిన మాంఘీర్ జిల్లా కిసాన్ సభలో, నేను సుభాష్ చంద్రబోస్‌నూ, కమ్యూనిస్టు నాయకుడు ఆర్. డి. భరద్వాజ్‌ను కలుసుకొన్నాను. నన్ను కమ్యూనిస్టు పార్టీ ఆకర్షించింది.

నేను పార్వతీ బ్లాకు సభ్యుడునికాను. కాని సుభాష్‌బోస్ యెడ నాకు పెద్ద అభిమానం వుంది, ఆయనను అనేక మార్లు కలుసుకొన్నాను. రామ్‌ఘర్‌లో ఆయన క్యాంపులోనే వున్నాను. ప్రతినిధుల ఎన్నికలో నేను జయప్రకాశ్ నారాయణ్‌కి వోటుచేసేను. దానితో శ్రీ శ్రీకృష్ణసిన్హా బృందానికి కోపం వచ్చింది. కాని రామ్‌ఘర్ కాంగ్రెసుకు పెద్ద మెజార్టీతో నేను ప్రతినిధిగా ఎన్నిక అయ్యాను.

కమ్యూనిజమా, సోషలిజమా?

రామ్‌ఘర్ కాంగ్రెసు నుంచి నేను వలాసాలో జరిగిన అఖిల భారత కిసాన్ సభకు వెళ్ళేను. "ఒక్కపైసా యుద్ధానికివ్వవద్దు, ఒక్క సోదరుడు యుద్ధానికి వెళ్ళవద్దు"- అనే నినాదాన్ని ఆ సభనుంచి మోసుకు వచ్చేను.

కిసాన్ ప్రదర్శన సందర్భంగా నన్ను మరల అరెస్టుచేసి, అర్నెలలు శిక్షవేసి హజారీబాగ్ జైలుకి పంపించేరు. అప్పటికే స్వామి సహజానంద, జయప్రకాశ్ నారాయణ్‌గార్లు అక్కడున్నారు. మా బ్లాక్‌లోనే మరో ఇద్దరు వ్యక్తులుండేవారు. కమ్యూనిస్టనే అరోపణతో కాంగ్రెసు సోషలిస్టులనుంచి బహిష్కరింపబడిన మంజన్ ఒకరు, రెండోది అనిల్. నేనువారితోచర్చలుసాగిస్తుండేవాడిని. వారి సహాయంతో కమ్యూనిస్టు సాహిత్యాన్ని చదవడం ప్రారంభించాను. జయప్రకాశ్ నారాయణ్ తదితర కాం. సో. పార్టీ నాయకులూ నన్ను కమ్యూనిస్టు అని అనుమానించడం సాగించారు.

"కమ్యూనిస్టులతో పైమనస్యం ఎందుకు?" అంటూ జయప్రకాశ్ నారాయణ్ వరసగా వుపన్యాసాలిచ్చారు. అవన్నీ ఆయన మిత్రుల అభిప్రాయాలు తెలుసుకోగోరేరు. సిద్ధాంతాలలో విభేదం కనబడదనీ, వున్న తేడా అల్లా వ్యక్తులలోను నాయకత్వంలోనూ మాత్రమే వున్నదనీ దంపారణ్ మిత్రుడొకడు వ్యాఖ్యానించాడు. ఈసమస్యలో నన్ను విడుదలచేశారు. ఆయన నన్ను కమ్యూనిస్టుపార్టీలోచేరవద్దు అన్నారు. చేరే ముందు ఆయనతో తప్పక మాట్లాడుతానని వాగ్దానం చేశాను. ఆయన సంతృప్తిపడ్డారు. నేను కాంగ్రెసు సోషలిస్టుపార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యుడుగా ఎన్నుకోబడ్డాను.

నేను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుని కాను. కాని, సోవియటు యూనియనుగురించి నేను చెప్తున్న అంశాలు పోలీసుల మనస్సులో అనుమానాలు కలిగించాయి. ఒకటిన్నర నెలల అనంతరం నన్ను అరెస్టుచేసి హజారీబాగ్ జైలులో డిటైన్ చేశారు.

నన్ను అక్కడ వేరే ఒక వార్డులో పెట్టేరు. స్వామిజీనిగాని, జయప్రకాశ్‌ను గాని కలుసుకోనివ్వలేదు. విజయదశమినాడు జయప్రకాశ్, కిశోరీ ప్రసన్న సింగ్‌లు నన్ను కలుసుకొన్నారు. "పీపుల్స్‌పార్టీ ఏర్పాటుగురించి వారు తయారుచేసిన దీనినును నాకు చూపేడు.సుభాష్ బాబును కూడా దానిలో చేరేటట్లు చేయగలమన్నారు. స్వామి సహజానంద సరస్వతి కూడా దానిని ఆమోదించారన్నారు. అంతర్జాతీయంగా దానికి గల సంబంధాలను గురించీ, సభ్యులను చేర్చుకొనే పద్ధతిని గురించీ నేను ప్రశ్నించాను. దానిని మూడో ఇంటర్నేషనల్‌కు అనుబంధిస్తామనీ, వ్యక్తి ప్రాతిపదిక మీద సభ్యుల్ని చేర్చుకుంటామనీ చెప్పేరు. మూడో ఇంటర్నేషనల్‌తో ఇదివరకే భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధించి వుంది దీనిని కూడా దానితో జతపరుస్తామనడం నాకు అనుమానం కలిగించింది. కాని, వారు అలాగ జరిగేలా చేస్తామని కాదా అన్నారు. అప్పుడు వారితో చేరడానికి ఒప్పుకొన్నాను.

జయప్రకాశ్ వెళ్ళిపోగానే స్వామీజీ నన్ను కలుసుకొన్నారు. కిశోరు దాబు కాని జమీందార్లు ఒప్పుకొనే ధోరణిలోలేదు.

విడుదలైన తరువాత నేను కాంగ్రెసులోవున్నా, రైతు వుద్యమం విషయంలో వారవలంబిస్తున్న విధానాలు నాకు ఒప్పదం కాలేదు. కిసాన్ పోరాటాలలో అనిల్ అనే కమ్యూనిస్టు మిత్రుడు నాకు సహచరుడుగా పనిచేస్తుండేవాడు. 1939 లో బర్గియాలో జరిగిన మాంఘీర్ జిల్లా కిసాన్ సభలో, నేను సుభాష్ చంద్రబోస్‌నూ, కమ్యూనిస్టు నాయకుడు ఆర్. డి. భరద్వాజ్‌ను కలుసుకొన్నాను. నన్ను కమ్యూనిస్టు పార్టీ ఆకర్షించింది.

నేను పార్వతీ బ్లాకు సభ్యుడునికాను. కాని సుభాష్‌బోస్ యెడ నాకు పెద్ద అభిమానం వుంది, ఆయనను అనేక మార్లు కలుసుకొన్నాను. రామ్‌ఘర్‌లో ఆయన క్యాంపులోనే వున్నాను. ప్రతినిధుల ఎన్నికలో నేను జయప్రకాశ్ నారాయణ్‌కి వోటుచేసేను. దానితో శ్రీ శ్రీకృష్ణసిన్హా బృందానికి కోపం వచ్చింది. కాని రామ్‌ఘర్ కాంగ్రెసుకు పెద్ద మెజార్టీతో నేను ప్రతినిధిగా ఎన్నిక అయ్యాను.

కమ్యూనిజమా, సోషలిజమా?

రామ్‌ఘర్ కాంగ్రెసు నుంచి నేను వలాసాలో జరిగిన అఖిల భారత కిసాన్ సభకు వెళ్ళేను. "ఒక్కపైసా యుద్ధానికివ్వవద్దు, ఒక్క సోదరుడు యుద్ధానికి వెళ్ళవద్దు"- అనే నినాదాన్ని ఆ సభనుంచి మోసుకు వచ్చేను.

కిసాన్ ప్రదర్శన సందర్భంగా నన్ను మరల అరెస్టుచేసి, అర్నెలలు శిక్షవేసి హజారీబాగ్ జైలుకి పంపించేరు. అప్పటికే స్వామి సహజానంద, జయప్రకాశ్ నారాయణ్‌గార్లు అక్కడున్నారు. మా బ్లాక్‌లోనే మరో ఇద్దరు వ్యక్తులుండేవారు. కమ్యూనిస్టనే అరోపణతో కాంగ్రెసు సోషలిస్టులనుంచి బహిష్కరింపబడిన మంజన్ ఒకరు, రెండోది అనిల్. నేనువారితోచర్చలుసాగిస్తుండేవాడిని. వారి సహాయంతో కమ్యూనిస్టు సాహిత్యాన్ని చదవడం ప్రారంభించాను. జయప్రకాశ్ నారాయణ్ తదితర కాం. సో. పార్టీ నాయకులూ నన్ను కమ్యూనిస్టు అని అనుమానించడం సాగించారు.

"కమ్యూనిస్టులతో పైమనస్యం ఎందుకు?" అంటూ జయప్రకాశ్ నారాయణ్ వరసగా వుపన్యాసాలిచ్చారు. అవన్నీ ఆయన మిత్రుల అభిప్రాయాలు తెలుసుకోగోరేరు. సిద్ధాంతాలలో విభేదం కనబడదనీ, వున్న తేడా అల్లా వ్యక్తులలోను నాయకత్వంలోనూ మాత్రమే వున్నదనీ దంపారణ్ మిత్రుడొకడు వ్యాఖ్యానించాడు. ఈసమస్యలో నన్ను విడుదలచేశారు. ఆయన నన్ను కమ్యూనిస్టుపార్టీలోచేరవద్దు అన్నారు. చేరే ముందు ఆయనతో తప్పక మాట్లాడుతానని వాగ్దానం చేశాను. ఆయన సంతృప్తిపడ్డారు. నేను కాంగ్రెసు సోషలిస్టుపార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యుడుగా ఎన్నుకోబడ్డాను.

నేను కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుని కాను. కాని, సోవియటు యూనియనుగురించి నేను చెప్తున్న అంశాలు పోలీసుల మనస్సులో అనుమానాలు కలిగించాయి. ఒకటిన్నర నెలల అనంతరం నన్ను అరెస్టుచేసి హజారీబాగ్ జైలులో డిటైన్ చేశారు.

నన్ను అక్కడ వేరే ఒక వార్డులో పెట్టేరు. స్వామిజీనిగాని, జయప్రకాశ్‌ను గాని కలుసుకోనివ్వలేదు. విజయదశమినాడు జయప్రకాశ్, కిశోరీ ప్రసన్న సింగ్‌లు నన్ను కలుసుకొన్నారు. "పీపుల్స్‌పార్టీ ఏర్పాటుగురించి వారు తయారుచేసిన దీనినును నాకు చూపేడు.సుభాష్ బాబును కూడా దానిలో చేరేటట్లు చేయగలమన్నారు. స్వామి సహజానంద సరస్వతి కూడా దానిని ఆమోదించారన్నారు. అంతర్జాతీయంగా దానికి గల సంబంధాలను గురించీ, సభ్యులను చేర్చుకొనే పద్ధతిని గురించీ నేను ప్రశ్నించాను. దానిని మూడో ఇంటర్నేషనల్‌కు అనుబంధిస్తామనీ, వ్యక్తి ప్రాతిపదిక మీద సభ్యుల్ని చేర్చుకుంటామనీ చెప్పేరు. మూడో ఇంటర్నేషనల్‌తో ఇదివరకే భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధించి వుంది దీనిని కూడా దానితో జతపరుస్తామనడం నాకు అనుమానం కలిగించింది. కాని, వారు అలాగ జరిగేలా చేస్తామని కాదా అన్నారు. అప్పుడు వారితో చేరడానికి ఒప్పుకొన్నాను.

జయప్రకాశ్ వెళ్ళిపోగానే స్వామీజీ నన్ను కలుసుకొన్నారు. కిశోరు దాబు ఎదుటనే నేను జయప్రకాశ్ తీసిన గురించి ప్రస్తావించి చెప్పేను. స్వామీజీకి తగని కోపం వచ్చింది, కొత్తపార్టీ ఏర్పాటు గురించి ఆయనకేమీ తెలియదు. నేను కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నుంచి రాజీనామా యిస్తూ ఎర్రపిరాతో జయప్రకాశ్‌కు లేఖ వ్రాశాను. జయప్రకాశ్ స్వామీజీని కలుసుకొన్నారు. స్వామీజీ మరల నన్ను కలుసుకున్నారు. సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. చివరన స్వామీజీ నన్ను భారత కమ్యూనిస్టుపార్టీలో చేరవలసిందిగా సలహా ఇచ్చారు.

(సెయిన్‌స్ట్రీమ్ నుంచి)

మతిమరుపు

(5 వ పుట తరువాయి)

బద్దుచూసి హడలిపోయారు. ఆమె నవ్వింది. వెలయేరు గలగల పారినట్టు.

"మీరో అంతా చెప్పాడా? ఎమిటది? నాకేమీ తెలియదే చూస్తే చాలా విచిత్రంగా ఉన్నదే!" అన్నాను.

"ఏమంటుంది పెద్ద విశేషం...అంతా మామూలే...ఆమె మళ్ళీ నవ్వింది, ఇంకా ఏదో చెప్పబోతుంటే ఒక నల్లటి గిడ్డపు మనిషి ఆమె కిటికీ దగ్గరకు వచ్చి నమస్కరించి వెళ్ళాడు.

మిస్ నైనా తన చనిలో మునిగిపోయింది పార్శ్వపు గట్టులోనుంచి వెదికి కొన్నిటిని తీసి విడిగా ఉంచుతోంది.

"ఆ మనలాయన అతి తెలివిగలవాడు. మా ఆఫీసు షోకేసులో ఉంచతగిన వ్యక్తి రోజుకు ఆరేడు వస్తువులను సునాయాసంగా పోగొట్టుకుంటాడు. కావాలనే చేస్తాడు. పైగా వాటి మీద "బు. షు" అని గూడా రాస్తాడు. అంటే తెలుసునా"బుద్ధి పూర్వకంగా పోగొట్టుకున్నవి" అన్నమాట. దగ్గరలోనే ఉంది. ఆయన కొరుకు ఇల్లు. బజారెంట తిరగడం ఆయనకు సరదా తిరిగిన చోటల్లా అదీ ఇదీ కొంటాడు. ఎనిమిది మందిమనుషులున్నారు. పెద్దబంగళా..."అన్నదిమిస్‌నైనా,

"కానీ మీ ఆఫీసుతో ఆయన కేం సంబంధం?" అన్నాను,

"బట్వాడాఆఫీసుగా మా ఆఫీసునుఉపయోగించుకుంటున్నారు, ఆమె నవ్వింది. "బజారులో ఆయన కొన్న సరుకులన్నీ సరాసరి ఇంటికి తీసుకెళ్ళడు, ఏబస్సులోనో ట్రాములోనో ఎక్కి "ఎవరైనా పార్సిలు పోగొట్టుకున్నారా" అంటాడు. ఎవరూ ఎరకడు' అతర్వాత తిన్నగా ఆపార్సెల్సు కండక్టరుకో, దారినవున్న బీట్ కానిస్టేబుల్‌కో అందజేస్తాడు. వారిలాంటి విన్నరాలు, ఎన్నడు ఎక్కడి ఎవరికిచ్చింది తన నోటబుక్కులో రాసుకుంటాడు. ఇంతేం? సలక్షణంగా పార్సెల్ మా ఆఫీసుకు ప్రయాణం చేస్తుంది, చేరిందని తెలియగానే తన బలంగతో వచ్చి పట్టాడు. చాల బుద్ధిమంతుడు లెండి. ఎంతో మర్యాదస్తుడు. ఇప్పుడు నమస్కారంచేసి వెళ్ళాడు కదూ! అంటే మరో క్షణంలో మంది మార్బలంతో రాబోతున్నాడన్నమాట..."

మిస్ నైనా బు. షు పార్శిళ్ళను ఏరి పెట్టున్నది.

"మరి మా మిత్రుడు పోగొట్టుకున్న వస్తువుల గురించి చెప్పారుకాదు" అన్నాను.

ఆమె మందహాసం చేసింది.

"ఆయన నన్ను చూడాడు. చూడగానే ఎదో పోగొట్టుకున్నట్టు అనిపించింది. వెంటనే లోపలికి ప్రవేశించాడు. ఆ వెంటనే మేనే జడుకూడా వచ్చాడు. మీ మిత్రుడు కుముచ్చెమటలు పట్టినై. తను వచ్చిన కారణం వెంటనే చెప్పాలి, గాబట్టి గొడుగు పోయిందని తనిమని చెప్పాడు. మర్నాడూ ఇద్దరు జరిగింది. అమర్నాడు ఇదేతంతు.ఇదంతానాకేమీ అర్థంగా లేదు. ఆయనొకవింతవ్యక్తిగా తోచాడు,అసలువిషయంతెలిస్తేగాజకోశకొత్త వస్తువు పోయిందని రావద్దని, పోయిన ఒక్క వస్తువూ ఇంకా దొరకలేదా అంటూ రమ్మనమని అన్నాడే చెప్పేదాన్ని. ఈ రభస జరిగి ఉండేదికాదు. దేవుడులా మీరు వచ్చారు, ఇప్పటికైనా అసలు కథ తెలుసుకున్నాను. మీరు మేనేజరుతో మాట్లాడుతుంటే మీ మిత్రుడు ధైర్యంచేసి అంతా చెప్పాడు లెండి" అన్నది కొంచెం సిగ్గుపడుతూ.

ఆమె బుగ్గలు రెంపులయినాయి,

ఆమెతో విక్టర్ ఏమి చెప్పి వుంటాడో ఊహించుకుంటున్నాను. మేనేజరు గడిలోంచి మేనేజరు, విక్టరు బయటికి వచ్చారు. ఇద్దరు అమితోత్సాహంగా ఉన్నారు.

అంతెంస్కీ కరెక్టు, ఎక్కడా తప్పేమీ లేదు, మనుష్యుల్లోనిజాయితీ కాదుమామూలు అంతకే వచ్చింది. ఎక్కడా పొరపాటులేదు, నేనే గాభరా పడ్డాను. మీరు మీ యిష్టమైన వస్తువును పోగొట్టుకొనండి. మా ఆఫీసుకు వచ్చి తీసుకెళ్ళండి" అన్నారు మేనేజరు ఉత్సాహంతో బుకాలు ఎగరవేస్తూ.

విక్టర్ మెల్లగా మిస్ నైనా దగ్గరకు జారుకున్నాడు. ఇంతలో గలగల మంటూ నల్ల గడ్డాలాయన తన మంది మార్బలంతో వచ్చి పడ్డారు. మాకు నిలబడే చోటు లేదు. బయటికి తప్పుకున్నాము.

"నైనా ఎలాంటిపిల్లనుకున్నావ్?" అదిగాడు విక్టర్. "పిరికెంట నడుస్తుంటే" తలే పిల్లలే? అలాంటి అమ్మాయిని ఎక్కడా చూచి ఉండవు...ఇప్పుడు అమేనేజరుగా డంటే నాకేం భయంలేదు ఎప్పుడైనాసరే నైనా దగ్గరికి నిర్భయంగా వెళ్ళగలను" అన్నాడు చాటంత మొఖం చేసుకొని రోమ్ములు విదుచుకుంటు.

"ఇంతకీ నీకోలుసంచిసంగతేమిటి?కంప్లెయింటు ఎదేకావా?" అన్నాను ఒక కంట అతన్ని చూస్తూ.

"సంచా!...ప్చ్!... దాని దేముందిలే ఈ సాయింత్రం నైనా దగ్గరకెళ్ళి చెప్తాలే," అన్నాడు.

తర్వాత మూడు వారాలదాకా విక్టర్ కన బడలేదు.

ఒకరోజున ఏదో పనిమీద మేనేజర్ను చూడటం తటస్థించింది. ఆయన చాల దిగాలుగా ఉన్నాడు.

"ఏమిటి విశేషం? ఎందుకలా చింతాక్రాంతులై ఉన్నారు? నిజాయితీ కాదం మళ్ళీ తంత్రిందులైనదా?" అన్నాను పరామర్శిస్తూ.

"అబ్బే! అదేమిగాదు. నిజాయితీలో ఏమీ లోపంలేదు... ఆ ... మీ మిత్రుడు క్షేమమేనా? చిలిపి మనిషి.. అసలు సంగతి అదిగాడు. మనుష్యులు ఎదుటి వ్యక్తులను ఎందుకు ఎత్తసిందరో అర్థంగాదు. పోయిన వస్తువులకోసం ఎందుకు వాకబుచేయరు? మా ఆఫీసనేది ఒకటుందని తెలుసుగదా! మానవుంతా నీతి నిజాయితీ లేనివారని వాళ్ళ అనుమానం. ఉత్తచెత్త మనుష్యులు బూజుపట్టిన భావాలు ..అంతెందుకు? ఇది చూడండి ..నెల రోజులనుంచి ఈ లోలు సంచి ఇక్కడ ఎదీ ఏడుస్తున్నది...ఈ పేరు చూడండి. "పి. యస్"...గాడెవాడో ఇంత వరకూ ఎత్తాలేదు. ఉత్త మనలిపీనుగ అయి ఉండాలి! సందేహాల శంకరయ్య!!

నాకు నవ్వు ఆగలేదు.

ఎందుకనా నవ్వుతారు. నాకు పిచ్చి ఎక్కిందను కుంటున్నారా?

ఆ సంచీ నాధుడు నాకు తెలుసు.

తెలుసా? ఆశ్చర్యంగా చూడాడు. చూస్తే మీకు దాని విచిత్రమైన మిత్రులున్నట్లున్నదే! ఒకడు రోజూ ఎదో పోయిందంటూ వస్తాడు? మరొకడు పోతే పోయింది పీడాకారం వదిలిందన్నట్లు కూర్చుంటాడు?...దాల తమాషా మనుష్యులు. . కాపీ ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి... మరేం అనుకోకండి... మీరు మీ సమస్తం పోగొట్టు కొనండి. కాపీ మా ఆఫీసును మాత్రం మర్చిపోకండి"...అన్నారు.

నేను వెంటనే విక్టరుకు ఫోనుచేసాను. మర్నాడు సాయింత్రం మిస్ నైనా కనబడింది. ఆఫీసునుంచి ఇంటికెళ్తున్నది. చేతిలో విక్టర్ పోగొట్టుకున్న తోలుసంచీ ఉంది. నేను ఆశ్చర్యంగా చూచాను.

"నా తర్ఫున తరపున నేనే సంతకంచేసి తీసుకెళ్తున్నాను" అంటే నవ్వుతూ.

కళాజ్యోతి

సచిత్ర మాసపత్రిక. 1966 ఫిబ్రవరికి— రెండవ సంపుటి. రెండవ సంచిక • సంపాదకులు శ్రీ జి. ఎన్. ఆర్.

"జీవన డురి" అనే సీరియలు, ఒక కథ, చలనచిత్ర వార్తలు, రెండు వ్యాసాలు, చిత్రాలు వున్నాయి.

వెల: విడిప్రతి 25 పైసలు.

కళాజ్యోతి, అప్టల్‌గంజ్, హైద్రాబాద్-12.

సమగ్ర ఆంధ్రసాహిత్యం

(5 వ పేజీ తరువాయి)

రచనలు చేశారు. వారుచెప్పిన సత్యాలు కొన్ని ఈనాటి జీవితానికి కూడా వర్తిస్తాయి, ఉదాహరణకు, భాస్కర శతకంలోని "దక్షత లేని యింటికి వదార్థము పేరొకచోటినుండి వేలతులు వచ్చుచుండిన బలాయనమైనను,తల్లగాదు" అన్నమాట ఈనాడు మనదేశానికి అక్షరాలా వర్తించదా? ఏనాటికైనా సీతులు చెప్పుకోదలిస్తే సాహిత్యం నుంచి ఉదహరించటానికి శతక వాఙ్మయం పనికివచ్చినట్టు ఇత

సాహితీస్రవంతి

మతిమరుపు

మూలం : బోరిస్ ప్రివలోవ్

అనువాదం : శ్రీ కాజ సుబ్బారావు

ఈ విశాల విశ్వంలో ఏ వస్తువునూ ఎప్పుడూ పోగొట్టకోనని వ్యక్తి ఎవరైనా ఉన్నాడా అని కంచు కాగడాపెట్టి వెతికితే, కూటికి కోటికి ఒకరు కనబడితే, వాణ్ణి వస్తు ప్రదర్శనశాలలో పెట్టవచ్చు. ఎవరు ఏమైనా నా మిత్రుడు లెఫ్టెనెంట్ విక్టర్ స్కామికిన్ మాత్రము అలాంటివాడు కాడు. అతి సామాన్యుడు. అందుచేత మేమిద్దరం బస్సు దిగగానే "సీతోలుసంచి ఎక్కడ ?"అని అడిగాను.

విక్టర్ తెల్లబోయి తనచుట్టు తేరపార జూశాడు .బుర్రగీక్కుంటూ "బస్సులో మర్చి పోయి ఉంటాను" అన్నాడు, హడావుడిగా బస్సువైపు పరుగెత్తుతూ.

"ఓరి మొద్దు ! బస్సు ఎప్పుడోపోయింది. త్వరగా పరుగెత్తి ఆ వెళ్ళే ట్రామునుపట్టుకో ఆ బస్సేమో చుట్టు ప్రదక్షిణం కొట్టూ వెళ్తుంది. ఈ ట్రామేమో దగ్గర దోవనపోయి తారిలోనే దాపేస్తుంది బస్సును. స్టేషన్‌దగ్గర దిగితే బస్సును పట్టుకోవచ్చు. సీసంచీదొరుకు తుంది, అన్నాను అతన్ని తొందర చేస్తూ: నేను ఇక్కడే ప్రక్క పార్కులో ఉంటాను. త్వరగా వచ్చేయ్" హెచ్చరించాను అతను వెళ్తుంటే.

ట్రామ్‌లోకి ఎగిరి దూకాడు విక్టర్.

ఇరవై నిమిషాల నిరీక్షణ తర్వాత మరొక ట్రామ్‌లోనుంచి దిగి నుడుగు దెల్ప లతో వచ్చాడు విక్టర్.

"దొరికిందా?"

"దొరక్క దాక్కుంటుందా ? కన్డక్టేషను దగ్గరే పట్టేశాను బస్సును. కండక్టర్ నిరక్షితంగా దాచి ఉంచాడు. నా పేరు గట్రా వరిచుచుకొని ఇచ్చేశాడు. వెంటనే ఇటొచ్చేట్రాం ఎక్కి వచ్చి వడ్డాను" అన్నాడు చేతిగుడ్డతోముఖం తుడుచుకుంటూ,

"ఇంతకీ సుంచి ఏది?

విక్టర్‌గుడ్లు మిటకరించాడు, బుజాలు ఎగరవేశాడు. ఖాళీచేతులు తిప్పుతూ ఏది? ఎక్కడ పారేశాను మళ్ళా?...కొంపదీసి ట్రాంలోనే వదలి రాలేదుగదా ! గొణిగాడు,

తలే తలే ఇంతకీ నీ బుర్రను ఎక్కడ తాకట్టు పెట్టా ?"

విక్టరుకు ఏమి చెప్పాలో తోచలేదు. మెల్లగా నవ్వాడు.

నేను చెప్తే నమ్మవుగానీ నంచివగ్గర ఉంచుకుని గూడా, పోయిన వస్తువులు దొరకే ఆఫీసును గూర్చే ఆలోచిస్తున్నాను. నీకు తెలుగుగా పోయిన వస్తువులు అక్కడ దొరుకుతాయని !... సరే అక్కడికిపోదాం నడ... అన్నాడు,

ఈ ప్రదారం ఎప్పట్నించి సాగిందావు ? మొత్తానికి మంచి ఉద్యోగమే సంపాదిందావు! జీతం ఏమిస్తారేమిటి?" అన్నాను హేళనగా.

అనవసరంగా వాగక అర్జెంటుగా ఎద, అంతానీకే అర్థమవుతుంది అక్కడకుపోయిన తర్వాత" అన్నాడు.

ఆఫీసు గుమ్మం దగ్గరకుచేరగానే హటాత్తుగా ఆగిపోయాడు మా మిత్రుడు.

"ఏమైంది ? ఎందుకుఆగావు ?"అన్నాను.

"దూరు...మరేమో ..మరి ..నేను ... ఇక్కడే ఉంటాను. ఆహ...కాదు...రెండు నిమిషాల తర్వాత వస్తాను..."మాటలు ధారాళంగా రావటానికి ఇంకుతున్నాయి.

"ఏమిటదంతా ? ఎందుకు సందేహిస్తావు?" అన్నాను.

"దానికంతా ఒక కథ ఉందిలే...తర్వాత చెప్తానుగా...ముందు నువ్వు పోయి వస ఏట్టలా బాగే ఒక లావుపాటి పెద్దమనిషి అక్కడే ఉన్నాడేమో చూడు...వాడి నెత్తి మీద ఒక ఎషియన్ టోపీగూడాఉంటుంది... చూచి, వెంటనే నాతో చెప్పెయ్...

"ఎందుకు?"

"నా బొందకు" తలకాయ కొట్టుకున్నాడు తర్వాత చోరణి మార్చి "మా బాబుగా, నీకు పనంచేస్తా, చెప్పిన పని చేస్తావుగా ... తర్వాత అంతా చెప్తానుగా ... "బ్రతిమి లాడటం మొదలు పెట్టాడు.

నేను మెల్లగా లోపలికి వెళ్ళాను. అది ఒక చిన్న లాబీ. అక్కడనుంచి ఎదురుగా ఉన్న స్టోరు గదిలోకి తొంగి చూచాను. కళ్లు తిగేల్ మన్నాయి, చారడేసికళ్ళు, చెప్పుల మీదకు దూకుతున్న మెత్తని జుత్తుగల ఒక చక్కని ఛక్కి. అప్సరసలా కూర్చొని ఉంది ఒక టేబుల్ ముందు. ఆ మె ప్రక్కనే గొడుగులు, రంగురంగుల ప్లాస్టిక్ రెయిన్ కోట్లు, తడికి రడవని టోపీలు-పెద్ద కొండలా పరున్నాయి. ట్రాం కండక్టరు గారోలు మరొక మహిళ, మరికొన్ని రకాల వస్తువులను తానిలా ప్రకారం అందచేస్తు న్నది ఆ అప్సరసకు.

"చూడండి, ఆ చిన్న వర్షానికే ఎన్ని వచ్చి పడ్డాయో! గురువారం కురిసినవర్షానికి రికార్డు మించినదనుకోండి. ఎనిమిది గొడుగులు. అయిదు వానకోట్లు....." చెప్పుతెల్లున్నది ఆమె.

నేను లోపలికి పోవటానికి ప్రయత్నించ లేదు. "పొంచి వీక్షించు" అనే సామెతను అచరణలో పెట్టాను. ఆ లావుపాటి వ్యక్తి ఎక్కడున్నాడో కనబడటం లేదు...ఓర్పు... క్షమ— ఎవరో ఆ అందమైన యువతి బల్ల దగ్గరకు వచ్చాడు ఇంతలో.....

అతను బక్క పల్చగా ఉన్నాడు. కళ్ళకు జోడు చేతిలో ఒక పెద్ద పుస్తకం.

అవును ఇదే నేను పోగొట్టుకున్న పుస్తకం. చూడండి. దీని రచయిత ఆటోగ్రాఫ్‌గూడా ఉన్నది. అన్నాడు యువకుడు.

ఆమె చూచింది పుస్తకాన్ని, తిరగేసి బోర్లేసి వరీక్షించింది. ఆ తర్వాత పెద్దగా నవ్వింది. ఆ నవ్వులో కృతి కల్పింది ట్రాం కండక్టర్ యువకుడు తెల్లబోయాడు.

"చాల తమాషాగా ఉంది ఈ ఆటోగ్రాఫ్! ఎలా సంపాదింప గలిగారు?" అడిగింది యువతి.

మధ్య మధ్య కళ్ళ ద్వారాలను సరిచేసు కుంటూ చెప్పటం మొదలు పెట్టాడు యువకుడు. "మా కాలేజీలోజరిగినసాంస్కృతిక సభలకు ఆ రచయితగారినిగూడా ఆహ్వానించాము. మీకు తెలుసనుకుంటాను. ఆయన కథక చక్రవర్తి అని... ఇంకేం ? విద్యార్థులంతా పుస్తకాల పాలుకు ఎగబడి దొరికిన మటుకు ఆయన రాసిన పుస్తకాలను కొనేశారు. నిజానికిఅదొక సరదా. .ఏమంటారు? ఒక రచయిత రాసిన పుస్తకం మీదనే అతని సంతకం తీసుకోడం... ఏమంటారు ?..."

తల తీరగా పెట్టి కళ్ళద్దాలగుండా చూచాడు ఆమెకేసి. ఆమె కాదన లేదు.

"ఆయన చాల సరిధా మనిషి. మేము రాసిన చెత్తకథలన్నీ ఓపికతో విన్నాడు. తను రాసిన కథలలోని విశేషాలను వ్యక్త పరిచాడు. మే మడిగిన చచ్చు ప్రశ్నలన్నిటికీ విసుగు లేకుండా సమాధానాలు చెప్పాడు. ఆ తర్వాత ఆటోగ్రాఫ్‌ల కోసం ఆయన వెంట బడ్డాము. తీరా చూస్తే ఆయన రాసిన పుస్తకం నా దగ్గర ఒక్కటి గూడా లేదు, నా మీద నాకు కోపం వచ్చింది. తిట్టుకున్నాను, తర్వాత ఒక ఉపాయం తట్టింది. ఆయన సంతకం చేస్తున్నప్పుడు పుస్తకం చూడడం లేదు, తనముందు పెట్టిన పుస్తకంలో బరబరా గీకేస్తున్నాడు.

ఇదే అదను అనుకున్నాను. టాల్‌స్టాయ్ రాసిన ఈ పుస్తకాన్ని ఆయన ముందు పెట్టాను, ఆయన మాట్లాడకుండా సంతకం చేశాడు. చూడండి ఏం రాశాడో ? "మన సమావేశం జ్ఞాపకచిహ్నంగా" ఏ మంటారు..."

బస్సుకండక్టర్ నిజమే నన్నట్లు తలూపి "ఏల్లా చేశ్వటు" అన్నది.

"కావచ్చు. కానీ ఆ పరిస్థితిలో అంతకంటే బుర్ర పనిచేయలేదు ఆ పుస్తకాన్ని బస్సులో మర్చిపోయాను, మీ ఆఫీసుఉండబట్టి సరిపోయిందిగాని, లేకపోతే ఈ అమూల్యమైన ఆటోగ్రాఫ్ నాకు దక్కేదిగాదు." అన్నాడు.

ఈలోగా ఆమె ఆ అమూల్యమైన ఆటోగ్రాఫ్‌ను ఏదేపదేపరీక్షించటంమొదలుపెట్టింది.

"కానీ నీవు చెప్పినంత రేటతెల్లంగా లేదు అసలువిషయం" అన్నది ఆమె,

యువకుడు బిత్తరపోయాడు. "మరైతే ఈ పుస్తకం నాది కాదంటారా?" అన్నాడు యువకుడు కళ్ళద్దాలను సవరించుకుంటూ.

"అబ్బే! అంతమాటంటానా? పుస్తకం మీదే...సందేహంలేదు..."ఆమె నవ్వింది. "కాని ఒక్కటి గ్రహించారా? ఆయన సంతకం చేస్తున్నపుడు ఈ పుస్తకం ఆయన రాసింది కాదనిగూడా తెలుసు" అన్నది.

"తెలుసా? ఎలా?"విస్తుబోయాడు విద్యార్థి.

"మీ పాఠం మీకే అప్పగించాడు" అన్నది ఆమె అతన్నిచూస్తూ. "మీ సాంస్కృతి కోత్సవాలు ఎప్పుడు జరిగాయి" అడిగింది,

"మార్చి ముప్పయి"

"ఈ ఆటోగ్రాఫ్ క్రింద తేదీ చూడండి. ఏప్రిల్ ఒకటి ! ఏమంటారు ? దాని క్రింద గీటు కూడా గీశాడు. చూశారా ?"

అతని ముఖం ట్రాఫిక్ దీపంలా వెలిగింది. ఎరుపు ఆకుపచ్చ .....

"నిజమే మీరు అన్నదే నిజం... నేను గమనించనే లేదు సుమండి .... బలే ఎర్రి కొట్టించాడు... వస్తా. నమస్తే." అతను వెనక్కు చూడకుండా విమానంలా వీధిలోకి దూసుకెళ్ళాడు.

మిస్ నైనా - అంటే ఆ అందమైన యువతి, బస్సు కండక్టరు వగలబడి నవ్వుతుంటే నేను కొంగలా మెడసాచి లోపలికి చూచాను. 'అక్కడ విక్టరు చెప్పిన లావుపాటి వ్యక్తి లేడు. అంతేగాదు, అసలు మొగవాడంటూ, లావుగాని వన్నంగాని, ఎవరూ లేరు. చూచిన విషయం విక్టరుతో చెప్పాను.

"ఇంతసేపునుంచి యేం చేస్తున్నావు ? ఆమెతో బాతాఖానీ కొట్టున్నావా?" అన్నాడు అనుమానంగా.

అరోజు నా మిత్రుడెందుకో చాల వింతగా ప్రవర్తిస్తున్నాడు. అతని వాలకం అదొక విధంగా ఉంది,

"అదేమీకాదు. సమయంకోసం చూస్తున్నాను. నీవు చెప్పిన టోండాం లేకు" అన్నాను.

మేము మెల్లగా లోపలికి ప్రవేశించాం. ఆశ్చర్యం! బస్సు కండక్టరుతో విక్టర్ చెప్పిన లావుపాటి మనిషి ఏదో మాట్లాడుతున్నాడు. తలమీద ఏషియన్ టోపీ గూడా వుంది, విక్టర్ వెనుకవారు వెనుకనే పారిపోవటానికి ప్రయత్నించాడు. కానీ ఆ టోండాం, మిస్ నైనా అనుమానంగా ఉంది మీ స్నేహితుడంటే. నిజంగా పోయినవో లేవో ఆయనకే తెలియాలి. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఏంపోగొట్టుకున్నారు ? ఏం వెదుకుతున్నారు ? అదే అర్థంకావటంలేదు,"

"ఇది వరకు ఏమేమి పోగొట్టుకున్నారో నాకు తెలియదు. కానీ ఈ రోజు అతను తోలునంచీ పోగొట్టుకున్నమాట నిజం" అన్నాను.

మేనేజరు చేతిగుడ్డతో ముఖం తుడుచుకున్నాడు, ఫాన్ వేగం హెచ్చించాడు

"నాకు మతి భ్రమిస్తున్నట్లుంది" గొణిగాడు మేనేజరు.

"అంటే. మిగతా వస్తువులుగూడా నిజంగానే పోయినవన్న మాటేగా !...ఆ గొడుగులు, సంచులు, కుక్క...ఏమిటో నాకంతా అయోమయంగా ఉంది. మానవనైజం చాల వివరీతంగా కనబడుతున్నది. మనుషులమీద నమ్మకం సన్నగిల్లుతోంది...చూడండి ఈ అంశెలు... మనుష్యుల్లో నిజాయితీ నెలనెలకు, యేడాది యేడాదికి అంచల వారీగా ఎలాపెరిగిపోతున్నదో ! కానీ ఇప్పుడు హటాత్తుగా ఎంత దిగజారిపోయింది ! ఇందులో ఏదో కిటుకు ఉంది... నేను నమ్మను . నమ్మనంటే నమ్మను... దయచేసి ఒక్కమాట మీ మిత్రుడ్ని ఇలా పిలవండి....."

నేను మొయిన్ ఆఫీసులోకి వెళ్ళాను మిస్‌నైనా ప్రక్కనే విక్టర్ కూర్చొని ఉన్నాడు. నన్ను చూడగానే ఏదో తప్పుచేసిన వాళ్ళలా ముఖాలు పెట్టాడు. తడబడ్డాడు. విక్టర్ కంగారుగా లేచి మిస్ నైనాకు దూరముగా జరిగాడు, మేనేజరు ఏలుస్తున్నాడని అతనితో చెప్పాను.

అదీ మన మంచికే వెళ్ళరాండి." ప్రోత్సహించింది, మిస్‌నైనా. "ఆయన చాల మంచివాడు. కరుణా హృదయుడు." అన్నది. నన్ను చూస్తూ, మీ మిత్రుడు నాకు అంతా చెప్పాడు. పాపం ! ఇదివరకే చెప్పాలని శతవిధాల ప్రయత్నించారట. కానీ మేనే

(మిగతా 6 వ పేజీలో)

వ్యంగ్య రచన

స్వయంవరం

—శ్రీ పేర్వారం జగన్నాథం

స్వామీ !
ఈ మగడు నాకొద్దు
పీడనలే తుమ్మమొద్దు,
గడ్డం మీసాలకన్న
గడ్డపారలే కాస్తసయం
భరించడం మహాకష్టం
పీడికి దొమ్మరి గుడిసెలే మరీఇష్టం,
బలవంతంగా తాళికట్టించకు
ఇదేరాత్రి నా ప్రాణం గుటుక్కు,
పీడివల్ల సంతానం పెంచకు
ఈ వంశాన్ని మరోతరం పొడిగించకు
నారదుడు చెప్పగా విన్నాను నిన్న
పీడి ఆయుర్దాయం రేపటితో –
నిండుమున్న.

పీడా సత్యవంతుడు కాదు
అందుకే నేను సావిత్రిని కాలేను
యముడు మునుపటంత
ధర్మరాజు కాడు.
మగడి ప్రాణాలు మళ్ళీ ఇవ్వడానికి
తెగించి వెంటబడితినా
యముడితో లేచిపోయిందంటుందిలోకం
అదంతా బొట్ ఆఫ్ దేట్
కాకాంతికులు చెప్పిందే కరెక్టు
మే పసలే పిల్లీ, ఎలుకల వర్గులు
మా ఇద్దరికి గిట్టదు
అగ్గిపై గుగ్గిలం వేసినట్లు.
అమ్మయ్యో! పీడికో సంపర్కం–
కుదరదు

వంటింట్లో కోడి పిల్ల తర్కం సాగదు.
అవిగో! బాజాబజంత్రీలు వలకడంలేదు
బరేని కుండలు పగిలిపోయాయి–
చూడు

బాబూ! బ్రతికియుండిన
శుభములు బడయవచ్చు
ఈ పెళ్ళి ఎట్లాగో తప్పించు!
మూఢాలు వెళ్ళగానే
స్వయంవరం చాటించు.

సమగ్ర ఆంధ్ర సాహిత్యం తొమ్మిదవ సంపుటం ఆరవీటి రాజులయుగం

ఆరుద్ర రచన :

1543 నుంచి 1646 దాకా నిడదవోలు ఈ యుగం కాలంకు రచయితలను అనేకమందిని ఆరుద్రగారు ఈ సంపుటిలో మనకు పరిచయంచేశారు. వీరిలో విఖ్యాతులైన కవులు చాలా కొద్దిమంది.ఈనాటికి ప్రఖ్యాతం గానిలిచిన గ్రంథాలు కూడా చాలా తక్కువే, అయినా ఇది బొత్తిగా వీడుకాదు. ఈ యుగానికిచెందిన సాహిత్య ధోరణులు కొన్నితెలుసుకోదగినవి. ఈయుగంలో రచనా వైవిధ్యంతో బాటు కొన్నికొత్తసాహిత్య ప్రక్రియలుకూడా జరిగాయి. చిత్ర కవిత్వము, ద్వ్యర్థి రచనలూ ప్రబంధాలూ, యక్షగానాలూ, వీధి నాటకాలూ, శతకాలూ, లక్షణ గ్రంథాలూ, వివిధ కవుల పద్యాల క్రోడీకరణలూ, స్థల పురాణాలూ, సంస్కృత రచనలకు అనువాదాలూ మొదలైన సాహిత్య రూపాలన్నీ ఈ యుగంలో వెల్లివిరియటమేగాక నాటకాలూ, పాఠ సాహిత్యం మీద వ్యాఖ్యాన గ్రంథాలూ, చరిత్ర రచనలూ లాటి కొత్తరూపాలు అవతరించాయి.

ఈ యుగంలో పోతనగారి భాగవతం బాగా ప్రచారమై ఉండాలి. అందుకే చాల భాగవతాలు అవతరించాయి. ఇటువంటి "ఉపసాహిత్యం" ఇంతకు పూర్వం లేదేమో, అయితే ఉపసాహిత్యం అసలు సాహిత్యానికి తీసికట్టుగానే ఉంటుంది. ఐనా అసలు సాహిత్యాన్ని "అందుకో" లేనివాళ్లు దీన్ని ఆదరిస్తారు.విద్యార్థులు "నోట్సు"చదివి ప్యాసు మార్కులు తెచ్చుకున్నట్టు ఒక్కచేతి మీదిగా రెండు చాల భాగవతాలు రానిన కోనేరు నాథుడు చాలాసాధారణమైన కవి,

హిందూ ముసల్మాను రాజ్యాల మధ్య పర్షణలు సాహిత్యంలో కొన్ని ప్రభావాలను కలిగించాయి. "సాంబోపాఖ్యానం"లో ముస్లిముల ఆచారాల ప్రశక్తి ఉన్నది. అక్కరాజు వెంకటకవి చేసిన "కాశుండకాపోనాదంతో" "మోసపుపారిచేరిపులమాశనవళ్ళమొందగా నగున్" వంటి భావం శివాజీ అవలంబించినదే. ఈనీతి భారత యుద్ధంలో అమరుగిరిగనేదేనని వెంకటకవి అన్నప్పటికీ. భారత యుద్ధంలో అశ్వత్థామ ఉప పాండవులను చంపిన విధానం అధర్మమైనదిగానే కనబడింది. అదే మొగలు సామ్రాజ్యకాలం నాటికి యుద్ధనీతిగా మారి పుస్తకాలెక్కింది.

ఏకామ్రనాథుడు "ప్రతాపచరిత్ర" రాశాడు. వాస్తవ చరిత్ర రాయటానికి కూడా సంప్రదాయం అవసరం అటువంటి సంప్రదాయం మనదేశంలో లేదు. కొందరు అరిచిన్న సంఘటనను కూడా ఉన్న దున్నట్టు చెప్పలేదు. ఏకామ్రనాథుడి"ప్రతాపచరిత్ర"లో కూడాకల్పనశక్తిగా ఉండవచ్చు. అందులోని కొన్ని అబద్ధాలను ఆరుద్రగారు ఐయట పెట్టారు. నిరియాల దేవిని కడకవల్లకుడు ప్రధాన కారణం. అయితే చాదస్తపు బూతు కోసమే బూతు రాశాడని పించదు. అతని బూతులో నీతి ఉంది. శవ భిషలు లేకుండా సత్యాన్ని సూటిగా చెప్పే గుణం ఉంది, చాదస్త వాస్తవ దృక్పథం గలవాడు. ఇప్పటికీ చదివితే రామాయణ భారతాలు చదవమంటారు.డబ్బుకోసం ఎవడి పేరన్నా చెప్పి పద్యం చదవ మంటాడు. ఏమీ ఇయ్యనివాడిమీద పద్యం చదవటం నాయక లక్షణంటాడు. అయిన భార్యతో కలిసి రోజూ భోంచెయ్యటమే పనవిభవ మంటాడు. అతని వాస్తవ దృష్టిలో గగన సౌధ నిర్మాణం కనబడదు.

బద్దరాజు పెదరామన్న వ్యావహారిక భాషలో వ్రాసిన రామన పాండవీయవ్యాఖ్య యీ యుగానికి చెందిన గొప్ప గ్రంథం. తెలుగు సాహిత్యంలో కొత్తరకం రచన కూడాను దీన్ని ఈ కాలపు కసాయి పండితులు కృతక భాషలోకి మార్చి ప్రచురించటం మహాదారుణం. పెదరామన్న బాటలోనే హరిశ్చంద్రనియోపాఖ్యానికి వ్యావహారికంలో వ్యాఖ్య రాసిన చిత్రకవి అసంతృప్తుకూడా ప్రశంసార్హుడు. దీన్నికూడా పండితులు బరబులేసి పెట్టారట.

రామన్న, అనంతయ్యలు తెలుగు సాహిత్యంపైన చేసిన వ్యాఖ్యలవంటివి రచనలకు కొత్తజీవం పోస్తాయి. కాలిదాసంతటివాడికే సంజీవనీ వ్యాఖ్య కొత్త ప్రాణం పోసిందిగదా.

మాదన వెంకయ్యలాంటి శతక కర్తలమ గురించి ఆరుద్రగారన్న మాటలలో కొంత సత్యం ఉన్నది. శతక కర్తలు "తమ వ్యక్తిగతమైన భావాలూ, బాధలూ ప్రకటించుకొనడానికి అలంబనం కావటమే గాక, వాళ్ళు ప్రజాదాహ్యాన్నికి మరింత సన్నిహితులుగా రచనలు చేయగలిగారు. ప్రబంధకవులు ఎంత గొప్ప కవిత్వం రాసినా శతక కవులంతగా ప్రజా ప్రతినిధులు కాలేరు. అంతేగాక శతకకవులు సమాజ క్షేమాన్ని చాలా హెచ్చుగా పాటించి

(మిగతా 6 వ పేజీలో)

చార్మినార్
నూరుకోట్ల
100,000,000
మేరను
దాటింది

భారత దేశములో ముందెన్నడూ
లేనంత మొత్తంలో అమ్మకము



ఒకసారి ఆలోచించండి: నూరు కోట్లు. అంటే పది లక్షలు వెయ్యి సార్లు అందుకనే ప్రతి నెలా ఎక్కువ చార్మినార్ సిగరెట్లు కాల్చబడుతున్నాయి. అంటే, ప్రతి రోజు 33,333,333 సిగరెట్లు కాల్చ బడుతున్నాయన్నమాట. ఏ యితర రెండు రకాల సిగరెట్ల అమ్మకపు మొత్తాలు కలిపినా యింత మొత్తముకాదు. అందులో ఆశ్చర్యంలేదు. కారణం, చక్కని వాసన కలిగి వుండడంలో చార్మినార్‌తో మరే ఇతర సిగరెట్లు సాటికాదు. అద్వితీయమైన రుచికి, దేశమంతటా ప్రజా మన్ననకు కూడా యిది సాటిలేనిది.

అద్వితీయమైనది చార్మినార్—ఇండియాలో ఘనత వహించిన సిగరెట్!

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్
భారత దేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు

CMVS-41 TB

సినిమా

గీతాంజలివారి 'ఫరార్'లో అనిల్ ఛటర్జీ, షబ్నమ్.

ఫరార్

హత్యోదంతం నగంత్రేమాయణంగా రెండో జగం హత్యా పరోధనాయణంగావుంటుంది.

* * *

శంకర్రావ్ పేరు మోసిన రౌడీలముఠాకు చెందిన శేఖర్ ఒకసారి బాకుదెబ్బ తింటాడు. ఆస్పత్రి తర్వాత యింటికి వెళ్ళుతున్న వాకాడలోని ఆ ఏ సర్ శంకర్ (అనిల్ ఛటర్జీ) అతన్ని కాపాడి యింటికి తీసుకొచ్చి వైద్యసహాయం చేయిస్తాడు.

ఈసంగతి చెప్పేందుకువెళ్ళిన శంకర్‌కు శేఖర్ చెల్లెలు నీలా (షబ్నమ్) మొదట, తన అన్నలాంటి బాపతే ననుకొని గౌరవించదు. ఆ తర్వాత ఆమె పశ్చాత్తాపం శంకర్‌పై ప్రణయరూపం మారుతుంది.

కథకొంగ బంగారు రచాణాలో దోచ్చడు మని శేఖర్ చెల్లెల్ని కోరగా ఆమె నిరాకరిస్తుంది. అయితే శంకర్ ప్రాణాలకు ముప్పు వస్తుందన్న స్థితిలో అంగీకరిస్తుంది. నెరవేరుస్తుంది.

ఇది తరువాత తెలుసుకొన్న శంకర్‌కు శేఖర్‌కు మాటామాటా వస్తుంది. పోట్లాటలో రివాల్వర్ ప్రేలి శేఖర్ చనిపోతాడు. తనపై నేరం వస్తుందన్న భయంకొద్దీ శంకర్ కొన్నాళ్ళు "ఫరార్"లో వుంటాడు.

హత్యా సమయంలో తలుపు సందునుండి అంతా చూస్తున్న క్షురవాడు డాకూ (రాజా) కోర్టువారికి రివాల్వర్ ప్రేలుడుపై అంతావివరింగా శంకర్ నిర్దోషి కావడం, నీలా శంకర్‌ల వివాహం అంతా మామూలే!

* * *

మామూలు సాంఘిక చిత్రాలు దొరతిలో పడచిన ఈ చిత్రంలో "డాకూ"గా రాజా నటన బాగుంది. నూతన నటి షబ్నమ్ పరవాలేదు. అందంగా కనిపించింది. పోలీస్ ఆఫీసర్‌గా బలరాజ్‌సహానీ కూడా - ఇటువంటి వేషం ఇదే మొదలనుకుంటాను, బాగా నటించి అలాంటి పాత్రలు తనకు అసాధ్యమేమీ కాదనిపించారు,

రెండుమూడు పాటలు బాగున్నాయి.

—యశోధర

వరంగల్‌లో సంగీతోత్సవాలు

ఏలూరు, ఫిబ్రవరి 25

ఆంధ్రప్రదేశ్ సంగీతసభల సమాఖ్యవారు వరంగల్‌లో మార్చి 17 నుండి 19 వ తేదీ వరకు జరుపబోవు సంగీతోత్సవ సందర్భములో గాత్రంలోను, వయోలిన్‌లోను సంగీత పోటీలు నిర్వహిస్తారు సంగీతం వృత్తిగా లేనివారూ 20-2-66 తేదీకి 25సంవత్సరములు మించనివారూ అయినా ఆంధ్ర ప్రదేశ్‌లోని స్త్రీ పురుషులందరూ పోటీలో పాల్గొనుటకు అర్హులు. పోటీలలో ప్రథమ బహుమతి రూ 150 విలువగలది. ద్వితీయ బహుమతి రూ 100 విలువగలది, ఇవ్వబడతాయి. దరఖాస్తులు చేరుటకు 10-3-66 తేదీ చివరి రోజు. ఇతర వివరములకు "ఆంధ్రప్రదేశ సంగీత సభల సమాఖ్య, కార్యదర్శి, ఏలూరు వారివలన తెలుసుకొనగలరు.

సంగీతోత్సవాలు

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడెమీ, ఆంధ్ర ప్రదేశ్ సంగీత సభల సమాఖ్య (విజయవాడ,) సమిష్టి ఆధ్వర్యం క్రింద శ్రీ నటరాజ గాన కళా సమితి, (వరంగల్లు) వారి అధిపత్య సహకారములతో, వరంగల్లులో మార్చి 17 నుండి 20 వ తేదీవరకు సంగీతోత్సవము జరుగుతుంది. ఈ ఉత్సవమునకు సుప్రసిద్ధ గాయకులు శ్రీ శ్రీపాద పినాకపాణిగారు అధ్యక్షత వహిస్తారు. ఈ ఉత్సవ కార్యక్రమాలలో ఆంధ్ర ప్రదేశ్‌లోని అగ్రశ్రేణి సంగీత విద్వాంసులుపాల్గొంటారు. సర్వశ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ, షేక్ చినమౌలాసాహెబ్ (నాదస్వరం) ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, మూరెళ్ళ కేశవరావు (వాయులీనం) ఉప్పలపాటి అంకయ్య, అయ్యగారి సోమేశ్వరరావు (వీణ), కుమారి శ్రీరంగం గోపాలరత్నం పాట కచ్చేరీ చేస్తారు. అన్నవరపు రామస్వామి, కొటిపల్లి ప్రకాశరావు, తిరువతి పొన్నారావు, నల్లాని చక్రవర్తుల కృష్ణమాచార్యులు, నూరి శ్రీనివాసశర్మ, ప్రభృతులు వయోలిన్ వాయిస్తారు. సర్వశ్రీ దండమూడి రామమోహనరావు, కొలంకి వెంకటరాజు, తిరువతి రామానుజసూరి, వి. కమలాకరరావు, ఎస్. బి. రమణ, ఎల్లా వెంకటేశ్వరావు గార్లు మృదంగం వాయిస్తారు.

చలనచిత్ర కళకు ఉత్తమస్థాయి రూపురేఖలు తీర్చిదిద్దిన భావుకుడు బిమల్ రాయ్

ఆనాటి "న్యూథియేటర్స్" వారి చిత్రాలకు రోజులు. కాసులకోసమే కాకుండా కళకోసం శ్రమించి, కళాత్మకమైన చలనచిత్రాలు అనేకం సృష్టించిన ఎంతో కలకత్తా "న్యూథియేటర్స్" ప్రతిభావంతులైన నటీనటులను, దర్శకులను, సంగీత దర్శకులను సృష్టించినదీ సంస్థ. 1946 ప్రాంతంలో వీరి పతాకక్రింద విడుదలయిన చిత్రం "హంరాహి", కొత్త నటీనటులతో, కొత్త దర్శకునితో, కొత్తరకం కథతో నిర్మించిన చిత్రం యిది అంతకుముందు బెంగాలీలో తీసిన "ఉదయర్ పాథే"కుఇది హిందీనకలు. ధనిక, పేదవర్గాల మధ్య వ్యత్యాసాన్ని ఆనాటి యువకులలోని అభ్యుదయ భావాలకు ఇతివృత్తంగా తీసుకుని. నినాదాలు లేకుండా, కళాత్మకంగా తీసిన మొదటిచిత్రమిది. ఇందులోని సన్నివేశాలను అత్యంత ప్రతిభతో చిత్రించారు దర్శకుడు. ఇందులో మామూలు ప్రణయ సన్నివేశాలకు చోటులేదు. భారతీయ చిత్రాలలో నాయికా నాయకుల మధ్య "ప్లేటోనిక్" ప్రేమను చిత్రించిన చిత్రంగాఇదే కనబడుతుంది. ఈఉత్తమ చిత్రాన్ని తీసిన దర్శకుడు శ్రీ బిమల్‌రాయ్.

శ్రీ రాయ్ దర్శకత్వానికి కొత్తగాని, సినిమా లోకానికి కొత్తకాదు. సుప్రసిద్ధ దర్శకుడుశ్రీబారువా తీసిన దేవదాసుచిత్రానికి కెమెరామన్‌గా పని చేశారు రాయ్. ఆ చిత్రమెంతో విజయం పొందింది. ఈ న్యూథియేటర్స్ సంస్థలో అదివరకే పేరుపొందిన బారువా, దేవకీబోస్, నితిన్‌బోస్‌ల వంటి ఉత్తమ దర్శకుల బాటలో నడిచి, వారి వారసత్వం పుచ్చుకొన్నారు రాయ్. అందుకే మొదటి చిత్రంతోనే ఆయన యావద్భారత ఖ్యాతినార్జించుకున్నారు. ఆ తరువాత "అంజాన్ ఫర్", "మూలే ఆర్మీ" చిత్రాలుతీసి కలకత్తా నుండి బొంబాయికి మకాం మార్చి, "బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్" అనే సంస్థను స్థాపించుకున్నారు.

"దో బీఘాజమీన్"

బొంబాయి సినిమా వాతావరణం వేరైనా బిమల్‌రాయ్ తన చిత్రాలను కళాత్మకంగా తీయడానికి ప్రయత్నించారు. అక్కడ తీసిన "దో బీఘా జమీన్" తిరిగిదేశమంతా సంచలనం రేపింది. ఆయన కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగాయి, ఇటాలియన్ దర్శకుడు "డెసీకా" తీసిన "బైసికల్ తీవ్" వంటి చిత్రాలు మన దేశంలో ప్రదర్శించిన తరువాత, ఇక్కడి భావకులను కొత్త దృక్పథం యేర్పడింది. అటువంటి ప్రభావంతో రాయ్ తీసిన "వాస్తవిక" చిత్రమే "దోబీఘా జమీన్." ప్రేక్షకుల మనసులను పట్టి పిండిన ఈ చిత్రంతో రాయ్ మన దేశంలోని కొద్దిమంది ఉత్తమ దర్శకులలో ఒకరుగా స్థిరపడిపోయారు.

'బిరాజ్ బహూ' 'పరిణీత'

బిమల్‌రాయ్ తీసిన మరొక చిత్రం "బిరాజ్‌బహూ" పేరొందిన కథలకుడు వ్రాసిన ఉత్తమకథలను సినిమా తీయడంలో ఎంత నిజాయితీ, నేర్పుకావాలో నిరూపించారు ఈ దర్శకుడు. శరత్ వ్రాసిన మరొక నవల "పరిణీత"ను కూడా రాయ్ అత్యంత ప్రతిభతో చిత్రించారు. ఆయన చిత్రంగా తీసిన శరత్ నవల "దేవదాసు".

కాబూలీ వాలా

శ్రీ రాయ్ నిర్మించిన చిత్రహారంలో మరొక మణిపూస "కాబూలీ వాలా" రవీంద్రుని కథను ఎంతో నిజాయితీగా, మానవత్వం ఉట్టిపడేలా చిత్రించిన చిత్రమిది, ఇందులోని బాలనటి తన అపూర్వమైన నటనతో ప్రేక్షకుల హృదయాలలో నిలిచిపోతుంది. విమర్శకుల ప్రశంసలనే కాకుండా అంతర్జాతీయ ఖ్యాతిని కూడా ఆర్జించింది.

పరఖ్

ఆయన దర్శకత్వంలో మరొక వైచిత్యం కల చిత్రం "పరఖ్" సున్నితమైనహాస్యంతో వ్యంగ్యాత్మకంగా తీసిన ఈ ఫిల్ము ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించు కున్నది. ఒక అపూర్వ పాత్రతో. చిత్ర సన్నివేశాలలో, సున్నితంగా చిత్రించడం ఒక్క రాయ్‌కే చేతనవునేమో!

'బందినీ''

బందినీ చిత్రంలో బందినీ పాత్ర పోషించిన తీరు అనాదాగాతను చిత్రించిన పోకడ అనుపమానమైనవి, ఇందులోనురాయ్ ప్రతిభ అడుగడుగునా కన్పిస్తుంది. ఆయన లోని సినిమా శిల్పం ఎంత ఉదాత్తమైనదో నిరూపిస్తుంది చిత్రం. సుజాతలో కూడా ఆయన పనితనం చూస్తారు ప్రేక్షకులు, మధుమతిలోని కథ రాయ్ ప్రతిభావ్యుత్పత్తులను ప్రదర్శించుటకు దాంకపోయినా, ఆయనలోని శిల్పాన్ని, సౌందర్య దృష్టిని నిరూపిస్తుంది.

'ప్రేమ పత్ర' 'బేనజీర్'

బిమల్‌రాయ్ నిర్మించిన ఇతర చిత్రాలు "నౌకరీ", "ప్రేమపత్ర" ఉన్నే కహాఁ" బేనజీర్ మొదలైనవి. ఇవికాక ఆయనతీసిన "గౌతమ బుద్ధ" వివేకానంద డాక్యుమెంటరీ చిత్రాలు ఎంతో విశుద్ధమైనవి. మొదటిచిత్రం రాష్ట్రపతి బహుమతి కూడా అందుకున్నది.

బిమల్‌రాయ్‌ది ఎంతో నిశితమైన దృష్టి. ఆయన గొప్ప భావుకుడు. స్రష్ట. ప్రతిభావ్యుత్పత్తి కలిగి. భారతీయ జీవితాన్ని నిజాయితీగా చిత్రించాలనే ఉత్సాహం. సంస్కారం గల దర్శకుడు ఆయన కథలలోని సన్నివేశాలను ఎంతో సహజంగా చిత్రించేవాడు. ఇతి వృత్తంలో కొత్తదనం కనిపించేది. చిత్రంలోని పాత్ర పోషణకు ఎంతో ప్రాముఖ్యత నిచ్చేవాడు కథలోని పాత్రలను రూపకల్పన చేయడంలోఎంతోఉన్నతమైనతనం చూపేవాడు.

అందుకనే ఆయన చిత్రాలు కళాదృష్టిలో ఎంతో పుష్టిశోభను రసవంతంగాను వుంటాయి. ఆయన చిత్రాలలోని పాత్రలు సజీవంగా నిలుస్తాయి. జీవితంలోని తత్వనుభవాలను సహజంగా అనుభవిస్తాయి. నిండు మానవత్వంతో తొణికిసలాడుతాయి. భారతీయ సంస్కృతితో రూపు రేఖలు దిద్దుకొని వుంటాయి.

మహాప్రతిభావంతుడు

ఆయనకళాపిపాసగల వ్యక్తి కావడంచేత చిత్ర నిర్మాణంలోని అన్ని శాఖలలోని పని నిష్ణుడంగా వుండేటట్టు చూచేవారు. అందుకనే ఆయన చిత్రాలు అందాన్ని నింపుకొనేని. చక్కని దాయాగ్రహణంతో, సందర్భోచిత సంగీతంతో నిండి వుండేవి. చిత్రమంతా వున్నత ప్రమాణాలతో నిండి "బిమల్‌రాయ్" ముద్ర వేసుకుని వుండేవి. ఆయన స్వయం ప్రతిభ కలవారు. కనుకఆయన చిత్రాలలోని నటీనటులు కూడా ఎంతగానో రాణించేవారు. ఆయన చిత్రాలు పొందినన్ని బహుమతులు. విమర్శకుల ప్రశంసలు, ఈ మధ్యలో ఏ బొంబాయి నిర్మాతా పొందలేదంటే అతిశయోక్తి కాదు.

ఇంతటి ప్రతిభావంతుడైన నిర్మాత, దర్శకుడు శ్రీ బిమల్‌రాయ్ జనవరి ఎనిమిదవ తేదీన కీర్తిశేషుడయ్యారు. కేవలం వ్యాపార దృష్టిలోనే చిత్రాలు తీసే ఈనాడు కళాహీనమైన చిత్రాలే మనకు బొంబాయినుంచి వస్తున్నాయి.

ఇటువంటి తరుణంలో శ్రీరాయ్ మరణం సినిమా కళకే తీరనిలోటు. మన దేశంలోని చలన చిత్రకళకు రూపురేఖలు దిద్దిన ఉత్తమ దర్శకులలో ఒకరుగా ఆయన పరిగణింపబడతారు.

— తనికెళ్ళ శ్రీరామమూర్తి
(ఫిలింఫాన్ నుండి)

కృష్ణ పాండవీయము"లో దుర్యోధనిగా, కె. ఆర్. విజయ

అన్నపూర్ణ వారి "ఆత్మ గౌరవం"లో నాయికలు రాజశ్రీ, కాంచన,

భానుమతి మొదటి చిత్రాలు

తెలుగు చిత్రసీమలో బహుముఖ ప్రజ్ఞాదురీణగా పద్మశ్రీ అవార్డును, సాహిత్యలోకంలో ప్రసిద్ధకథకురాలుగా ఆంధ్ర ప్రభుత్వంఅవార్డును సంపాదించిన శ్రీమతిభానుమతి ప్రప్రథమంగా నటించిన బాషా చిత్రాలు.

మొదటి తెలుగు చిత్రం వరవిక్రయం.

దర్శకత్వం సి. పుల్లయ్య.

మొదటి తమిళ చిత్రం, "రత్నకుమార్" దర్శకత్వం · కృష్ణన్‌పంజు

మొదటి హిందీ చిత్రం నిషాన్. దర్శకత్వం . యస్.యస్. వాసన్.

మొదటి కన్నడచిత్రం . నలదమయంతి. దర్శకత్వం కెంపరాజ్.

చిత్ర దర్శకత్వం చండీరాణి, (తెలుగు తమిళ. హిందీ భాషలలో)

చిత్రకథ చండీరాణి,ప్రేమ, సంగీతం: చక్రపాణి.

నాటక పోటీలు

గుంతకల్లులో నాటక పోటీలు

గుంతకల్లు, ఫిబ్రవరి 25

అనంతపురంజిల్లా కళాసమితి (రైల్వే ఇన్‌స్టిట్యూట్) లో సప్తమ నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు ఈ సంవత్సరం మే 22 మొదలు వారం రోజులపాటు జరుపుటకు కార్యవర్గంవారు నిర్ణయించారు. శ్రీ యం. సోమయాజులు అధ్యక్షత వహించిన ఈ సమావేశమునకు కమిటిసభ్యులందరూ హాజరయినారు.

ఈ ఏడాది పోటీ కార్యక్రమములను ధారీఎత్తున నిర్వహించుటకు కళాసమితి కార్యదర్శి శ్రీ బి. ఏ. సైమన్ కొన్ని సూచనలు చేశారు. అందులో ముఖ్యమయినవి ఈ పోటీ కార్యక్రమములను పురస్కరించుకొని నాటకరంగంలో కృషి సలిపిన కొందరు కళాకారులను సన్మానించుటకు, బహుమతుల ఎలువలను పెంచుటకును. న్యాయనిర్దేశలను ఇతర ప్రదేశాలనుంచి రప్పించుటకును, ఇంతవరకు యున్న బహుమతులతోపాటు ఉత్తమ దర్శకునికి కూడ ఈ పోటీలనుంచి ఒక బహుమతిని కల్పించుటకు నిర్ణయించారు. ఏకపాత్రాభినయమునకు గురజాడ అప్పారావుగారి "కన్యాశుల్కం"లోని 'గిరీశం" పాత్ర ఎన్నుకొనబడింది.

అంతకుముందు పరిషత్తు కమిటీఏర్పాటు చేయబడింది. శ్రీ బి. వెంకటరమణ (డివిజనల్‌సూపరింటెండెంటు)అధ్యక్షులుగను శ్రీ దామోదరన్ (డి. యి. ఎస్.) కార్యదర్శిగను. శ్రీ యం. సోమయాజులు ఉపాధ్యక్షులుగను. శ్రీ బి. ఏ. సైమన్ కార్యదర్శిగను. శ్రీ కె. ఎల్. శ్రీ అహోబలశాస్త్రి కోశాధికారిగను, శ్రీయుతులు సి. వెంకటరాయుడు, టి. రామచంద్రరావు, ఏలోమెన్‌దాస్, సి. వెంకటేశ్వర్లు, ఆర్. వరతరాం, హెచ్. హబీబుల్ రహమాన్, శివకుమార్‌లను పరిషత్తు కార్యవర్గ సభ్యులుగా పెట్టుటకు తీర్మానింపబడినది.

పోటీలకు దరఖాస్తులు చేసు ఆఖరు తేదీ మార్చిలోగా ఆమోదింపబడినది.

మంగళగిరిలో నాటక పోటీలు

ఎప్రిల్ 20 నుండి 23 వరకు

మంగళగిరి, ఫిబ్రవరి 24

గుంటూరుజిల్లా మంగళగిరి ఎడ్డణ యువజనసంఘ ఆధ్వర్యాన ఏప్రిల్, 20, 21, 22, 23 తేదీలలో శ్రీ॥ గొట్టిపాటి హనుమంతరావు స్మారక వైజ్ఞానిక ఆటలపోటీలు మంగళగిరిలో జరుగుతాయి.

ఈపోటీలను మార్చిఆఖరువారంలో జరపాలని గతంలో నిర్ణయించారు. కానీ అనివార్య కారణాలవల్ల ప్రస్తుతం ఇవి ఏప్రిల్ చివరి వారానికి వాయిదా వేయడం జరిగింది. నాటకాలు, నాటికలు, అభ్యుదయ గేయాలు, చెడుగుడు పోటీలు మాత్రమే ఈ వైజ్ఞానికోత్సవాల సందర్భంలో జరుగుతాయి.

దరఖాస్తులతోపాటు ప్రవేశ రుసుంకూడా పంపాలి. నాటికలు, నాటకాలు, గేయరచన పోటీలలో పాల్గొనువారికి మాత్రమే భోజన వసతి ఏర్పాట్లు జరుగుతాయి.

ప్రవేశ రుసుం

నాటకం	రు 15-00
నాటిక	రు 10-00
గేయరచన	రు 5-00
చెడుగుడు	రు 6-00

మార్చి 20 తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

పోటీలో పాల్గొనువారు మార్చి 20 వ తేదీ లోపుగా శ్రీ గోలి హనుమంతరావు ఎడ్డణ యువజన సంఘం, మంగళగిరి అడ్రసుకు దరఖాస్తులు పంపాలి. (వి వి)

శ్రీ యాసంరెడ్డి వెంకటరావు మృతి

రాజమండ్రి రాఘవ కళాసమితి కార్యదర్శి

రాజమండ్రి, ఫిబ్రవరి 25

హితకారిణీ సమాజం మాజీ కార్యదర్శి, వీరేశలింగం హైస్కూలు కరస్పాండెంటు, ఆంధ్రదేశంలో ప్రఖ్యాతి చెందిన కళాసంస్థ రాఘవ కళాసమితి నిర్మాతలలో ఒకరు. సంఘ సంస్కర్త, కళాకారుడు శ్రీ యాసం రెడ్డి వెంకట్రావు తమ 80 వ ఏట ఫిబ్రవరి 22 న రాత్రి 10 గంటలకు మరణించారు.

శ్రీ యాసంరెడ్డి వెంకట్రావు చిన్నతనం నుండీ కళాకారుడుగా కళారంగానికి ఎంతో కృషిచేశారు. శ్రీ॥ శ్రీ॥ బల్బారి రాఘవాచారితో కలిసి నాటక రంగానికి ఎనలేని సేవ చేశారు. సుమారు అయిదు ఏండ్లపాటు హితకారిణీ సమాజ కార్యదర్శిగా వీరేశలింగం పంతులు హైస్కూలు కరస్పాండెంటుగా పని చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిచెందిన కళా నిలయం రాఘవ కళాసమితిని స్థాపించిన శ్రీ॥ శ్రీ॥ దా॥ గరికిపాటి రాజారావు శ్రీ॥ శ్రీ॥ అంకరాజు శంకరరావు, మేడూరివీర వెంకన్న గారలలో ఒకరుగా, దాని కార్యదర్శిగా 15 సం॥లకాలం క్రమశిక్షణతో ఉత్తమ సాంప్రదాయాలతో, ఉన్నత సాంకేతిక విలువలతో, ఉత్తమ నటనాసామర్థ్యంతో, పేరుపొందిన నటులతో రాఘవ కళాసమితి సర్వతోముఖాభివృద్ధి చెందించారు. దేశంలో ముఖ్యమైన నాటక పోటీలలో నటనకు, నటకనిర్మాణానికి, అది అనేక ప్రథమ బహుమతులను సంపాదించింది. రాఘవ కళాసమితిని అమెచ్యూర్ నాటకసంస్థలకు ఆదర్శ సంస్థగా రూపొందించడంలో ఆయన ఎనలేని కృషి చేశారు. రాఘవ కళాసమితికి సుమారు [illegible] రూపాయల కిమ్మత్తుగల సామాగ్రిని సేకరించారు.

ఆంధ్ర నాటక రంగంలోని వివిధ నటీనటుల జీవిత చరిత్రలను సేకరించి, నాటక రంగానికి అవసరమైన ఒక పెద్ద గ్రంథాలయాన్ని నిర్మించారు. శ్రీ పైడి వెంకట్రావుతో కలిసి 1959 రాజమండ్రిలో ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ఫాన్స్ ఎసోసియేషన్ మహాసభలను జయప్రదంగా నిర్వహించారు.

ఇటీవల స్థానిక నవభారతి గురుకులంలో నేలాది రూపాయల ఖర్చులో నిర్మించబడుతున్న ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి రూపకల్పనచేసి. దగ్గర అండి దురోకుగా నిర్మాణానికి కృషి చేస్తూ వచ్చారు.

వారి మరణవార్త తెలియడంలోనే గురుకుల వ్యవస్థాపకులు శ్రీ తన్నీరు బుల్లెయ్య, రాజమండ్రి కమ్యూనిస్టు నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, రాఘవకళాసమితి సభ్యులు, నటకులు పట్టణంలోని పలువురు ప్రముఖులు మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

వారికి ముగ్గురు మగపిల్లలు నల్గురు ఆడపిల్లలున్నారు. భార్య ఇటీవలనే మరణించారు.

28 వ తేదీ మధ్యాహ్నం రెండుగంటలకు శ్రీ వెంకట్రావు భౌతిక కాయాన్ని పోలీసు కళకటంమీద వుంచి, పోలీసు బ్యాండుతో వందలాది మిత్రులు కళాకారులు బంధుగుణ నల్లబాడీలు ధరించి, వెంట వెళ్ళారు.

వీరేశలింగం హైస్కూలు, ఆర్యాపురం కో-ఆపరేటివ్ స్టోర్సు మూసివేశారు.

"పక్కటి నాటక సంఘ అధ్యక్షుడుగా, నిర్మొహమాటిగా, మితభాషిగా, పట్టుదల మూర్తీభవించిన వ్యక్తిగా, నాటక రంగానికి వెంకట్రావు చేసిన అనన్యమైన కృషి, సేవం దృష్ట్యా హఠాత్తుగా మరణించడం నాటకరంగానికి తీరనిలోటు"అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ తొదరి ఒక ప్రకటన చేశారు.

పట్టణంలోని ప్రముఖులు, వెంకట్రావు మిత్రులు, నటకులు పైఅభిప్రాయాన్నే ప్రకటిస్తున్నారు (వి.వి)

'శ్రీ కృష్ణ తులాభారం' ప్రారంభం

"రామరాజు - భీమరాజు" "ప్రతిజ్ఞాపాలన" లను నిర్మించిన సురేశ్ ప్రొడక్షన్సువారు "శ్రీ కృష్ణ తులాభారం" చిత్రానికి ఇటీవల వాహినీ స్టూడియోలో ప్రారంభోత్సవం జరిపారు. మొదటి పాటరికార్డింగ్ జరిగింది. ఇందులో శ్రీ కృష్ణుడుగా ఎన్. టి. రామారావు నటిస్తారు. ఉత్సవానికి శ్రీ నాగిరెడ్డి, శ్రీ చక్రపాణి, శ్రీ త్రివిక్రమరావు, శ్రీ డి. వి. ఎస్. రాజు, శ్రీ ఏ. గంగాధరరావు, శ్రీ విశలాచార్య, శ్రీ భావనారాయణ, శ్రీ యు. విశ్వేశ్వరరావు, సముద్రాల, వాణిశ్రీ, జయంతి ప్రభృతులనేకులు వచ్చారు.

ఇందులో యింకా రంగారావు, అంజలీదేవి, ఎమ్మనాథం, జమున, ఎల్. విజయలక్ష్మి, జయంతి, వాణిశ్రీ, మీనాకుమారి, అనూరాధ, గీతాంజలి మొదలగు నటీనటులుగా వున్నారు.

రచన సముద్రాల : పాటలు · దాశరథి సముద్రాల, కొసరాజు, శ్రీశ్రీ; ఛాయ. అన్నయ్య, సంగీతం పెండ్యాల. కళ. రాజేంద్రకుమార్. నృత్యం కె. ఎస్. రెడ్డి; దర్శకత్వం . కమలాకర కామేశ్వరరావు.

దూరప్రాచ్యంలో భారతీయ చిత్రాలు

దూరప్రాచ్యంలో భారతీయ చలన చిత్రాలకు గల వాణిజ్య అవకాశాల్ని స్వయంగా పరిశీలించి తెలుసుకోటానికి గాను ఫిలిమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంటు ఇండియన్ మోషన్ పిక్చర్ ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ అయిన శ్రీ ఎ. యస్ శ్రీ నివాసన్. ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు చెందిన మరో డైరెక్టరు శ్రీ కె నిరుంగ్‌లాలు బొంబాయి నుంచి బయలుదేరి వెళ్ళారు.

వారు సింగపూరులో అయిదురోజులు, బ్యాంకాక్‌లో రెండురోజులు, హాంకాంగ్‌లో 6 రోజులు, టోక్యోలో అయిదు రోజులు ఉంటారు, అద్భుత చిత్రనిర్మాతల్ని, వంపిణీదారుల్ని కలుసుకొని ఆయా దేశాల్లో ప్రజలకు మన దేశ చిత్రాలపైగల అభిమానాన్ని వాణిజ్య అవకాశాల్ని గుర్తి చర్చించారు.

వాహినీ ప్రొడక్షన్సు, బి. ఎన్. రెడ్డిగారి "రంగుల రాట్నం" చీఫ్ మేకప్ ఆర్టిస్టుగా నియమించబడిన శ్రీ కుమార్

"రుస్తుం కాన్"లో మల్లిక

ప్రథమ నేపాలీ చిత్రం

ప్రథమ నేపాలీ చలన చిత్రం "మైతీఘర్" బిట్‌బోర్ షూటింగు నేపాలీ రాజధాని ఖాట్మండులో ఫిబ్రవరి 11 వ జరిగింది. ఈ చిత్రంలో నటిస్తున్న ప్రసిద్ధ హిందీ నటి మాలాసిన్హా ను చూడటానికి వచ్చిన జనంతో షూటింగు జరుగుతున్న ప్రాంతమంతా నిండిపోయింది. మొట్టమొదట సుప్రీంకోర్టువద్ద షూటింగు జరిగింది దీనిలో మాలాసిన్హా, నేపాల్ నటుడు పి. పి. భోహానీ పాల్గొన్నారు. భోహానీ ఈచిత్రంలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారు.

ఇక్కడ మరి రెండురోజులు షూటింగు జరిపిన అనంతరం నేపాల్ పశ్చిమప్రాంతంలోని క్రొఖారోయకు ఈ యూనిట్ వారు వెళ్ళారు. ఇంతకు ముందు రికార్డు బన ఎనిమిది పాటలమీద అక్కడ చిత్రీకరణ జరుగుతుంది.

ఈనేపాలీచిత్రాన్ని జనరల్‌నరాంపంషీర్ నేపాల్‌కిశోర్ తమిల్‌సినీస్టూడియోని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బి. ఎన్. భాషా దర్శకత్వం నిర్వహిస్తున్నారు, కథను స్క్రిప్టును ఆయనే వ్రాశారు సంగీతం జయదేవ్.

మాలాసిన్హా ఖాట్మండు రావటం ఇదే ప్రథమం. ఆమె రాక సందర్భంలో ఖాట్మండు విమానాశ్రయంలో వేయి మందికి పైగా అభిమానులు ఆమెకు స్వాగతం యిచ్చారు.

మాలాసిన్హా తల్లిదండ్రులు నేపాల్‌దేశస్థులు అయితే ఈమె దార్జిలింగ్‌లోపుట్టి, కలకత్తాలో పెరిగింది. ఆ తరువాత బొంబాయికి తల్లిదండ్రులు రావటం, వారితో ఈమె కూడా బొంబాయికి రావటం జరిగింది.

చండీగర్!

ఉత్తర భారతదేశంలో చండీగర్. ప్రముఖ చలనచిత్ర నిర్మాణ కేంద్రమవబోతున్నదనితెలుస్తున్నది. నిరంతరం మంచుతో కప్పబడివుండే పర్వత శిఖరాలు, అందమైన ఉద్యానాలు, రమణీయమైన ప్రకృతితో కనువిందుగా ఉండే పంజాబ్‌రాష్ట్రం. అధునాతన ఎద్దుమల్లో, సుందర నగరంగా తీర్చి దిద్దబడిన రాజధానీ నగరం చండీగడ్. చలనచిత్ర నిర్మాణానికి కావలసిన అర్హతలు, అవకాశాలు అన్నీ ఉన్నాయి

విభజన అనంతరం, ప్రభుత్వం గాని, పంజాబ్ చలనచిత్ర నిర్మాతలుగాని, రాష్ట్రంలో చలనచిత్ర నిర్మాణాన్ని పునరుద్ధరించటానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు అ కారణంగా 15 సంవత్సరాలు పంజాబ్ చలనచిత్రనిర్మాణానికిబొంబాయికేంద్రమైంది,

ఈ అవకాశాన్ని పంజాబ్‌కు చెందిన చలన చిత్రాలు నిర్మాతలు సద్వినియోగం చేసుకుంటారని త్వరలోనే చండీఘర్ చలన చిత్ర నిర్మాణ కేంద్రం కాగలదని భావింపబడుతున్నది.

హోచిమిన్ లేఖ

(8 వ పేజీ తరువాయి)

ప్రజలు దృఢదీక్షతో పోరాడుతారు.

అమెరికా ప్రభుత్వం నిజంగా శాంతినే కోరుకుంటే వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లికు చేసిన చతుస్సూత్ర ప్రతిపాదనను ఆమోదించాలి. క్రియాయోగంలో తనమాటలను నిరూపించుకోవాలి. వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లికుపై విమానదాడులనూ, యుద్ధ పర్యటనలనూ పూర్తిగా శాశ్వతంగా కట్టిపెట్టాలి. ఆ పద్ధతి ననుసరిస్తేనే వియత్నామ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించగలం

యువర్ ఎట్సెటెన్సి,

వియత్నాం గురించి జెనీవాలో 1954 లో జరిగిన ఒప్పందాలను పర్యవేక్షించడానికీ, సక్రమంగా జరిపించడానికీ ఏర్పడిన అంతర్జాతీయ కమిషనుకు భారత రిపబ్లికు అధ్యక్షురాలు.

అమెరికా వియత్నాములో తీసుకుపోతున్న అతితీవ్ర పరిస్థితి దృష్ట్యా మీ దేశ ప్రభుత్వం జెనీవా ఒప్పందపు బాధ్యతను పూర్తిచేయగలదని విశ్వసిస్తున్నాను.

హోచి మిన్
వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షులు

A JOURNEY THROUGH Soviet Union
SUBSCRIPTION CAMPAIGN FOR 1966

Political weekly
Subscription
1 year Rs. 6 00
2 year Rs. 9 00
3 year Rs 12 00
Single copy Rs 0 20

Neues TIMES

Cultural monthly
Subscription
1 year Rs 6 00
2 year Rs 9 00
3 year Rs. 12 00
Single copy Rs. 0 60

Foreign affairs monthly
Subscription 2 year Rs 10 00
1 year Rs. 6 75 3 year Rs. 13 50 Single copy Rs 0 75

INTERNATIONAL AFFAIRS

Culture and LIFE

WIN A FREE TRIP TO THE SOVIET UNION
Anyone enrolling ten or more subscribers to Soviet periodicals listed here will receive one numbered certificate for every ten subscription The subscription orders along with remittance in full should be sent to any of the authorised agents mentioned here and the agent concerned will send the certificates The numbers will be drawn at the end of the campaign and the holder of the lucky number

హోదాలపై కేంద్ర మంత్రి వర్గంలో జగడాలు

రాజ్యసభలో భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

కేంద్రమంత్రులమధ్య, ప్రభుత్వం నియమించిన కమిటీలోని సభ్యులమధ్య హోదాలపై జగడాలు, పెచ్చరిల్లిపోతున్న విషయంపై రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనేకమంది సభ్యులు విమర్శించారు.

రాజ్య సభ నాయకుడు శ్రీ ఎం సి. చాగ్లా జోక్యం చేసుకొని మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గానికి సంబంధించిన సభ్యులు, అక్షరక్రమంలో కూర్చుంటున్నారని అన్నాడు.

హోదాల విషయంలో, మంత్రి వర్గ సభ్యులు, పరిపాలన సంస్కరణల కమిటీ సభ్యులు సాగిస్తున్న పోరాటాన్ని గత కొద్ది వారాలక్రితమే పత్రికలనిండా ప్రచురించాయని ప్రజా జీవితంలో స్వచ్ఛతకోసం, యిలాంటి విషయాలు బయటకు రాగూడదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

ఈ తగాదాలు ప్రస్తుతం తమకున్న హోదాల మీదనే కాగా, భవిష్యత్తులోగూడా యే హోదా చిక్కుతుందోనని గూడా మంత్రులు, సభ్యులు, పోరాటం ప్రారంభిస్తున్నారని అన్నారు

మంత్రివర్గంలో రెండవ హోదాలున్నవారు, తప్పనిసరిగా ప్రధాని అవుతారని ప్రతివాడు భావిస్తున్నారని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

పెకింగ్‌లో సుక్రుమా ప్రకటన

పెకింగ్, ఫిబ్రవరి 25

నేనింకా నాదేశ రాజ్యాంగానికి అధిపతినే, నేను త్వరలో ఘనా తిరిగి వెళ్ళబోతున్నాను." అని ఘనా అధ్యక్షుడు క్వామే సుక్రుమా నేడిక్కడ ప్రకటించారు.

కంప్యూటర్లవల్ల సిబ్బంది ఉద్వాసన జరగదట

జీవితబీమా కార్పొరేషన్ అధ్యక్షుని హామీ

బొంబాయి, ఫిబ్రవరి 25

ఎలక్ట్రానిక్ కంప్యూటర్లను ప్రవేశపెట్టడం వలన యే ఒక్కరినీ తొలగించి చేయడం జరగదనీ, ప్రస్తుతం తీసుకుంటున్నపద్ధతిలోనే కొత్తవారిని తీసుకొనడం కొనసాగుతుందని, కంప్యూటర్ల ప్రవేశం వలన పెంపొందించే నష్టం స్వల్పమని హామీనిస్తూ జీవిత బీమా అధ్యక్షులు శ్రీ బి. డి. పాండే నేడిక్కడొక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

కంప్యూటర్లను ప్రవేశపెట్టుట వలన వ్యాపారం యిను మిక్కిలిగా అభివృద్ధి చెందుతుందనీ వ్యాపారాభివృద్ధి ఫలితంగా క్రొత్త పుద్యోగాలు సృష్టి అవుతాయనిఆయన తెలిపారు.

'టికెట్టులేనిఘరానా మనుష్యులు'

న్యూఢిల్లీ ఫిబ్రవరి 24

రైళ్ళలో టికెట్లు లేకుండా తిరిగే ఘరానా మనుష్యులు చాలామంది ఉన్నారని రైల్వే సహాయ మంత్రి డాక్టర్ రామ్‌ధాగ్‌సింగ్ రాజ్యసభలో అన్నాడు. ఆయన ఈ క్రింది వివరాలను ఇచ్చాడు

టికెట్లు లేనివారి వద్దనుండి 1965 లో వసూలు చేసిన డబ్బు 7 లక్షం 4 వేల రూపాయిలు. అలారం గొలుసు లాగినందుకు వసూలు చేసినడబ్బు రు.4,346. టికెట్టులేనందుకు 1382417 మందిని, అలారం గొలుసు లాగినందుకు 1448 మందిని పట్టుకున్నారు. టికెట్టు లేకుండా ఉన్నవారిలో 40,314 మందికి జైలుశిక్ష విధించబడింది! గొలుసు లాగినందుకు 56 మందిని జైలుకు పంపారు. పశ్చిమ రైల్వేలో ఎక్కువమంది టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేశారు.

బెంగాల్‌లో

మార్చి 10 న సార్వత్రిక సమ్మె

కలకత్తా, ఫిబ్రవరి 26

రాజకీయ ఖైదీల విడుదల, ఇటీవల జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ, గ్రామీణ ప్రాంతాలలో ఆహార పదార్థాలు, కిరసనాయిల్ సరఫరా మున్నగువాటిపై తమ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించకపోతే, మార్చి 10 వ తేదీన పశ్చిమ బెంగాల్‌లో సార్వత్రిక సమ్మె సాగిస్తామని నిన్న ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో వామపక్షాల నాయకులు ప్రకటించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ మినహా మిగతా వామపక్షాలన్నీకలిసి ఈ సభను ఏర్పాటు చేశాయి. ఈ సభకు రివల్యూషనరీ సోషలిస్టు పార్టీకి చెందిన కానన మంత్రి వర్యులు శ్రీ రాజకుమార్ చక్రవర్తి అధ్యక్షతవహించారు.

అనేక ట్రేడ్ యూనియన్లు, విద్యా సంఘాలు ఈ సభలో పాల్గొన్నాయి.

రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడుదు చేయాలని, 24 పరగణాల జిల్లాలో ఇటీవల ఆహారాందోళన సందర్భంలో పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయవిచారణ ఏర్పాటు చేయాలనీ, గ్రామీణ ప్రాంతాలలో ఆహార పదార్థాలు, కిరసనాయిల్ సరఫరాకు సంతృప్తికరమైన ఏర్పాట్లు జరపాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ బహిరంగసభలో ప్రసంగించిన వివిధ వామపక్షాల నాయకులు ప్రభుత్వ ఆహార విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఫిబ్రవరి 28 నుంచి బొంబాయి జౌళి కార్మికుల సమ్మె

బొంబాయి, ఫిబ్రవరి 25

బోనస్, కడుపుభత్యం సమస్యలపై బొంబాయి గిర్ని కాంగార్ యూనియన్ నాయకత్వాన జౌళి కార్మికులు ఫిబ్రవరి 28వ తేదీ నుంచి నిరవధిక సమ్మె సాగిందదానికి నిర్ణయించారు.

1964 బోనస్ చెల్లించాలని, జౌళిమిల్లుల యజమానులు కడుపు భత్యంలో పెట్టిన కోతను ఉపసంహరించుకోవాలని జౌళి కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థయైన రాష్ట్రీయ మజ్దూర్ సంఘనాయకులు ఈ సమ్మెను వ్యతిరేకిస్తూ నేడొక ప్రకటన జారీచేశారు. కార్మికులు ఎవరూ ఈ సమ్మెలో పాల్గొనరాదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రుల ఆస్తిపాస్తులు

విచారణకు మైసూరు ముఖ్యమంత్రి నిరాకరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 20

మంత్రులు, మాజీ మంత్రులు, శాసన సభ్యులు, అధ్యక్షులు,మాజీఅధ్యక్షులు స్థాయూ టరీబోర్డు సభ్యులుమాజీసభ్యులు, పారిశ్రామిక వేత్తలు,వర్తకులు 1947 తర్వాత సంపాదించిన స్థిర చరాస్తుల గురించి లెక్కలు తియడానికి ఒక కమిషన్‌ను నియమించాలని నేడు తెచ్చిన ఒక అనధికార తీర్మానాన్ని మైసూరు అసెంబ్లీ తిరస్కరించింది.

ఈ తీర్మానాన్ని గత సమావేశంలో కొంతమంది చర్చించారు.

ఈ తీర్మానంలో ఉన్న సూత్రంతో తానేకీభవించుతున్నా, ఇది ప్రవేశపెట్టిన రూపంలో తానుఅంగీకరించలేమని ముఖ్యమంత్రి అన్నారు. అవినీతి, లంచగొండితనం గురించిన ఘటనలు తన దృష్టికి తెస్తే తాను విచారణ జరుపుతామని అన్నారు.

పరిమితంగా భారత రక్షణ చట్ట ప్రయోగం

రాజ్యసభలో నందా ప్రకటన

హోం మంత్రి రాజీనామా ఇవ్వాలని శ్రీ భూపేష్ గుప్తా డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

జాతీయరక్షణ ప్రయోజనాలకు మాత్రమే భారత రక్షణ చట్టాన్ని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఉపయోగించాలని భారత ప్రభుత్వం నిశ్చయించిందని రాజ్యసభలో హోం మంత్రి శ్రీ నందా నేడు ప్రకటించారు.

హోం మంత్రి నందా యీ ప్రకటన చేసినపుడు సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

దేశ రక్షణ చట్టాన్ని పరిమితంగా ఉపయోగించేందుకు తీసుకొనబోయే చర్యలను గురించి శ్రీ నందా ప్రకటించారు.

(ఈ వార్త క్లుప్తంగా నిన్ననే ఇచ్చాం. సం)

దేశ రక్షణ చట్టాన్ని వెంటనే తీసివేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా అంతకుముందు కాల్ ఎటెన్షన్‌పైప్రసంగిస్తూ రెండు సంవత్సరాలుగా వున్న యీ దేశ రక్షణ చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలని గట్టిగా వాదించారు.

భారత-చైనా సరిహద్దులో సీపా, లడఖ్ రంగాలపై చైనా అక్టోబరు 20 న దాడి చేసినప్పుడు అత్యవసర పరిస్థితిని ప్రకటించిన విషయం అప్పటినుండి దేశరక్షణ చట్టం అమలుపరచిన విషయం పాఠకులందరు విదితమే.

ప్రభుత్వోద్యోగులు కాని, లేక యితరులు కాని చట్టాన్ని దుర్వినియోగపరచినట్లు నిర్ధారించబడినట్లయితే వారిమీద తప్పక తగిన చర్యలు తీసుకోబడతాయని హోంమంత్రి రాజ్యసభలో హామీ యిచ్చారు.

కేరళలో కిరోసిన్ డీలరుపై దేశరక్షణ చట్టాన్ని వినియోగించిన కారణంగా సుప్రీం కోర్టు తీర్పు యిచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ నందా యీకేసు విషయంపై ప్రభుత్వం చాలా ఆందోళన చెందిందనీ, యిలాంటివి చాలా అరుదనీ, కేరళ హోం వ్యవహారాల కార్యదర్శి విషయంలో లోపం వుంటే దానిని ఆలోచిస్తామని ఆయన అన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును గౌరవించాలంటే హోం మంత్రిపదవికినందా రాజీనామా యివ్వాలనికమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు, శ్రీ గుప్తా రాజకీయ డిటెన్యూలందరినీ విడుదల చేయాలనగా, హోం మంత్రి ఆయన డిమాండ్‌ను త్రోసిపుచ్చారు.

దేశ శత్రువులకువ్యతిరేకంగా అత్యవసర పరిస్థితి కల్పించబడినదనటం శ్రీ నందా సమర్థించుకున్నారు.

శ్రీ భూపేష్ గుప్తా హోం మంత్రి ఖద్దరాలు ఆడుతున్నారని పెద్దగా కేకలువేశారు. మొత్తంమీద, అత్యవసర పరిస్థితి కొనసాగింపు విషయాన్ని త్వరలో ఎరిశీలించబడుతుందని, యీ పరిశీలనలో, సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్రపతి ప్రసంగపై సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలు గమనించబడగలవని శ్రీ నందా అన్నాడు.

తాష్కెంట్ ప్రకటనను ఆయన ప్రస్తావిస్తూ వీటన్నిటిదృష్ట్యా యింకా చెయ్యవలసిన వాటిని గమనిస్తామని ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితిని తొలగించే విషయంపై సభలోవున్న ప్రధానమంత్రి నిర్వచించైన ప్రకటనచేయాలని, శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ లోకనాథన్ మిశ్రా (స్వతంత్ర) డిమాండ్ చేశారు.

అత్యవసర పరిస్థితి అనుకూలంగా అనేకమంది మంత్రులు వ్యతిరేకించకుండా అవినీతికి పాల్పడ్డారని శ్రీ లోకనాథన్ మిశ్రా అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి మళ్ళీ యీ విషయాన్ని ఆలోచించ గలమన్న హామీని నేను యివ్వగలను.

రక్షణ చట్టంలోని 30 వ నిబంధనక్రింద దళితులపేద డిటెన్షన్ అధికారాలను గూర్చాలు- అలాంటి ఇతర సాంఘిక వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా ఉపయోగించరాదని రాష్ట్ర ముఖ్య మంత్రులకు కూడా చెప్పడం జరిగిందని శ్రీ నందా అన్నారు.

అలాగే పారిశ్రామిక వివరాలకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రాసిక్యూషన్లు మొదలైనవాటి విషయంలో కొన్ని పరిమితులకు లోబడి వ్యవహరించడం అవసరమని కూడా తెలియజేయబడినదన్నారు.

ఈ ఆదేశాలను అమలు జరపడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు విధానం, తదితర రక్షణలను గురించి సూచించిన విషయాలను శ్రీ నందా పేర్కొన్నారు.

ఈ అధికారాలను కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్రపాలితప్రాంతాల అధినేతలు మాత్రమే అమలు జరపాలనీ, క్రింది అధికారులు ఉపయోగించరాదని అన్నారు.

భవిష్యత్తులో ఏదైనా తీవ్రపరిస్థితి ఏర్పడితే స్థానిక అధికారుల రక్షణ చర్యలు తీసుకునేందుకువీలుగా అధికారాలను వారికి దఖలుచేయడం జరుగుచుందన్నారు.

రక్షణ నిబంధన 30 లోని 9 వ సబ్ రూల్‌ప్రకారం డిటెన్షన్ ఉత్తర్వును ఆరు నెలలకు మించకుండా మాత్రమే మధ్యమధ్య ఎరిశీలన జరపవలసియుంటుందన్నారు.

అయినప్పటికీ మూడుసాల వ్యవధిలోనే ఎరిశీలన జరపడం ఉచితమని ముఖ్య మంత్రులకు చెప్పడం జరిగిందన్నారు.

ఈ డిటెన్షన్ ఉత్తర్వు తారీ చేయడంలో ప్రమేయములేని ఉన్నతాధికారులు వీటిని పరిశీలించి వాస్తవిక దృష్టితో పునః పరిశీలన జరపగలరన్నారు. నందా ప్రకటనకు కొంత పందికాంగ్రెస్‌సభ్యులుహర్షధ్వానాలుచేశారు.

భూపేష్ డిమాండ్

విమర్శక కమ్యూనిస్టు నేత నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా "నందా రాజీనామా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునుపురించి గతంలో విమర్శలను శ్రీ గుప్తా ప్రస్తావించి "వీరే కాదు, ఇంకా అనేకమందిని చెప్పనివ్వండి, చెప్పకూడనివ్వండి, కేవలం ఒరిస్సా ఎన్నికం కోసమే అక్కడ ఎన్నికలను జరగకుండా చూసేందుకే ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని అట్టి పెట్టుకుంటూంది జనరల్ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా యీ అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని ప్రతిపక్ష పార్టీలన్నీ డిమాండ్ చేస్తున్నవి అని అన్నారు.

శ్రీ నందా. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు అందోళన కల్గించిన ఆంశం మమ్మల్నీ తీవ్రంగాఆందోళన పరిచింది. దిగ్భ్రమ కలిగించింది. ఈ విషయంపై కేరళప్రభుత్వ అభిప్రాయాన్ని ఎంతమేరకు అడిగినట్లు నా ప్రకటనలో స్పష్టంచేశాను- ఏ ప్రభుత్వ అధికారి అయినా దుర్వినియోగ చర్య జరిపినట్లు స్పష్టమైతే అతనిపై తప్పనిసరిగా తగిన చర్య తీసుకోబడుతుంది. ఇందులో సందేహమేమీ లేదు. " హోంశాఖ కార్యదర్శి అన్న ప్రస్తావన, కేంద్ర ప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి కేవలర్తిస్తుందన్న అభిప్రాయంలో శ్రీభూపేష్ గుప్తా భావింది ఉండవచ్చు.

శ్రీ గుప్తా అతగాడెవరైనా కావచ్చు.

శ్రీ నందా ఈ తప్పిదానికి బాధ్యుడు కేరళ రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి అయిన ఎక్కడో అదికూడా తప్పని సరిగా పరిగణనలోకి తీసుకోబడుతుంది. ఇది ఏదోఒక రాష్ట్రానికి సంబంధించిన కేసు. దీనిని తీసుకొని మొత్తం దేశమంతా ఇదే పరిస్థితి వుందని భావించరాదు, ఇది సర్వసాధారణమైన విషయంకాదనికూడా సుప్రీంకోర్టు తీర్పు పేర్కొన్నది. సర్వసాధారణ విషయం కాని దానిపై ఆధారపడి శ్రీగుప్తాతప్పుడువాదనలనునిర్మించారు.

శ్రీ గుప్తా గత మూడు,సంవత్సరాలుగా ఈ వ్యవహారాన్నంతా నేను చెప్తూనే వున్నాను.

శ్రీ నందా, ఇలాంటి విషయాలు తరచుగా జరగలేదు. అందువల్లనే ప్రస్తుత విషయం అత్యంత విచారకరమైనదని మేము పరిగణనలోకి తీసుకొన్నాం. అంతేగాదు, అవసరమైనప్పుడల్లా నివారణ చర్యలు తీసుకొంటూనేవున్నాం.

ప్రస్తుత విషయంలోమేము సంతాయిషీ అనుగుణమైనదని, దీనిని ఎరిశీలించి తప్పిదానికి బాధ్యులైనవారిపై సాధ్యమైన చర్యలన్నీ గైకొంటాము. దేశరక్షణ చట్టం అమలుకు సంబంధించినంతవరకూ మేము ప్రవేశపెడుతున్నఅనేక రక్షణ చర్యలను గురించి ప్రకటనలో సూచించాను.

శ్రీ గుప్తా మీరు డిటెన్యూలను యింకా ఎందుకు నిర్బంధించి వుంచారు?

ప్రస్తుతం జైళ్ళలోవున్నవారి డిటెన్షన్‌ను శ్రీ నందా సమర్థించారు.

శ్రీ గుప్తా ప్రస్తుతం జైళ్ళలోవున్నవారే దేశద్రోహులని నందా భావించే పక్షంలో నేను జైలులో వుండడానికే కోరుకొంటాను.

శ్రీ నందా గౌరవనీయ సభ్యుడూ, ఆయనసహృదయులూ సురక్షితంగా వున్నారు.

ఆయన(గుప్తా)కు సంబంధించినంతవరకు అరెస్టుచేయాలనే అభిప్రాయం మాకులేదు. కానీ డిటెన్యూలకు సంబంధించిన భోగట్టా విషయంలో మాకంటె గౌరవనీయ సభ్యునికి ఎక్కువగా తెలిసి వుండవచ్చు.

శ్రీ గుప్తా • ఇదే అభిప్రాయాన్ని శ్రీ నందా మూడేండ్లుగా జరిపిస్తూవున్నారు. దేశద్రోహులని ఎప్పుడూ మమ్మల్నిని ఆడిపోసుకోవడమేనా మీపని?

శ్రీ నందా తనవాదాన్ని సమర్థించుకొంటూ అత్యవసర పరిస్థితి రద్దుచేయడమనేది పెద్దసమస్యఅని దీనికి ఇక్కడ నిర్ణయించడం జరగరానదని అన్నాడు.

తాష్కెంట్ ఒప్పందం రీత్యానూ, ఇతర పరిస్థితి రీత్యానూ మేము త్వరలోనే పరిస్థితిని పునఃపరిశీలింప బోతున్నాం. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని మారిన పరిస్థితులకు అనుగుణ్యంగా ఇంక ఏమి చేయాలన్న విషయాన్ని మేమునిర్ణయిస్తాం.

శ్రీ లోకనాథ మిశ్ర సుప్రీంకోర్టు తీర్పు నిర్దిష్టంగా వుండగ హోంమంత్రి కేరళప్రభుత్వం నుండి నివేదికఎందుకు కోరుతున్నారు. ఆయన ఈ తీర్పునంతా పరిశీలించి సుప్రీం కోర్టుమీద సుప్రీం కోర్టుగా వ్యవహరించదలచారా? ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును నిరసావహించాలి ఇతర విధానాన్ని అనుసరించడం మంచిది గాదు.

మంత్రులలో ఎక్కువమంది అత్యవసర పరిస్థితిలో వ్యవహరించ వలసిన రీతిగా వ్యవహరించలేదు. మంత్రులపై అవినీతికి సంబంధించిన ఆరోపణలు నిస్సందేహంగా ఉన్నాయి.

డిప్యూటీ చైర్మన్ శ్రీపతి పైరెట్‌అల్వా, అది అప్రస్తుతాంశం.

శ్రీ మిశ్రా అత్యవసర పరిస్థితులలో మంత్రులు సక్రమంగా వ్యవహరించలేదని అనేకమంది మంత్రులపై ఆరోపణలు ఉన్నాయి దేశరక్షణ చట్టం క్రింద చర్యలు గైకొనతగిన వస్తున్నాయి. ఈ చట్టాన్ని కేవలం ప్రతిపక్ష పార్టీలపై మాత్రమే కొనసాగించడం అక్రమం

చైనానుండి ప్రమాదం ఎదేండ్లుండవచ్చు లేదా 50 సం॥ వుండవచ్చు. అంతవర్గం అమూ ప్రభుత్వం ఈ అత్యవసర పరిస్థితిని యిలాగే కొనసాగిస్తుందా? ఇది అత్యున్నతమైన విధానానికి సంబంధించిన విషయం ఈ విషయంలో ప్రధానమంత్రి తమ అభిప్రాయ మేమిటో స్పష్టం ఎరుక ఎరుక ఎరచాలి.

శ్రీ నందా మేము కోర్టుతీర్పును ప్రశ్నించటంలేదు దానిదృష్ట్యా కొన్ని చర్యలు తీసుకోవాలని భావిస్తున్నాం. ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన ప్రవర్తనా నియమావళి వుంది దానిననుసరించి చర్యలుతీ కోవాలి. దేశానికి ప్రమాదం లేకుండా వుండేపక్షంలో, దురాక్రమణకు గురికాకుండా ఉన్నపక్షంలో అత్యవసర పరిస్థితి వుండకపోయిన అవసరం లేదు దానిని గురించి చెప్పవలసినది లేదు. ఈ విషయాన్ని గురించి మేము ఎరిశీలించబోతున్నాం.

ప్రధానమంత్రి జోక్యం కల్పించుకొని పరిస్థితిని యాథస్థితి పునఃపరిశీలించడానికి ప్రభుత్వం నిర్ణయించినన్ను పేరాను చదివారు. ఈ విషయాన్ని పునః పరిశీలిస్తామన్న హామీని నేను పునరుద్ఘాటిస్తున్నాను" అని ప్రధానమంత్రి అన్నారు.

విదేశీ ఋణాలతప్ప గత్యంతరం లేదు

న్యూఢిల్లీలో ఆర్థిక పరిశోధనాసంస్థ వార్షికోత్సవంలో శ్రీ అశోక్ మెహతా ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

విదేశీ ఋణాలవల్ల, భారంతేలాకున్న, దిగుమతి - ఎగుమతుల మధ్యవున్న అంతరాన్ని పూర్తిచేయవచ్చునని ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు ప్రణాళికామంత్రి శ్రీ అశోక మెహతా నేడిక్కడ అన్నాడు.

అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చి నేషనల్ కౌన్సిల్ వార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన విదేశీ సహాయం తీసుకోకుండా యిక్కడి ఎరిస్థితులను యెదుర్కొనడానికి పేరే మార్గంలేదని భావిస్తున్నానని అన్నాడు.

మనం విదేశీ సహాయాన్ని తీసుకొనడంలో సందేహ ఎడితే అభివృద్ధి చెందిన దేశాలు ముందుకువచ్చి యెందుకు అప్పులు ఇవ్వాలో తెలియడంలేదు అని అన్నాడు.

ఈ వార్షికోత్సవానికి అనేకమంది ఆర్థిక వేత్తలు, వ్యాపార ప్రణాళికల సంఘాల సభ్యులు హాజరయ్యారు.

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మహాదాయి షా, ప్రణాళిక సంఘ సభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు, శ్రీ దాన్. సి. డి. దేశ్‌ముఖ్ ఇతర అధికారులు, భారత వాణిజ్య మండలి సభ్యులు హాజరయ్యారు.

ఒకప్రక్క విదేశ సహాయాన్ని పరిమితం చేస్తూ పోరొక ప్రక్క విదేశ సహాయాన్ని తీసుకోవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

ప్రణాళికలో ఎన్నో పొరపాట్లు జరుగుతాయనీ పొరపాట్లు చేయకపోతే దేశం సమృద్ధి సమృద్ధి సాధించలేదని ఆయన అన్నారు.

"అయితే పొరపాట్లు విషయంలో భయపడాలి."

సహకార ప్రయత్నాలను మనం చేయలేకపోతున్నాం. అందువల్ల ప్రణాళికలో పొరపాట్లు జరిగిపోతున్నాయి నా వుద్దేశంలో సహకార పనులు పూర్తిగా దేశంలో లోపించాయి.

విపరీతమైన విమర్శ వల్ల సహకారం సమాప్తిచేయబడింది. అని మెహతా అన్నాడు

మనం స్వయం సమృద్ధి కావలంటే మరమనోధైర్యం, అవసరం మారాలి. స్వయం సమృద్ధి సాధించాలన్న ఉద్యమంలో కొన్ని విషయాలలోనిర్దాక్షిణ్యంగావుండాలి. అలాగే విదేశీ సహాయానికి సమాన స్థానాన్ని కల్పించాలి. అని మెహతా అన్నాడు.

పనామా సైనిక కుట్రను ఖండిస్తూ మాలి ప్రభుత్వం ఒక ప్రకటన జేసింది.





రాజస్థాన్ శాసన సభనుంచి ప్రతిపక్ష సభ్యుల గెంటివేత

జైపూర్, ఫిబ్రవరి 26

రాజస్థాన్ శాసనసభలో నేడు గవర్నరు ప్రసంగం ప్రారంభించడానికి ముందు ప్రతిపక్షసభ్యులు మాట్లాడటం ప్రారంభించగా కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ రామానంద అగర్వాల్, పి. యస్, పి. సభ్యుడు శ్రీ మురళీధర్‌వ్యాస్‌లతోసహా పలువురు ప్రతిపక్ష సభ్యులను రెక్కలు పట్టుకుని తీసుకెళ్ళి శాసనసభా భవనం బయటకి గెంటారు.

రాజస్థాన్ శాసనసభ బడ్జెట్ సమావేశం నేడు ప్రారంభమైంది. ఈ సమావేశంలో గవర్నరు ప్రసంగానికి ముందుగా ఈసంఘటన జరిగింది.

ఈ ప్రసంగానికి ముందు హల్లాచటానికి లేచిన ప్రతిపక్ష సభ్యులను హర్షాన వంచించి గవర్నరు కోరారు కాని వారు తమ ప్రయత్నాలు కొనసాగించారు అప్పుడు వారిని ఒకరొక్కరిని బయటకు నెట్టుకుపోయి వదిలిపెట్టారు. దీనికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు శాసనసభా భవనం ఎదుట పెద్దగా కేకలు చేశారు.

స్వతంత్ర పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం

మద్రాసులో

మద్రాసు, ఫిబ్రవరి 26

స్వతంత్రపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం యీరోజు మధ్యాహ్నం మద్రాసులో ప్రారంభమయింది. ఈ సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది.

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ యన్. జి. రంగా సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ రాజగోపాలాచారి, శ్రీ ఎం ఆర్. జయాకర్, శ్రీ యస్. దండేకర్, శ్రీ దయాభాయిపాటేల్, శ్రీ ఆర్. యస్. సింగ్, శ్రీ భానుప్రసాద్ హాజరయ్యారు.

పార్టీ నిర్మాణాన్ని గురించి, రానున్న పార్లమెంటు ఎన్నికలను గురించి యీ బోర్డు చర్చించుచుంది.

యూనిక్ సెంటర్లలో దిగ్విజయంగా నడుస్తూంది...

విజయవాడ	..	జైహింద్ టాకీస్
నెల్లూరు	..	శ్రీనివాస మహల్
తెనాలి	...	గెయిటీ థియేటరు
గుంటూరు		కృష్ణా మహల్
మచిలీపట్నం	..	మినర్వా టాకీస్
ఏలూరు	..	పాండురంగ ఎక్చర్ ప్యాలెస్
రాజమండ్రి		వెంకట నాగదేవి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	...	సినిమా మెజస్టిక్ లిమిటెడ్
విశాఖపట్టణం	..	దసపల్లా చిత్రాలయం
..	.	లక్ష్మీ టాకీస్
విజయనగరం	...	న్యూపూర్ణా థియేటరు
గుడివాడ	..	వెంకటేశ్వర థియేటరు
భీమవరం	...	మారుతి టాకీస్
పార్వతీపురం	.	శ్రీ వేణుగోపాల టాకీస్
శ్రీకాకుళం	...	శ్రీరామకృష్ణా థియేటరు
అనకాపల్లి	...	వరమేశ్వరి ప్యాలెస్
ఒంగోలు	...	జయలక్ష్మి టాకీస్
బాపట్ల	...	శ్రీవినాస మహల్
నర్సారావుపేట	..	వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి	..	ముబారక్ టాకీస్
కడప		రహమ్ టాకీస్
కర్నూలు		సాయిబాబా టాకీస్
అనంతపురం	..	శ్రీకాంత్ టాకీస్
చిత్తూరు	...	ప్రతాప్ టాకీస్
తిరుపతి	...	ఐ యస్. మహల్
మదనపల్లి		జ్యోతి టాకీస్
హైదరాబాదు	.	ప్యాలెస్ టాకీస్
సికింద్రాబాద్	..	అంజలి
వరంగల్	.	లక్ష్మీ టాకీస్
నిజామాబాద్	.	రమేశ్ టాకీస్
ఖమ్మంమెట్టు	...	సుందర్ టాకీస్
నాగార్జునసాగర్	..	నరసింహ టాకీస్
బెంగుళూరు	...	మినర్వా
..	..	గోపాల్
..	.	జైహింద్
..	..	ఒపేరా
చిక్ బళ్ళాపూర్	..	కృష్ణా
అవనిజర్ల	..	వెంకటేశ్వర
బరంపురం		జ్యోతి
పర్లాకిమిడి		కృష్ణా టాకీస్

త్వ ర లో

అమలాపురం ... లీలా మహల్



రేడియో

సోమవారం ఫిబ్రవరి 28

శక 1887 ★ ఫాల్గుణ 9

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయము 6-30 వందేమాతరం, కుశోదయం, ప్రసార విశేషాలు 6-40 అం వా 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె వా, 7-15 లలిత సంగీతం 7-30 సంగీత శకణ 7-45 వయొలిన్ 8-00 అం వా, 8-15 హిం. వా 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-45 ఉ॥ పాఠశాలలకు 12-05 వాద్య సంగీతం, 12-15 వార్తలు-వ్యాఖ్యలు, దేశభక్తి గేయం 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వయొలిన్ 1-30 అం వా, 1-40 హిం. వా, 1-50 తె వా, 2-00 వాతావరణ సూచన, సమాప్తి

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హై, రిలే, 6-00 అం. వా, 6-05 వాద్య బృందం 6-15 ప్రాం వా, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 6-50 ప్రకటనలు, ధరల సమీక్ష, వాతావరణ వివరాలు, 7-00 తె. వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 హైదరాబాద్ వలె, 7-40 లలిత సంగీతం, 8-00 విశ్వవిద్యాలయాలకు, 8-30 ధి, రిలే, 8-40 ఫిల్మ్ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా, 9-15 ఆంగ్లం, 9-25 విరామ సంగీతం, 9-30 ఆంధ్రప్రదేశ్ జానపద గేయాలు 9-45 ధ్వని, 10-30 అం వా 10-35 వాతావరణ సూచన, జనగణమన - సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6-40 అం వా 6-45 భక్తి రంజని; 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె వా, 7-15 లలిత సంగీతం, 7-30 టి. ఎస్, రంగనాయకి 8-00 అం వా, 8-15 సంకీర్తనం, 8-30 బయాల్ 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11-45 హైస్కూళ్ళకు 12-05 ప్రసార సమాప్తి

12-30 కార్మికుల కార్యక్రమం 1-00 బయాల్, 1-30 అం. వా 1-40 హిం. వా 1-50 తె వా 2-00 హై ఎ. వలె, 2-01 మరాటీ శ్రోతలకు, 2-10 ఉ. వా, 2-20 వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 ఎద్య వరసం, 6-00 అం. వా, 6-05 ప్రాం. వా - ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం వా, 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 7-30 విజయ విపంచి, 7-45 హై. ఎ, 8-00 విశ్వవిద్యాలయాలకు 8-30 ధి రిలే 8-50 ఈరోజు పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం 9-00 అం వా, 9-15 ఉ వా 9-30 జానపద గేయాలు, 9-45 ధ్వని, 10-30 అం వా; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి

హైద్రాబాద్ - (బి)

కడప

333 3 మీ (900 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

39 42 మీ (3305 కిలోసై)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం 6-00 హై ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

8-00 హై.ఎ వలె 9-00 సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

[హైద్రాబాద్ మాత్రమే]

11-45 వాద్యసంగీతం, 12-05 సమాప్తి

మధ్యాహ్నం 12-30 హై. ఎ వలె 1-00 టి, ఎస్, రంగనాయకి 1-30 హై ఎ వలె, 2-00 వాతావరణ సూచన, 2-01 గానసుధ 2-30 ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం 5-30 హై ఎ వలె, 7-00 తె వా, 7-10 హై ఎ వలె, 7-45 వాద్య గోష్ఠి 8-00 హై ఎ. వలె, 8-30 ఫిల్మ్ సంగీతం, 8-50 హై. ఎ.9-15 ఆంగ్లం 9-30 హై ఎ వలె, 10-35 వాతావరణ సూచన, నేటి భావన జన గణ మన - సమాప్తి

మద్రాసు - (బి)

211 3 మీ (1420 కిలోసై)

ఉదయం 6-00 వందేమాతరం, మంగళ గానం, 7-00 తె వా, (193 5 మీటర్లపై గూడ) 7-15 ఇతైక్కోలం, 7-30 మ ఎ వలె 8-00 అం వా, 8-15సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం 12-00 మ ఎ వలె 1-00 పాశ్చాత్య సంగీతం, 1-30 అం వా, 1-40 హిం. వా, 1-50 తె వా, 2-00 సమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60 98 మీ గూడా]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం వా, 6-05 మ, ఎ వలె (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన, 6-40 రంగమణి విజయరామన్ 7-00 తె వా, (193 5 మీటర్లపైగూడా) 7-15 చిత్రగానం 7-30 గీతమాలిక, 8-15 క్లారినెట్, 8-30 ధి, రిలే, 8-40 విరామ సంగీతం 8-50 ఈరోజు పార్లమెంటు 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం వా, 9-15 ఆంగ్లం, 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 10-30 అం, వా, 10-35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 26

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 25 వ తేదీ నాడు అందజేసిన పుట్టత్తిదారులనుండి కొనుగోలు చేయబోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220¾ పౌనులు)

ధాన్యం

		75 కి	100 కి
నంబర్లు	విజయవాడ	రు 35-25	47-00
..	కాకినాడ	35-25	47-00
..	చిత్తూరు	—	—
అక్కుళ్ళు	విజయవాడ	27-25	37-00
..	తాడేపల్లిగూడెం	27-25	39-00
..	కాకినాడ	29-25	39-00
..	అమిదాల వలస	29-25	39-00
సన్న కృష్ణకాటుకలు			
	తాడేపల్లిగూడెం	32-25	43-00
సన్నాలు	అమిదాలవలస	32-25	43-00
మొలకొలుకులు	నెల్లూరు	35-25	47-00

మిల్లు బియ్యం

		100 కి
నంబర్లు	విజయవాడ	76-02
..	కాకినాడ	76-02
అక్కుళ్ళు	విజయవాడ	63-45
..	తాడేపల్లి గూడెం	63-4
.	కాకినాడ	63-455
..	అమిదాల వలస	63-45
సన్న కృష్ణకాటుకలు		
..	తాడేపల్లి గూడెం :	69-73
నంబర్లు	చిత్తూరు	—
సన్నాలు	అమిదాలవలస	69-73
మొలకొలుకులు	నెల్లూరు	76-02

పేరుశనగ

కాయలు	విజయవాడ	113-04
.	నంద్యాల	—
..	అదోని	121-25
..	విజయనగరం	120-00
ఎన్పు	విజయవాడ	168-75
.	నంద్యాల	—
..	అదోని	161-50
..	విజయనగరం	173-33
నూనె	విజయవాడ	334-30
..	నంద్యాల	—
..	అదోని	327-50
..	విజయనగరం	346-66

అపరాలు

		పాతవి	కొత్తవి
కందులు	విజయవాడ	69-00	—
.	గుంటూరు	74-00	—
.	అమిదాలవలస	—	
మినుములు	విజయవాడ	69-00	69-00
..	గుంటూరు	71-00	—
..	అమిదాలవలస	66-66	—
పెసలు	విజయవాడ	83-00	80-00
.	గుంటూరు	83-00	—
..	అమిదాలవలస	75-00	—
శనగలు	విజయవాడ	122-22	

జొన్నలు

అనంతపురం	తెల్లవి	—
నంద్యాల	పచ్చవి	—

బెల్లం

హిందుపురం	మొదటిరకం	84-00
	మూడవరకం	59-00
చిత్తూరు	మొదటిరకం	—
..	మూడవరకం	40-00

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్ రకం	693-06
.	దేశవాళి	613-62
..	బద్దలు	500-00
..	ముక్కలు	434-07

మిర్చి

జి 2 ఒకటవ రకం	గుంటూరు	270-00
జి. రెండు 2 వ రకం ..		280-00
జి 2 చర్ల రకం		—

నెయ్యి

	ఎల్నాడు	దేశవాళి
గుంటూరులో	730-00	740-00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	340-00	370-00
రాజమండ్రి :	200-00	400-00
పాలకొల్లు :	200-00	400-00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	90-50
..	కాస్పూరు	102-50
.	దుంపలు	77-75
కడపలో :	కొమ్ములు	73-00
..	దుంపలు	67-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	117-39
	రెండవరకం	112-53
	మూడవరకం	107-17
అమిదాలవలసలో		
	మొదటిరకం	112-00
	రెండవరకం	110-66
	మూడవరకం	103-00

రక్షణ సమస్యలపై తమ ఉభయ దేశాల మధ్య గల విభేదాలను ఎరిష్కరించుకొనడానికిగాను సింగపూర్ ఎత్తుత్వం మలేషియాతో వచ్చే వారం సంప్రదింపులు ప్రారంభిస్తుందనిపార్థ

కావలెను

విజయవాడలో యింటింటికి తిర్గి పేపర్లు యిచ్చుటకు పనివాళ్లు కావలెను నెలకు రు 65 లు జీతం (రు. 100 లు ధరావతు కట్టవలెను) స్వయంగా కల్సుకో వచ్చును- నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు అండ్ సన్స్ ఏలూరు రోడ్-విజయవాడ-2.

విజయవాడ మునిసిపాలిటి

నోటీసు

1966-67 సం॥ నకు మార్కెట్లు, విద్యాధరపురంవద్దనున్న జంతువధశాల, సూయజ్ పారం చింతచెట్ల ఫలసాయము వగైరాల వీజు వసూలుచేసుకొను హక్కు 10-3-1966 తేదీ ఉదయం 10-30 గంటలకు మున్సిపల్ ఆఫీసులో బహిరంగ వేలము వేయబడును.

నేలు నోటీసుకు సంబంధించిన షరతులు, ధరావతు వివరములు వగైరా మున్సిపల్ మేనేజరుగారి వద్దనుండి దరఖాస్తుచేసి పొంద వచ్చును

(సం) బి రవీంద్రనాథ్,
సెక్రటరీ,
విజయవాడ మున్సిపాలిటి.
23-2-66.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

త్వరలో విడుదల

రజతోత్సవములు జరుపుకున్న
ఉత్తమ పౌరాణిక చిత్రం

ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు గారి స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్ విజయవాడ-1 ప్రధాన సంపాదకులు పేటుకూరి లింగమూర్తి